WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, మార్చి 9, 2024 | సంపుటి - 20 | సంచిక 178 | వెల - 6 | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

తెలుగు రాష్ట్రాల్లోనూ ఘనంగా..

జ్యోతిర్లింగ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

నదీతీరాల్లో పుణ్యస్నానాలు.. ఆలయాల్లో అభిషేకాలు

## శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

### దేశవ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు



దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు మహా వేడుకగా జరుపుకున్నారు. దేశంలోని అన్ని శైవాలయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండిపోయాయి. శివనామ స్వరంతో ఆలయాలన్నీ మార్మోగాయి. తెల్లవారుజాము నుంచే ప్రధాన ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లోనూ మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. 02

## క్రెడాయ్.. ప్రాపర్టీ షోకు పదండోయ్

అట్టహాసంగా క్రెడాయ్ 13 వ ఎడిషన్ ప్రాపర్టీ షో ప్రారంభం

విశిష్ట అతిథులుగా రాష్ట్ర మంత్రి పొంగులేటి

షోలో వందకు పైగా రెరా ఆమోదిత ప్రాజెక్టులు



ప్రముఖ నిర్మాణ సంస్థల సమ్మేళిత సంస్థ క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభ వేడుక శుక్రవారం హైదరాబాద్ లోని హైటెక్స్ లో అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, ప్రజాసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సదరు సంస్థ హైదరాబాద్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డితో కలిసి షోను ప్రారంభించారు. 02

## సిలిండర్‌పై రూ.100 తగ్గింపు

- మహిళా దినోత్సవ కానుకందించిన మోదీ
- ఎన్నికల జిమ్మిక్కు అంటూ విపక్షాల విసుర్లు






# సిలిండర్‌పై రూ.100 తగ్గించిన మోడీ

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని మహిళలకు భారీ కానుక ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ..మహిళా దినోత్సవ కానుకగా ఎల్పిజి సిలిండర్ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఈ ప్రకటన చేశారు.ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో రూ.100 తగ్గింపు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ లో ప్రధాని మోదీ ఈ సమాచారాన్ని ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్‌పీజీ సిలిండర్ల ధరను రూ. 100 తగ్గించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై విపక్షాలు స్పందించాయి. మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తిని బలపరిచే క్రమంలో వంట గ్యాస్ ధరను సిలిండర్‌కు రూ. 100 చొప్పున తగ్గించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే కేంద్రం నిర్ణయంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ ఎత్తుగడేనని, ఇది మోదీ సర్కార్ మోసపూరిత చర్యని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే ఆక్షేపించారు. గత తొమ్మిదేండ్లు గా అధికారంలో ఉన్న కాషాయ పాలకులకు గతంలో ఇలా ఎందుకు ఆలోచించలేదని ఆమె ప్రశ్నించారు. ఎన్నికలు ముంచుకొచ్చినప్పుడే వారికి గ్యాస్ ధరల భారం గుర్తుకువచ్చిందా అని నిలదీశారు. తమ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ కేవలం రూ. 430కే లభించేదని గుర్తు చేశారు. గత ఏడు నెలలుగా గ్యాస్ ధరలను ఎందుకు తగ్గించలేదని, ఎన్నికలకు ముందు ఇప్పుడే ఇలా ఎందుకు చేశారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే కేంద్రాన్ని నిలదీశారు. బీజేపీ తెలివైన పార్టీ అని వారు రూ. 395 విలువైన సిలిండర్లను రూ. 1000కి విక్రయిస్తూ ఇప్పుడు ప్రధాని మోదీ దాన్ని రూ. 100 తగ్గించినట్టు ఆర్భాటంగా ప్రకటించారని కాంగ్రెస్ ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుట్ వ్యాఖ్యానించారు. తృణమూల్ నేత సాఘరికా ఘోష్ సైతం గ్యాస్ ధరల తగ్గింపు ప్రకటించిన సమయాన్ని తప్పుపట్టారు. గత కొన్ని నెలలుగా మహిళలు వంట గ్యాస్ భారాన్ని మోయలేకున్నారని, గ్లోబల్ మార్కెట్‌లో ధర తగ్గినా దేశీ మార్కెట్‌లో తగ్గించలేదని, ఇప్పుడు ఎన్నికల ముందు రూ. 100 తగ్గించారని ఆమె పేర్కొన్నారు. భారత్‌కు ప్రధాన మంత్రి అవసరమని, ఎన్నికల మంత్రి అవసరం లేదని ఆమె దుయ్యబట్టారు.

# శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు



**హైదరాబాద్,మార్చి8(నినాదం న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో శివరాత్రి శోభతో ఆలయాలు కిటకిటలాడాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే శివయ్య దర్శనానికి పోటెత్తారు. శివరాత్రి పండుగ సందర్భంగా ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, వేములవాడ, కీసర రామలింగేశ్వర ఆలయం, వేయిస్తంభాల గుడి, కోటిపల్లి, ద్రాక్షారామం, కాళేశ్వరం, కొమురవెల్లి, కొద్వటూరు, చెర్వుగట్టు లింగమంతుల ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. గోదావరి, కృష్ణానదుల్లో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. వేములవాడ, కాళేశ్వరం, వేయిస్తంభాల గుడి, రామప్ప,శ్రీశైలం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ, వేములవాడ, కీసర ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఓం నమశ్శివాయా అనే మంత్రాక్షరితో కీసరగుట్ట దేదీప్యమానంగా వెలిగిపోతోంది. భక్తులు ఓం నమశ్శివాయా అంటూ శివుడిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. భక్తులు ఉదయం నుంచే శివాలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మంత్రులు ఆయా ఆలయాల్లో పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. శివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఓం నమఃశివాయ నామ స్వరణతో భక్తులు శివయ్యను దర్శించుకున్నారు.రాజరాజేశ్వర స్వామివారి దర్శనం కోసం అర్ధరాత్రి నుంచి భక్తులు బారులు తీరారు. ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేసి భక్తులకు మహాలఘుదర్శనం కల్పిస్తున్నారు. రాజరాజేశ్వర స్వామి వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం పట్టు వస్త్రాలు సమర్పించారు. యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో శివరాత్రి శోభ సంతరించుకుంది. శైవక్షుత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వేయిస్తంభాల దేవాలయం, కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. నల్లగొండ జిల్లాలోని శైవక్షేత్రాల్లో భక్తుల సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. చెర్వుగట్టు, పానగల్, వాడపల్లి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. నిజామాబాద్ జిల్లాలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. జిల్లాలోని నీలకంఠేశ్వరాలయం, శంభునిగుడి, బోధన్ ఏకచక్రేశ్వరాలయం, ఆర్మూర్ సిద్ధులగుట్ట ఆలయాలకు భక్తులు పోటెత్తారు. శివనామ స్మరణతో శైవక్షేత్రాలు మార్మోగు తున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో మహా శివరాత్రి సందర్భంగా చెన్నూరు, గూడెం, లక్షెట్టిపేట, మంచిర్యాల, వేలాల గోదావరి ఘాట్ల వద్ద వేలాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ధర్మపురి, బాసరలో గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల్లో దర్శనం చేసుకున్నారు. వేలాల మల్లిఖార్జునస్వామి ఆలయం, కత్తెరశాల మల్లన్న, బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాల్లో శివరాత్రి శోభ సంతరించుకుంది. బాసర, సోన్, బ్రహ్మపురి వద్ద గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. శైవ క్షేత్రాల్లో భక్తుల పూజలు కొనసాగుతున్నాయి. కదిలి పాపహరేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. కొమురం భీం జిల్లాలో మహాశివరాత్రి సందర్భంగా వాంకిడి శివకేశవ ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. ఈజ్ గాం శివమల్లన్న జాతరకు భక్తులు భారీగా తరలి వచ్చారు. సూర్యాపేట జిల్లాలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పిల్లలమర్రి, నాగులపాటి అన్నారంలోని ప్రాచీన శివాలయాల్లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మేళ్లచెరువు శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గద్వాల జిల్లాలో మహాశివరాత్రి సందర్భంగా అలంపూర్ ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. కీసర గుట్టలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. స్వామివారిని దర్శించు కునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భద్రాద్రిలో మహాశివరాత్రిని పురస్కరించుకుని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. అన్నపురెడ్డిపల్లి, మోతె వీరభద్ర స్వామి, పాల్వంచ రామలింగేశ్వర ఆలయాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని శైవ క్షేత్రాలకు భక్తులతో పోటెత్తాయి. తీర్థాల సంగమేశ్వరాలయం, కూసుమంచి గణపేశ్వరాలయం, పెనుబల్లి నీలాద్రీశ్వరాలయం, బేతుపల్లి గౌతమేశ్వరాలయాల్లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సంగారెడ్డి జిల్లాలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శివనామస్మరణతో శైవ క్షేత్రాలు మార్మోగుతున్నాయి. ఉదయం నుంచే భక్తులు శైవక్షేత్రాలకు తరలివెళ్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే ఆ మహాదేవున్ని తనివితీరా దర్శించుకున్నారు. జిల్లాలో ప్రముఖ ఆలయమైన కేతకీ సంగమేశ్వరా లయంలో భక్తుల రద్దీ పెరిగింది. మరోవైపు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సైతం వైభవంగా సాగుతున్నాయి. ఈ నెల 11 వరకూ ఈ ఉత్సవాలు సాగనున్నాయి. శ్రీశైలంలో స్వామి, అమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది.

# నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

## ఇక ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల
## యూపిపిసీస్సీ తరహాలో నియామకాలు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు రేవంత్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఏళ్లకు ఏళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నారు. ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ తరహాలో నిర్ణీత కాలవ్యవధి తో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుంది. ఇకపై ఏటా జనవరి 1వ తేదీన టీఎస్‌పీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక బోర్డుల ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్లు ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తోంది. టీఎస్పీయస్సీ గ్రూప్`1, 2, 3, 4లతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల ఖాళీల వివరాలను ప్రకటనలు వెలువరించడం వల్ల నిరుద్యోగులు ప్రణాళికాబద్ధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేం దుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో ప్రామాణిక రాష్ట్రస్థాయి ముసాయిదా జాబ్ క్యాలెండర్‌ను సిద్ధం చేస్తున్నారు. దీన్ని త్వరలోనే ప్రభుత్వ అనుమతి కోసం పంపించనుంది. ప్రభుత్వం అనుమతి వచ్చిన వెంటనే.. ఈ ఏడాది నుంచే జాబ్ క్యాలెండర్ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో ఏటా తెలంగాణలో కూడా రాష్ట్ర జాబ్ క్యాలెండర్ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తామని కొత్త ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించింది. ముందుగా ప్రకటించిన ప్రకారంగా ఆయా విభాగాల్లోని రాష్ట్రస్థాయి ఉద్యోగాలకు ప్రామాణిక జాబ్ క్యాలెండర్ సిద్ధం చేయాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన తరువాత ఏ నెలలో ఏ నోటిఫికేషన్ ఇస్తారు. ఏయే నెలల్లో పరీక్షలు జరుగుతాయి.నియామక పక్రియ ఎప్పుడు పూర్తవుతుందనే విషయాలను అందులో స్పష్టంగా తెలియజేస్తారు. జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన తేదీల మేరకు ఆయా గడువు తేదీల్లోగా నియామకాలు పూర్తవుతాయి. దీనిపై ప్రభుత్వ విభాగాధి పతుల సలహాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తీసుకుంటోంది. సర్వీసు నిబంధనలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంతోపాటు, ఖాళీల గుర్తింపు, ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవడంలో ఎదురయ్యే ఇబ్బందులు వంటి తదితర అంశాలను తెలుసుకుంటోంది. జాబ్ క్యాలెండర్ అమల్లోకి వస్తే.. టీఎస్‌పీఎస్సీ, పోలీసు, గురుకుల, వైద్యఆరోగ్య నియామక బోర్డుల నుంచి యేటా ఉద్యోగ ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది.

# వయనాడ్ నుంచే రాహుల్ మరోమారు పోటీ

## తెలంగాణ నుంచి నాలుగు పేర్లు ప్రకటన
## తొలి జాబితలో చోటు దక్కని వంశీచంద్ పేరు

36 మందితో కాంగ్రెస్ తొలి జాబితా విడుదల

**న్యూఢిల్లీ:** లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా 36 మందితో కూడిన జాబితా విడుదలైంది. రాహుల్ గాంధీ ప్రస్తుతం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోని వయనాడ్ నుంచి మరోమారు పోటీ చేస్తారు. తొలిజాబితాలో ఆయన పేరును ప్రకటించారు. అలాగే తిరువనంతపురం నుంచి శశిథరూర్ మరోమారు పోటీ చేయనున్నారు. ఇకపోతే ఛత్తీస్‌ఘడ్ మాజీ సిఎం భూపేశభగేల్ ఎంపిగా పోటీచేయబోతున్నారు. తాజా జాబితాలో కర్నాటక, కేరళలోనే అత్యధిక స్థానాలను ప్రకటించారు. ఇకపోతే తెలంగాణలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలకు గానూ తొలి జాబితాలో కేవలం నాలుగు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం నుంచి చల్లా వంశీచంద్ రెడ్డి పోటీ చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. కానీ ఈ స్థానాన్ని ప్రకటించకుండా కాంగ్రెస్ అధిష్టానం నలుగురి జాబితా ప్రకటించింది. .జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్, నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్, చేవెళ్ల నుంచి సునీత మహేందర్ రెడ్డి పేర్లు జాబితాలో చోటుచేసుకున్నాయి.లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. 36 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. కర్ణాటక, కేరళ, హరియాణ, త్రిపుర, సిక్కిం, మేఘాలయ, మణిపూర్ రాష్ట్రాల్లో అభ్యర్థులను ప్రకటించింది. మహబూబ్‌నగర్ నుంచి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డిని పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించినప్పటికీ, అనివార్య కారణాల వల్ల ఆ నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. లోక్‌సభ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో ఏఐసీసీ అభ్యర్థుల జాబితాపై కసరత్తు ముమ్మరం చేసింది. ఢల్లీలో టీపీసీసీ నేతలతో కాంగ్రెస్ సీఈసీ సమావేశం అయ్యింది. రాహుల్ గాంధీ కేరళ వాయనాడ్ నుంచి పోటీ చేస్తారని ఏఐసీసీ స్పష్టం చేసింది.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం

## జీవో 3 రద్దు చేయాల్సిందే
## ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ :** ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం జరుగుతోందని జీవో 3 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఇందిరా పార్క్ వద్ద భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భారత్ జాగృతి శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పోలీస్ శాఖలో కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, జీవో 3 తీసుకొచ్చి ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. జీవో 3 వల్ల మహిళలకు కేవలం 12 శాతం మాత్రమే ఉద్యోగాలు వస్తాయని, మహిళలకు అన్యాయం జరిగే ఈ జీవోపై అవసరం అయితే సుప్రీం కోర్టుకైన వెళ్ళాలని కవిత పిలుపునిచ్చారు. మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా రేవంత్ రెడ్డి సర్కార్ మారుతోందన్నారు. పీజీటీ, జెఎల్ పోస్టుల్లో కూడా అన్యాయం జరుగుతోందన్నారు. ప్రజలను కలవటం లేదని కేసీఆర్‌ను విమర్శించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు ప్రజలకు కనడపడం లేదని ప్రశ్నించారు. ఆయన ఢల్లీనేతలనే కలుస్తారని.. ఇక్కడ ప్రజలను కలవరని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సం రోజు ధర్నా చేయాల్సి రావడం సిగ్గుచేటని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సంతోషంగా సంబురాలు చేసుకునే ఉమెన్స్ డే రోజున ఆడబిడ్డల ఉద్యోగాలకై ధర్నాలు చేసే దౌర్భాగ్యపు స్థితిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ మహిళలకు అనేక హక్కులు కల్పించారని చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత 33 శాతం రిజర్వేన్‌ను పెంచుకున్నా మన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లక్షకుపైగా ఉద్యోగాలు కల్పించుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల విషయంలో మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వ్యక్తిగతంగా చనిపోయిన ఆడబిడ్డలను అడ్డుపెట్టుకుని రేవంత్ రెడ్డి రాజకీయం చేశాడని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో దొరికిన వ్యక్తి మహిళల ఉద్యోగాల విషయంలో కోత విధించారన్నారు. వికలాంగులు, మహిళలకు తోడు ఉండకుండా ఎవరికి తోడు ఉంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. మహిళలను కాస్త ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగే ఏ ఒక్క కార్యక్రమం బీఆర్ఎస్ చేయలేదని వెల్లడిరచారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లలకు వ్యతిరేకంగా జీవో 3 తెచ్చిందని విమర్శించారు. ఈ జీవో వల్ల ఉద్యోగాల్లో అమ్మాయిలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవోను రద్దుచేసి, హైకోర్టులు పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలతో ముందుకువెళ్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకున్నా నిలదీస్తామని స్పష్టం చేశారు. జీవో 3 వల్ల గురుకులాల్లో మహిళలకు 12 శాతం ఉద్యోగాలే వచ్చాయన్నారు. తనకే అన్ని చట్టాలు తెలుసున్నట్టు సీఎం రేవంత్ వ్యవహరిస్తారని చెప్పారు. మహిళలకు 33 శాతం ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతున్నారని విమర్శించారు.

# క్రెడాయ్.. ప్రాపర్టీషోకు పదండోయ్

**శేరిలింగంపల్లి, మార్చి8(నినాదం న్యూస్):** ప్రముఖ నిర్మాణ సంస్థల సమ్మేళిత సంస్థ క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభవేడుక శుక్రవారం హైదరాబాద్ లోని హైటెక్స్ లో అట్టహాసంగా జరిగింది.రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, ప్రజాసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై సదరు సంస్థ హైదరాబాద్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డితో కలిసి షోను ప్రారంభించారు. అనంతరం అక్కడ అందుబాటులో ఉన్న వివిధ ప్రాజెక్టులు,క్రెడాయ్ క్రెడిబిలిటీపై అతిధులు ప్రసంగించారు. ప్రెసిడెంట్ శ్రీ వి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం ఎంతో పోత్సాహకరంగా ఉందన్నారు. నివాస, వాణిజ్య, రిటైల్ రియల్ ఎస్టేట్‌లో నిరంతర వృద్ధిని సాధిస్తోందని తెలిపారు. ఫిబ్రవరి నెలలో రాష్ట్రంలో నమోదైన ఆస్తుల సంఖ్య పరంగా 21 శాతం పెరుగుదలను నమోదు చేసింది. గత ఏడాదితో పోలిస్తే నమోదైన ఆస్తుల విలువలో 42 శాతం పెరుగుదల కనిపించిందన్నారు. ఇది సెగ్మెంట్ల వారీగా రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ రంగంపై ఉన్న విశ్వాసాన్ని స్పష్టంగా సూచిస్తుందని,తాము ప్రీమియం గృహాలకు బలమైన డిమాండ్‌ను చూస్తున్నామని తెలిపారు. వీటితో పాటుగా రూ 25 నుండి 50 లక్షల ధరల శ్రేణి గృహాలకు సైతం డిమాండ్ బాగుందని రాజశేఖర్ రెడ్డి తెలిపారు. నగరం, రాష్ట్ర సుస్థిర అభివృద్ధి పట్ల స్పష్టమైన దృక్పథం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చైతన్యవంతమైన నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వ కారణంగా ఈ డిమాండ్‌లో ఉత్సాహం కొనసాగే అవకాశం ఉందన్నారు. సిఎం ప్రకటించిన మెగా మాస్టర్ ప్లాన్ 2050 ద్వారా ఆయన దూరదృష్టి, పట్టణ, సెమీ-అర్బన్, గ్రామీణ రంగాలలో రాష్ట్ర పరివర్తనాత్మక అభివృద్ధికి వాగ్దానం చేస్తుందని, హెచ్‌ఎండీఏ పరిధిలో ఏడు మునిసిపల్ కార్పొరేషన్లు, 30 మునిసిపాలిటీలను చేర్చి ఏకీకృత గ్రేటర్ సిటీ కార్పొరేషన్ చేయాలనే ప్రణాళిక, అమలు చేయబడినప్పుడు నగరం అంతటా భారీ వృద్ధికి దోహదపడే అభివృద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రధాన ప్రేరణనిస్తుందని వివరించారు.

ప్రతిపాదిత ‘మూసీ కారిడార్’ నగరం యొక్క పర్యాటక ఆకర్షణను సైతం పెంచుతుందని, ఉపాధికి మార్గాలను సృష్టిస్తుందని, సికింద్రాబాద్, జెబిఎస్ మార్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, ఈ ప్రాంతం వేగవంతమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి 2 ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టులను నిర్మించడానికి సిఎం తన ప్రయత్నాలతో రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం పొందారన్నారు. నగరంలో ప్రజల మౌలిక సదుపాయాలు మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడానికి అనేక ఇతర కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని ఆయన వివరించారు. 'బ్రాండ్ హైదరాబాద్'ను ఉన్నతీకరించడానికి నిరంతర ప్రయత్నాలతో నగరం తాజా పెట్టుబడులను ఆకర్షిస్తుందని, మరిన్ని ఉద్యోగాలను సృష్టించడం తో పాటుగా నగరంలో రియల్ ఎస్టేట్ వృద్ధికి సహాయపడుతుంది తెలిపారు.

అదేవిధంగా నేటి రెండో రోజు షోలో సాయంత్రం రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి బి. విక్రమార్క మల్లులు భాగస్వాములవుతారని రాజశేఖర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎన్ జైదీప్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎలెక్ట్, బి. జగన్నాథ రావు జనరల్ సెక్రటరీ, క్రెడాయ్ హైదరాబాద్, కొత్తపల్లి రాంబాబు, ప్రాపర్టీ షో కన్వీనర్, వైస్ ప్రెసిడెంట్ క్రెడాయ్ హైదరాబాద్. బి ప్రదీప్ రెడ్డి, సి జి మురళీ మోహన్, ఎం శ్రీకాంత్ – ఉపాధ్యక్షులు, మనోజ్ కుమార్ అగర్వాల్, కోశాధికారి, సంయుక్త కార్యదర్శులు క్రాంతి కిరణ్ రెడ్డి, జి. నితీష్ రెడ్డి, ప్రాపర్టీ షో నిర్వహణ కమిటీ సభ్యులు కో-కన్వీనర్లు ఎం శ్రీరామ్, ఎన్. వంశీధర్ రెడ్డి, క్రెడాయ్ యూత్ వింగ్ (సివైడబ్ల్యు) కోఆర్డినేటర్ ఎం. అరవింద్ ఆనందరావు, పవీన్, సెక్రటరీ సివైడబ్ల్యు, ధీరజ్ లు వున్నారు.








# ఆటల మైదానం ఆరంబానికి ముందే ఆగం !




- సుల్తానాబాద్‌లో అందని ద్రాక్షగా మినీ స్టేడియం
- నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మినీ స్టేడియం నిర్మాణం
- క్రీడాకారులకు శాపం, అసాంఘిక కలాపాలకు నిలయం
- నిత్యం 55 మంది క్రీడాకారులకు ఖేల్ ఇండియా ఖో ఖో శిక్షణ

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 08 (నినాదం న్యూస్):** సమాజానికి చదువెంత ముఖ్యమో మానవ శరీర నిర్మాణానికి క్రీడలూ అంతే ముఖ్యం. మనిషి మానసిక, శారీరక దృఢత్వానికి, మేధ సంపత్తి కి మంచి ఉత్తేజాన్ని కలిగించేవి ఆటలు, అలాంటి ఆటలు నేడు సుల్తానాబాద్ మండల యువకులకు అందని ద్రాక్షల మిగిలిపోయాయి. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా గ్రామీణ క్రీడకారులకు మాత్రం ప్రోత్సాహం కల్పించే నాధులే కరువయ్యారు. దశాబ్ద కాలం నుండి స్థానిక మినీ స్టేడియం ప్రారంభోత్సవానికే నోచుకోలేదు. గత ప్రభుత్వం క్రీడా మైదానం పేరుతో ప్రారంభించి నేటి వరకు అమలు కాలేదు. సుల్తానాబాద్ పట్టణంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మినీ స్టేడియం ఆరంబానికి ముందే ఆగమవుతోంది. స్థానిక క్రీడాకారులకు ఉపయోగపడాల్సిన సదరు స్టేడియం పట్టించుకునేవారు కరువై మందుబాబులు, తదితర అక్రమ అసాంఘిక కలాపాలకు అడ్డగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో ఖో ఖో క్రీడకు కంచుకోట అయిన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లుగా పేరుగాంచింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఖేల్ ఇండియా పథకాన్ని అమలు చేసింది. ఈ పథకంలో భాగంగా ఖేల్ ఇండియా సెంటర్ ను సైతం సుల్తానాబాద్ కు మంజూరు చేసింది. భారత ఖో ఖో జట్టు మాజీ అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధూకర్ యాదవ్ ఆధ్వర్యంలో 55 మంది విద్యార్థులకు ప్రస్తుతం స్థానికంగా శిక్షణ ఇవ్వటం గమనార్హం. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ చక్కగా ఆడుతున్న తరుణంలో సాయంత్రం అయితే చాలు సదరు స్టేడియంలో అసాంఘిక కార్యకలాపాలు మొదలవుతున్నాయి. ఇంకా చెప్పాలంటే సదరు మైదానం జల్సాలకు నిలయంగా, మందుబాబులకు సౌకర్య వంతంగా తయారయింది. కాగా ఇక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలని ఖోఖో జాతీయ క్రీడాకారుడు గెల్లు మధూకర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా స్టేడియం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, నైట్ వాచ్ మెన్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత అధికార పార్టీ నాయకులు చొరవ తీసుకొని క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించే విధంగా మినీ స్టేడియం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, అన్ని రకాల వసతులు కల్పించాలని క్రీడాకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ బ్యూరో, మార్చి 8(నినాదం న్యూస్):** నల్గొండ జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు శుక్రవారం మంత్రి నల్గొండ జిల్లాలో వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం మామిడాల గ్రామంలో 44.76 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ - వజీరాబాద్ రోడ్డు నుండి చిరుమర్తి, వయా మామిడాల, గోదొరిగూడెం, ఎల్లమ్మగూడెం వరకు రోడ్డు వెడల్పు మరియు పటిష్ట నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మామిడాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామి వారిని మంత్రి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, ఇండ్లూరు గ్రామంలో 26 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే పానగల్- నకిరేకల్ , చందనపల్లి గ్రామం నుండి ఇండ్లూరు వరకు వయా పజ్జూరు, వెంకటాద్రిపాలెం 11 కిలోమీటర్ల రోడ్డు వెడల్పు మరియు పటిష్టపరుచు పనులకు శంకుస్థాపన చేశారు. నల్గొండ జిల్లా, నల్గొండ మండలం గుండ్లపల్లి గ్రామంలో నల్గొండ పట్టణంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గా నుండి గుండ్లపల్లి క్రాస్ రోడ్డు మీదుగా కనగల్ మండలం కురంపల్లి వయా నర్సింగ్ బట్ల, రేగట్ట, కురంపల్లి వరకు 50 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు వెడల్పు మరియు పటిష్టీకరణ పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నల్గొండ జిల్లా కనగల్లు మండలం పగిడిమర్రి గ్రామంలో నల్గొండ- దేవరకొండ రోడ్డు నుండి కురంపల్లి వరకు వయా దోరపల్లి,, పగిడిమర్రి,,షాపుదుల్లాపూర్,, రేగట్టె,, కురంపల్లి గ్రామం వరకు 27.80 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు వెడల్పు మరియు పటిష్టీకరణ పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గుర్రంపోడు మండల కేంద్రంలో నల్గొండ జిల్లాలో మహబూబ్నగర్- నల్గొండ రోడ్డుపై పిరియాడికల్ రెన్యువల్స్ పనుల నిర్మాణం కోసం 10 కోట్ల వ్యయంతో పనులకు నాగార్జునసాగర్ శాసనసభ్యులు పొందూరు జైవీర్ రెడ్డి గారితో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎచేశారు రాజేశ్వర్ రెడ్డి, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరం

డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు



**కోదాడ,మార్చి 8 (నినాదం న్యూస్):** రాబోయే లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చారిత్రాత్మక అవసరమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో సోనియా గాంధీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, గృహహింస చట్టం, పోక్సో చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. కానీ నేటి పాలకులు ఆ చట్టాలను తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. భారత దేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు చిన్నచూపు చూస్తున్నాయని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల గొంతు వినిపిం చకుండా, నియంత్రిత పోకడలకు పోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ప్రస్తుతం జరుగుతున్న ఆగడాలను అరికట్టేందుకు ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. సమాచార హక్కు కమిషన్ లో ఎనిమిది మంది సభ్యులను నియమించేందుకు అప్పటి మంత్రులు జానారెడ్డి, ప్రస్తుత మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డి తదితరులు కలిసి అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని ఒప్పించారని వారికి సమాచార హక్కు కమీషన్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రస్తుత ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ లోకసభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరు పోటీ చేసినా, అతన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కోదాడలో సమాచార హక్కు చట్టంపై భారీ స్థాయిలో సభను నిర్వహించి ఆ సభకు జిల్లా మంత్రులతో, పాటు స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని ఆహ్వానిస్తామని ఆయన తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**బోథ్,8(నినాదం న్యూస్ )** మహిళలు అన్ని రంగాల్లో గాల్లో రాణించాలని లీగల్ సర్వీసెస్ చైర్మన్ బి హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఇచ్చోడా మండకేంద్రం లో గల కస్తూరిబా ప్రభుత్వ ఉన్నత పాతశాలలో ఏర్పాటు చేసిన మహిళ జాగృతి కార్యక్రమం లో వారు మాట్లాడారు. అనంతరం ఇచ్చోడా సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమేష్ మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి దశ ను%శీ%చి అమ్మాయి లు మహిళా చట్టాలు తెలుసుకోవాలి అన్నారు. భారత దేశం లో స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహిళలు ఎందరో ఉన్నారు. రాజ్యాలు ఏలిన మహారాణులు ఉన్నారు. ప్రతి బాలిక వారిని ఆదర్శం గా తీసుకునేలా విద్యార్థి దశనుంచే బాలికల కు విద్యాబోధన అందించాలిసిన భాధ్యత ఉపాధ్యయిని, ఉపాధ్యాయుల పై ఉంటుంది అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళలో చైతన్యం నింపి విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు అన్ని రంగాలలో ముందుకు రావడానికి వారిలో ధైర్యాన్ని, పట్టుదలను,పెంపొందించడానికి కృషి చేస్తుందని అన్నారు. మహిళలు నేటి కాలంలో పురుషులతో సమానంగా రాణిస్తున్న ఇంకా కొన్ని వెనుకబడిన ప్రాంతాలలో చైతన్యం రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. కావున ప్రతి ఒక్కరు మహిళలు అన్ని విధాలుగా ముందుకు రావాలంటే అతి ప్రధానమైన ఆయుధం చదువే అని అందుకే ప్రతి గ్రామంలో నేటి బాలికలే రేపటి మహిళలు కనుక వారిని చదివించడానికిమనమందరము పిల్లలతో చదువు ప్రాముఖ్యత గురించి, ఆడపిల్లలు చదువుకుంటే వారు కూడా ఏ రంగంలోనైనా రాణించగలుగుతారని వారిని కూడా చదివించాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఓ మల్లిక, అడ్వకేట్. కె విజయ్. పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# శివోహం..!



- శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు
- ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీలు
- కేతకి ఆలయంలో సామూహిక అభిషేకాలు
- 9న కేతకి సంగమేశ్వరుని కళ్యాణ మహోత్సవం

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 8 (నినాదం న్యూస్):** మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లాలోని అన్ని శైవ క్షేత్రాల్లో భక్తి భావం నెలకొంది మహా శివరాత్రి పండుగను శివయ్య భక్తులు ఎంతో ఘనంగా జరుపుకుంన్నారు. ఈ పండుగ వేళ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని శివాలయాలన్నీ శివనామస్మరణతో మారుమోగాయి. మహాశివరాత్రి వేళ సూర్యోదయం కంటే ముందే నిద్ర లేచి తల స్నానం చేసి.. ఉపవాస దీక్షను ప్రారంభించి ఆలయాల కు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. ఇలా చేయడం వల్ల తమ కోరికలన్నీ నెరవేరుతాయని శివ భక్తుల నమ్మకం. ఈ పర్వదినాన రాత్రంతా జాగరణ ఉండటం వల్ల రాత్రి సమయంలో శివునికి అభిషేకం చేయడం వల్ల తేజస్సు లభిస్తుంది. అంతేకాదు శివయ్య ఆరాధనకు మోక్షమా ర్గంలో ప్రయత్నించే వారికి ఇది విశేష సమయంగా పండితులు చెబుతారు. ఇంత ప్రాధాన్యత ఉన్న మహాశివ రాత్రి ఈసారి మార్చి 08వ తేదీన శుక్రవారం నాడు వచ్చింది.



**కేతకి ఆలయంలో సామూహిక అభిషేకాలు...** మహాశివరాత్రి సందర్భంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో శుక్రవారం ఉదయం 5 గంటల నుండి సామూహిక అభిషేకాలతో పాటు సాయంత్రము ఉపవాస దీక్ష విరమణ చేపట్టారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు పురోహితులు నాగరాజు స్వామి, శివ స్వాములు పేర్కొన్నారు. అలాగే శనివారము ఉదయం 7.25 నిమిషములకు శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్న ప్రసాద వితరణ ఉంటుందని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కేతకి సంగమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ఆ యూటర్న్ లైఫ్‌కు.... రాంగ్ టర్న్

- బెల్లంపల్లిలో ఓ రియలెస్టేట్ వెంచర్ కోసం యూటర్న్
- వెంచర్ యజమానికోసం మాజి ఎమ్మెల్యే అడ్వెంచర్
- రక్తసిక్తవుతున్న 363 జాతీయ రహదారి
- ఇటీవల ఏడుగురు, ఏడాదిలో 35 మంది దర్మరణం
- కానరాని హెచ్చరిక బోర్డులు, చిద్రమవుతున్న కుటుంబాలు
- చోద్యం చూస్తున్న జాతీయ రహదారి అధికారులు



రెండు దారులను కలుపుకుని ఉన్న మలుపు



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి (నినాదం న్యూస్):** ప్రజలెన్నుకున్న ప్రజాప్రతినిధులు తమ పాలనలో నిరంతరం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవాలి. అలాంటిది వారే దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఆ ప్రజలు ఎవరికి చెప్పుకోవాలి ? తమ ఖజానా నిండితేచాలు ఎవరేమైపోతే నాకేంటనే ప్రజా ప్రతినిధులుంటే, అక్కడి సమాజం అభివృద్ధి మాట దేవుడెరుగు ఒక్కో సందర్భంలో ప్రజలు తమ విలువైన ప్రాణాలను సైతం కోల్పోవాల్సి వస్తుంది. సరిగ్గా ఇవే పరిస్థితులను పోలే ఓ ఘనకార్యాన్ని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే తన ఖాతాలో వేసుకున్నాడు. సమీపంలో ఉన్న తన స్నేహితుని ఓ రియలెస్టేట్ వెంచర్ కోసం ఏకంగా జాతీయ రహదారినే చీల్చి చేయకూడని చోట ఆ యూటర్న్ ఏర్పాటు చేయించాడు. ఆ ఫలితంగా సదరు రహదారిలోని ఆ ప్రాంతం తరచూ నెత్తురోడుతోంది.

**వివరాలిలా...** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని 363 జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మించాల్సిఉంది. కాగా స్థానికుడైన ఓ వెంచర్ యజమాని,ఇక్కడి మాజీ ప్రజా ప్రతినిధి సహా కొందరు జాతీయ రహదారి అధికారులు కుమ్మక్కైసదరు రోడ్డు వేయకుండా వదిలివేసారు. అది చాలదన్నట్లుగా ప్రజాప్రతినిధికి తాము వీరకట్టప్పలమని రుజువు చేసుకునేందుకు నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారి బౌండరీలో ఉన్న సదరు వెంచర్ కు చెందిన ఆర్చ్ ని సైతం తొలగించలేదు. ఫలితంగా తరచూ ఎంతో మంది అమాయక ప్రయాణీకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి,తద్వారా వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

**ఇప్పటికే ఏడుగురు మృత్యువాత...** సదరు జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన ఈ యూటర్న్ వద్ద ఇప్పటికే 7గురు మృత్యువాత పడ్డారు. రెండు నెలల క్రితం భీమిని మండలానికి చెందిన ఒకే కుటుంబంలోని ముగ్గురు సంఘటన స్థలంలోనే మృతి చెందగా, ఆ కుటుంబంలోని చిన్నారి అనాధగా మారింది. అంతేకాకుండా ఇక్కడ జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది తీవ్ర గాయాలపాలై ఇప్పటికీ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. నాగపూర్ హైదరాబాద్ 363జాతీయ రహదారి నిత్యం రోడ్డు ప్రమాదాలకు అడ్డాగా మారిందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ఈ జాతీయ రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటుడంతో అనేక మంది ప్రాణాలు కోల్పోతుండడమే కాకుండా,ఆ కుటుంబాలు దిక్కులేని కుటుంబాలుగా రోడ్డున పడుతున్నాయి,ఈ విషయం పోలీస్, ఎన్‌హెచ్ఏ అధికారులకు తెలిసినా ఎవరు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు దినదినం తీవ్రతరమవుతున్నాయి. ప్రజలు ప్రాణాలు కాపాడేందుకైనా వెంటనే ఈ యూటర్న్ మూసివేయాలని చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.



## శివ భక్తులకు ఉచితంగా పండ్ల పంపిణీ

మాజీ మున్సిపల్ చైర్మన్ పిల్లోడి జయమ్మ



**సదాశివపేట మార్చ్ 8(నినాదం న్యూస్):** మహాశివరాత్రి పండుగ పురస్కరించుకొని సదాశివపేట పట్టణంలోని శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పిల్లోడి జయమ్మ మరియు వారి కుమారుడు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం ఆధ్వర్యంలో రాణా ప్రతాప్ యూత్ సభ్యులు భక్తులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లోడి విశ్వనాథం మాట్లాడుతూ పరమశివుని ఆశీస్సులు భక్తులపై ఎల్లప్పుడూ పరమ శివుని ఆశీస్సులు ఉండాలని అన్నారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా రాణా ప్రతాప్ యూత్ ఆధ్వర్యంలో 9 సంవత్సరాల నుండి భక్తులకు పండ్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJGIRI COURTS AT: MALKAJGIRI**

O.S. No. 186 of 2024

**Between: -**
Tarminder Kaur & 3 others
…Plaintiff

**AND**

AND All Concerned & another
…Defendants

To,
ALL Concerned

Sir/s,
Please take notice that the above Plaintiffs have filed the Suit for declaration of legal heirs of Late Sri Ravinder Nath Sehgal. The matter is posted to 27-03-2024 at 10.30 A.M. If anybody has got any objection or right for grant of the reliefs in favour of the above said plaintiffs they may appear and file their objection before the said court on the said date, otherwise the matter will be decided in the absence as per the rules.

**(BY ORDER OF THE COURT)**
DINESH MUNDADA,
Advocate
Office No.4, M. No.5-8-352/4, First Floor, Raghava Ratna Towers, Chirag Ali Lane, Abids, Hyderbad-01 (9849363005)

# సంపాదకీయం

## అవినీతి నేతల పీచమణచాల్సిందే!

ఢిల్లీ లిక్కర్ కేసు చాలా నచిన్నది అంటూ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. కాళేశ్వరంలో అసలు అవినీతే జరగేలదని బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. ఎపిలో జగన్ అన్ని రంగాల్లో అవినీతికి తెరతీసారు. అయినా అవినీతికి తావులేకుండా అని మాట్లాడుతున్నారు. మిగతా రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో అవినీతి తారాస్థాయికి చేరింది. అవినీతి జరిగిందని చెబుతున్న కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిజెపి నేతలు ఇంచుమాత్రం కూడా చర్యలకు సిద్దంగా లేరు. అవినీతి నేతలను కాపాడుతూ వస్తున్నారు. ఇదో రకమైన అవినీతిగానే గుర్తించాలి. మోడీ అవినీతి చర్యలన్నీ కక్ష సాధింపు చర్యలుగానే ఉన్నాయి. తనకు అనుకూలంగా లేని పార్టీల నేతల అవినీతినే భూతద్దంలో చూస్తున్నారు. తెలంగాణలో కెసిఆర్, ఆయన కుటుంబ అవినీతి, జగన్ అవినీతిని పట్టించుకోవడం లేదు. మొత్తంగా దేశంలో ఇప్పుడు అక్రమాలకు, అన్యాయాలకు పాల్పడుతున్నది కేవలం రాజకీయనేతలు మాత్రమే. వారే అవినీతిలో కూరుకుపోతున్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే రాజమందిరాలు నిర్మించుకోవడం, కోట్లు కూడబెట్టడం, అక్రమాలకు పాల్పడడం చూస్తున్నాం. ఇలా అక్రమ సంపాదనలో మునిగి తేలుతూ ఎన్నికల్లో డబ్బులు పెట్టి ఓట్లను కొల్లగొడుతూ అధికారం చేజారకుండా చూసుకుంటున్నారు. ఒకరని చెప్పడానికి లేదు. అన్నీ ఒకే తాను ముక్కలు. అక్రమాలపై నిలదీస్తే ..ఎదరుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. మోడీ అక్రమాల గురించి ఆధారాలు ఉంటే నిలదీయాల్సిందే. బిజెపి నేతల అక్రమాలు ఉన్నా నిలదీయాల్సిందే. సోషల్ మీడియా ప్రస్తుతం చురుకుగా ఉంది. చీమ చిటుక్కుమన్నా..కోడై కూస్తోంది. ఈ క్రమంలో ఎవరి అక్రమాలను వేలెత్తి చూపినా..వాటి నుంచి బయటపడేందుకు విచారణలను ఎదర్కోవాలి. కడిగిన ముత్యంలా బయట పడాలి. అంతేగానీ ఇడి,సిబిఐ,ఐటిలను తిడుతూ..అధికార పార్టీ బిజెపిపై దండెత్తడం ద్వారా లేదా, ఎదురుదాడి విమర్శలు చేయడం ద్వారా ఎవరు కూడా తమ అక్రమాలను కప్పి పుచ్చుకోవడం కుదరదు. గతేడాది కర్నాటకలో ఓ బిజెపి ఎమ్మెల్యే తనయుడు లక్షలు లంచంగా తీసుకుంటూ అడ్డంగా దొరికి పోయాడు. అక్కడ పర్సంటేజీ ప్రభుత్వం అన్న ప్రచారం రావడంతో ప్రజలు బిజెపిని ఓడిరచి వాతలు పెట్టారు. మీడియా ఏకి పారేసింది. బిజెపిని తూర్పారా బట్టింది. అలాగే ఎపి సిఎంగా ఉన్న జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డంగా పెట్టుకుని చేసిన అక్రమాలకు జైలులో ఉండివచ్చాడు. ఆ కేసులేవీ తొలగిపోలేదు. ఎప్పటికైనా విచారణ ఎదుర్కోవాల్సిందే. బెయిల్ పై ఉంటూ పాలన చేస్తున్నారు. తెలంగాణలో కూడా కెసిఆర్ అవినీతి మర్రి ఊడలా పాకింది. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేశారు. వస్తున్న విమర్శలను పట్టించుకోలేదు. కేంద్రం కూడా చర్యలు తీసుకోలేదు. అందుకే ప్రజలు కెసిఆర్‌ను పక్కన పెట్టారు. అయినా ఇప్పటికీ మేకపోతు గాంభీర్యంతో కొత్తగా వచ్చిన ప్రభుత్వంపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇకపోతే లాలూ ప్రసాద్ యాదవ్, తృణమూల్ మంత్రులు, ఆప్ నేతలు అంతా కూడా అక్రమ సంపాదలో దొరికిన వారే. లిక్కర్ స్కామ్‌లో ఇంకా నేరం రుజువు కాలేదు. అయితే ఆరోపణలు మాత్రమే వస్తున్నాయి. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితను విచారణకు పిలిస్తే తాను మహిళను అంటూ వాదిస్తున్నారు. సుప్రీంలో కేసు వేసి విచారణ నుంచి తప్పించుకోవాలని చూస్తున్నారు. అయినా సిబిఐ మరోమారు విచారించేందుకు రంగం సిద్ధం చేశారు. అయినంత మాత్రాన ఇడినో, సిబిఐనో విమర్శించడం తగదు. ఇలాంటి చర్యలతో కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని లొంగ తీసుకోవడం కుదరదని బీజేపీ తెలుసుకోవాలంటూ కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె అహంకారాన్ని బయట పెడుతున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగాడుతూనే ఉంటామని ప్రకటించిన నేపథ్యంలో..దానిని వదులుకోమని ఎవరూ చెప్పడం లేదు. దేశ అభ్యున్నతి కోసం గొంతెత్తాల్సిందే. బిజెపి అవినీతిని కూడా ఎండగట్టాల్సిందే. అయితే తమ అవినీతి గురించి మాత్రం మాట్లాడవద్దంటే కుదరదని కవితమ్మ తెలుసుకోవాలి. తనపై వచ్చిన కేసులను తెలంగాణతో ముడిపెట్టి.. తెలంగాణ తలవంచబోదని చెప్పడంలో అహంకారం తప్ప అర్థం లేదు. తెలంగాణ యావత్తుకు కవిత ప్రతినిధి ఏమీ కాదు. తెలంగాణ తలవంచదు కనకనే పోరాటం చేసింది. అందుకే కెసిఆర్ అహంకారన్ని దించేసింది. కేసులు ఎదుర్కోవడం వేరు..అధికార బిజెపిని నిలదీయడం వేరు. ఈ రెండు విషయాలు వేర్వేరని కవిత గుర్తించాలి. అవినీతి కేసులో విచారణ వేరు..రాజకీయ పోరాటం వేరు. లిక్కర్ స్కామ్ బయటకు వచ్చినపుడే కవిత అరెస్ట్ తప్పదన్న సంకేతాలు వచ్చాయి. నిజానికి లిక్కర్ స్కామ్ విచారణకు ..విమర్శలకు పొంతన లేదు. ఈ విషయం బిఆర్ఎస్ నేతలు మరోలా మాట్లాడుతున్నారు. నిజానికి కవిత తనకు ఎలాంటి సంబంధంలేదని..కడిగిన ముత్యంలా వస్తే తప్పులేదు.ఆమెకు జనం బ్రహ్మరథం పడతారు. నిజానికి ఢల్లీ లిక్కర్ స్కామ్ కేసు తెలుగు రాష్ట్రాలనే కాదు.. యావత్ దేశాన్నే కదిలిస్తోంది. ఇదే కేసులో ఏపీకి చెందిన వైఎస్ఆర్ సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు రాఘవరెడ్డి ఇప్పటికే అప్రూవర్‌గా మారారు. దీంతో ఏపీలో కూడా దీనిపై చర్చ సాగుతోంది. వైసీఆర్ సీపీ సైతం ఆచితూచి స్పందిస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. ఇప్పటి వరకు ఈ అంశంపై స్పందించనేలేదు. నిప్పులేనిదే పొగరాదు. ఈ విషయం కవితకు తెలియంది కాదు. ఇప్పటికే ఈ కేసుల్లో అరెస్ట్ అయిన వారితో, విచారణను ఎదుర్కొంటున్న వారితో వివరాలను రాబట్టిన తరవాతన ఇడి కవితకు నోటీసులు ఇచ్చింది. ఇది గమనించి మాట్లాడాలి. ఇలా ఒక్క కవిత కేసే కాదు...కాళేశ్వరం, మిషన్ భగీరథ, చేపలు, గొర్రెల పథకాల్లో అవినీతి కంపు కొడుతోంది. అవినీతికి ఎవరు పాల్పడినా శిక్షార్హులే. అవినీతిని చీల్చి చెండాడాల్సిందే. అప్పుడే సమాజం బాగుపడుతుంది.

## ఎన్‌డిఎ బలోపేతం లక్ష్యంగా బిజెపి కృషి




### దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకునే లక్ష్యం

### పాత, కొత్త మిత్రులతో సయోధ్య యత్నాలు

**న్యూఢిల్లీ, మార్చి8(నినాదం న్యూస్ ):** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్‌డిఎను బలోపేతం చేసే దిశగా బిజెపి కృషి చేస్తోంది. ఆయా రాష్ట్రాల్లో బలం పెంచుకోవడం కోసం కొత్త మిత్రులను చేర్చుకుంటోంది. పాత మిత్రులను దగ్గరకు తీసుకుంటోంది. 400 సీట్లు లక్ష్యమని చెబుతున్న క్రమంలో ప్రాతినిధ్యం లేని రాష్ట్రాల్లో బలం కోసం పట్టుదలగా ఉంది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో అభ్యర్థులను ప్రకటించడంతో పాటు... ఆగ్రహించిన నేతలను బుజ్జగించి దారికి తెచ్చకుంటోంది. ప్రధానంగా దక్షిణాదిలో సీట్లు పెంచుకోవాలని చూస్తోంది. పొత్తులు కుదుర్చుకుని మళ్లీ పాత మిత్రులను ఏకతాటిపైకి తెచ్చి బలాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌కి నాయకత్వం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికల్లో 400 సీట్లు సాధించాలన్న పట్టుదలతో ఉంది. ఇప్పుడు ఈ నినాదాన్ని ఎన్నికల ఫలితాల్లోకి అనువదించడానికి తూర్పు నుండి పడమర, ఉత్తరం నుండి దక్షిణం వరకు సమీకరణాలను సెట్ చేయడంలో పార్టీ బిజీగా ఉంది. బీహార్‌లో నితీష్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ , ఉత్తర ప్రదేశ్‌లో జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్, హెచ్‌డి దేవెగౌడ నేతృత్వంలోని కర్ణాటకలో జనతాదళ్ సెక్యులర్ ఎన్‌డిఎలోకి తిరిగి వచ్చిన తర్వాత కొంత బలోపేతం అయ్యింది. ఇప్పుడు తాజాగా ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి బీజేపీ మిత్రులను చేరదీస్తోంది. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ, ఒడిశా నుంచి అధికార పార్టీలో చేరనున్న నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ పై చర్చలు జోరందుకున్నాయి. ఈమేరకు ఢల్లీ వేదికగా జరిగిన చర్చలు ఫలించాయి. 2018లో ఏపీకి నిధుల అంశంలో ఎన్డీయేతో విభేదించి చంద్రబాబు నాయుడు కూటమి నుంచి బయటకు వచ్చారు. ఆ తర్వాత ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర స్థాయిలోనే మాటల యుద్ధం జరిగింది. తామైతే మిత్రుల్ని వదులుకోలేదని.. టిడిపి తొందరపడిరదని ఎన్‌డిఎ నేతలు చెబుతూ వచ్చారు. ఇక, తాజాగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వేళ, పాత మిత్రుల మధ్య పొత్తు మళ్లీ దాదాపుగా ఖరారు అయ్యింది. ఇప్పుడు సీట్ల పంచాయితీ తేలాల్సి ఉంది. బీహార్‌లో బీజేపీ తొలి విజయం సాధించింది. ప్రతిపక్షాల ఐక్యత సాధనకు రూపశిల్పి అయిన నితీష్ కుమార్ పార్టీ ఇండియా విపక్ష కూటమికి దూరమై తిరిగి ఎన్‌డిఎలోకి వచ్చింది. యూపీలో, పశ్చిమ యూపీ రాజకీయాలపై మంచి ప్రభావం చూపిన ఆర్‌ఎల్‌డీ కూడా ఎన్డీయేలో చేరగా, కర్ణాటకలో జేడీఎస్‌ను ఏకతాటిపైకి తీసుకురావడంలో బీజేపీ కూడా విజయం సాధించింది. ఇది ఎన్డీయేలోకి వచ్చే పార్టీల వ్యవహారం. చిన్న స్థాయిలో కూడా ఇతర పార్టీలకు చెందిన నేతలను తమ గూటికి చేర్చుకునేందుకు బీజేపీ రాష్ట్ర స్థాయిలో స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. మహారాష్ట్ర నుంచి అరుణాచల్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు వరకు చాలా మంది ఇతర పార్టీల నేతలు ఇటీవలి కాలంలో బీజేపీలో చేరారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ కాంగ్రెస్‌ను వీడగా, పశ్చిమ బెంగాల్‌కు చెందిన తపస్ రాయ్ టీఎంసీని వీడి బీజేపీలో చేరారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని నలుగురిలో ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, బీహార్‌లో ఆర్జేడీ, అరడజనుకు పైగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇప్పటివరకు బీజేపీలో చేరారు. గుజరాత్‌లో కాంగ్రెస్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అర్జున్ మోధ్వాడియా, మాజీ ఎమ్మెల్యే అంబరీష్ దేర్, తమిళనాడులో 16 మంది అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు బీజేపీలో చేరారు. ఎన్డీయే నుంచి వైదొలిగిన పార్టీలు తిరిగి వస్తున్నట్లే పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్ పునరాగమనంపై చర్చ సాగుతోంది. తెలంగాణ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి లేదా బీఆర్ఎస్ కూడా బీజేపీతో చేతులు కలుపుతుందనే చర్చ జరుగుతోంది. అయితే ఎన్డీయేలోకి తిరిగి వస్తారన్న ఊహాగానాలను అకాలీ దళ్ నేతలు కొట్టిపారేస్తున్నారు. యూపీలో ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ విప్‌గా ఉన్న మనోజ్ పాండే, పవన్ పాండే, పూజా పాల్ సహా ఏడుగురు ఎమ్మెల్యేలు, హిమాచల్‌లో కాంగ్రెస్‌కు చెందిన రాజేంద్ర రాణాతో సహా ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీ అభ్యర్థికి అనుకూలంగా క్రాస్ ఓటు వేశారు. వీరంతా కూడా బీజేపీలో చేరతారనే చర్చ సాగుతోంది. కేరళలో ఏకే ఆంటోనీ తనయుడు అనిల్ ఆంటోనీ తర్వాత ఇప్పుడు మరో మాజీ సీఎం కరుణాకరన్ కూతురు పద్మజ వేణుగోపాల్ కూడా బీజేపీలో చేరారు. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఎన్‌డిఎ బలం పెరిగిందనే చెప్పాలి.

## అదుపు తప్పుతున్న నిత్యావసర ధరలు

### దిగుమతులతో రైతులకు దక్కని గిట్టుబాటు

**న్యూఢిల్లీ:** దేశంలో ప్రభుత్వాలు అచేతనంగా ఉన్నాయా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. ఈ దేశంలో ఏం జరిగినా పట్టించుకోని రీతిలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ప్రధానంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా..ఎక్కడ లోపం ఉందో గుర్తించడం లేదు. రైతులు పండిరచిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. అయితే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా పరుగులు పెడుతున్నాయి. ఉల్లిపాయలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. దిగుమతుల కారణంగానే ఇలా జరుగుతోందని మహారాష్ట్రలో రైతులు ఆందోళనలకు దిగారు. ఉల్లిపాయలకు గగిట్టుబాటు ధరలు లేవని కర్నూలు జిల్లాలో ఆందోళనలు చేస్తూనే ఉంటారు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చికి గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు తదితర జిల్లాల్లో ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. పసుపు ధరలు గిట్టుబాటు కావడం లేదని నిజామాబాద్ తదితర జిల్లాల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, దేశానికి అసవరమైన ఉత్పత్తలును పెంచే ప్రయత్నాలు చేయడం లేదు. దేశంలో వరి విపరీతంగా సాగవుతున్నా బియ్యం ధరలు తగ్గడం లేదు. గిట్టుబాటు ధరలు లేవని రైతులు అంటుంటే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. లోపం ఎక్కడో పాలకులు గుర్తించడం లేదు. ప్రజలకు నిత్యావసరాలను తక్కువ ధరలకు అందించే ఏర్పాట్లు చేయడం లేదు. మన వ్యవసాయ భూమలును మన ప్రజలకు అవసరమైన పంటలు పండిరచేలా మార్చడం లేదు. దేశానికి సమగ్ర వ్యవసాయ విధానం లేకపోవడం వల్లనే ఇలాంటి దుష్ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. గ్యాస్ ధరలను పెంచి వంటింట్లో అమ్మకు సెగ పెట్టారు. నిత్యావ సర ధరలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు, యూరియా అందడం లేదు. పండిరచిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. మన నేలలు నూనెగింజలకు అనుకూలంగా ఉన్నా నువ్వులు, వేరుశనగ, కుసుమ, పొద్దు తిరుగుడు పంటలను ప్రోత్సహించడం లేదు. వీటిని ప్రోత్సహించి రైతులకు చేదోడు వాదోడు గా ఉండాల్సన ప్రభుత్వాలకు ప్రణాళిక లేకుండా పోయింది. అదే పనిగా దిగుమతుల మీద ఆధారపడడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. కృత్రిమ కొరత సృష్టించి అందినకాడికి దండుకుం టున్నారు వ్యాపారులు. నిత్యావసరాల ధరలు అమాంతం పెరిగిపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయాలను సీరియస్‌గా తీసుకోవాలి. ప్రజలను దోచుకుంటున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

## ఐటిడిఎ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం

### అమలు కోసం పెరుగుతున్న డిమాండ్

**ములుగు:** ప్రాథమిక స్థాయి నుంచి ఇంగ్లిషు మీడియం పాఠశాలలను నిర్వహించాలని గిరిజన సంక్షేమ శాఖ భావించినా..అది పట్టాలకు ఎక్కలేదు. గతంలో ఇంగ్లీష్ మీడియం ప్రాంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఐటీడీఏ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి ఇంగ్లిషు బోధన జరపాలని యోచించారు. ఆ మేరకు కసరత్తు చేస్తున్నారని ప్రకటించారు. కానీ అడుగుకూడా ముందుకు పడలేదు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఈ విషయంలో పట్టుదల చూపాల్సి ఉంది. గిరిపుత్రులకు విద్యారంగంలో చేయూత అందించాలని గిరిజనులు కోరుతున్నారు. గిరిజన ఆవాస ప్రాంతాల్లో ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం కొనసాగించాలని డిమాండ్ ఉంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలో 104ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలు గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి.ఇందులో భాగంగా ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇంగ్లిషు బోధనపై మెళకువలు, అవగాహన కల్పించేందుకు శిక్షణ ఇవ్వాలని గతంలో నిర్ణయించారు.గతేడాది విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ఇంగ్లిషు బోధన జరగనుందని అట్టహాసంగా ప్రకటించారు. ఇందుకోసం ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు అవసరమైన మెటీరియల్ సమకూర్చడంతో పాటు ఆడియో, వీడియో ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు. రెండు జిల్లాల పరిధిలో ఈ మేరకు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అయితే ఇవేమీ సాకారం కాలేదు. సరికదా ఉన్న పాఠశాల్లోనే సక్రమమైన వసతులు లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంగ్లిషు మీడియం పాఠశాలలు లేకపోవడంతో విద్యార్థుల కనీసం బేసిక్ అవగాహన కూడా నేర్చుకోలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా తెలుగు మీడియంలో నడుస్తున్న పాఠశాలలను ఇంగ్లిషు మీడియం పాఠశాలలను మార్చాలన్న డిమాండ్ ఉన్న తెలిసిందే. ఒకటవ తరగతి నుంచి ఇంగ్లిషు మీడియం పాఠశాలలను నడిపేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడం ద్వారా ప్రైవేట్ పోటీని తట్టుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంగ్లిషు మీడియం అందుబాటులో లేకపోవడంతో అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చేర్చి ఏటా లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించి చదివిస్తున్నారు. ఈ డిమాండ్ దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సి ఉంది.

## మహిళలపై అత్యాచారాలకు అడ్డుకట్ట ఏదీ?

### కఠిన చర్యలు తీసుకోవడంలో పాలకుల విఫలం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను ఏటా జరుపుకుంటున్నా..వారి గురించి ఘనంగా చెప్పుకుంటున్నా దేశ వ్యాప్తంగా మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, హింస బాగా పెరిగాయి. ప్రతిరోజూ దేశంలో ఏదో ఒక మూల మహిళలపై అత్యాచారం, హింస, దాడులు, హత్యలు జరుగుతు న్నాయి. ఇండ్ల దగ్గర నుంచి వసతి గృహాల వరకు ఆడపిల్లలను లైంగిక అవసరాలకు వాడుకొనే వికృత స్థితి వ్యాపించింది. అత్యాచారం, అక్రమ రవాణా, హత్యలు సాధారణ విషయాలైపోతున్నాయి. దేశంలో నెలకొన్న పరిస్థితులు మహిళలు, పిల్లల జీవితాలకు భద్రత లేకుండా చేస్తున్నాయి. దేశంలో మహిళలు, బాలికలు ముఖ్యంగా దళిత బాలికలపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. పని ప్రదేశాల్లో శ్రామిక మహిళలు వివక్ష, వేధింపులకు గురవుతు న్నారు. మహిళలకు సమాన హక్కులు, శ్రమకు గుర్తింపు, సమాన వేతనాలు, సమాన హక్కుల కోసం, మహిళలపై అత్యాచారాలు, హింసను అరికట్టడం, నేరస్థులకు కఠిన శిక్షలు అమలు చేయడంలో విఫలమైనందకు పాలకులు సిగ్గు పడాలి. మహిళలపై హింసకు పాల్పడ్డవారిని శిక్షించటానికి బదులు, ఇటువంటి ఆంక్షలతో మహిళలకే శిక్ష విధిస్తున్నారు. బేటీపడావో,..బేటీ బచావో నినాదాం వినడానికే పరిమితం అయ్యింది. మహిళా సాధికారత గురించి చెప్పడమే తప్ప అవకాశాలు రావడం లేదు. పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం వచ్చి ఐదేండ్లు దాటిపోయినా కనీసం ప్రభుత్వ రంగంలోనైనా ఈ చట్టం సరిగ్గా అమలు కాకపోవటం అన్యాయం. ఒకప్పుడు మహిళ అంటే వంటింటికే పరిమితమన్న భావన అందరిలోనూ ఉండేది. కానీ నేడు ఎందులోనూ తీసిపోమంటూ మహిళామణులు ముందుకు దూసుకెళ్తు న్నారు. పలురంగాల్లో ప్రతిభను కనబరుస్తూ అద్భుతాలు సృష్టిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తు న్నారు. గల్లీ నుంచి ఢల్లీ వరకు రాజకీయాల్లో రాణిస్తూ ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తున్నారు. అయినా చట్టసభల్లో



33 శాతం రిజర్వేషన్లు తదితర సమస్యలకు పరిష్కారం కరువైంది. ఇంటి పని, వంట పని, గృహ నిర్వహణ, పెద్దల, పిల్లల, సంరక్షణ, నీళ్ళు, వంట చెరుకు తీసుకురావటం మొదలైన పనులతో మహిళలు రోజు మొత్తం శ్రమిస్తున్నారు. భారతదేశంలో మహిళలు తమ ఇల్లు, పిల్లలు, పెద్దల కోసం చేస్తున్న జీతభత్యం లేని శ్రమ విలువ కట్టలేం. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని రైతు, వ్యవసాయ, గ్రామీణ కార్మికకుటుంబాల్లోని స్త్రీలు వీటితో పాటు పశువుల పెంపకం, వ్యవసాయ పనులు కూడా చేస్తారు. మంచినీరు, వంటచెరకు, పిల్లలు, వృద్ధుల సంరక్షణా కేంద్రాలు, ఆరోగ్య వసతులు అందుబాటులో లేకపోవడంతో ఈ మొత్తం బాధ్యత, పనులు ఆడవారి మీదే పడుతున్నాయి. ఇన్ని బాధ్యతలు మోస్తున్నా వారిని మనం పనివస్తువుగా చూడడం సిగ్గుచేటు. రావటంతో వారి సమయం, శక్తి మొత్తం ఈ వేతనం లేని శ్రమకే వెచ్చిస్తున్నారు. ఇటువంటి వేతనం లేని సంరక్షణ పనుల కోసం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు రోజులో 5 గంటలకుపైగా వెచ్చిస్తున్నారు. వీటన్నిటితో పాటు పని ప్రదేశాలలో శ్రామిక మహిళలు వేతనాలు, సర్వీసు కండీషన్లు, గౌరవం, పదోన్నతుల విషయంలో తీవ్ర వివక్షకు, అవమానాలకు గురవుతున్నారు. పని భారం కారణంగా అత్యధిక మంది మహిళలు తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యోగాలు వదిలేస్తున్నారు. మన దేశంలో సగం మంది మహిళలలో అత్యధిక మంది సంరక్షణ, సేవ పనులు చేస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ, అనుబంధ పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు మొదలైన స్కీమ్ వర్కర్లను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించటం లేదు. ఇక అత్యాచార దోషులను శిక్షించడానికి బదులు దోషులతో మననేతలు అంటకాగుతున్నారు. చివరికి 3,4 ఏండ్ల పసిపిల్లలను కూడా వదలటంలేదు. ఆడవారు ఏ రకమైన బట్టలు ధరించాలి, ఎవరితో మాట్లాడాలి, ఎక్కడికి వెళ్లాలి అనే విషయాలపై ఆంక్షలు విధిస్తున్నారు. ఇంటిని చక్కదిద్దుకుంటునే ఉద్యోగ భాధ్యతలు నిర్వహిస్తోంది. పొలంలోనే కాదు.. సమస్యలపై పోరాటల్లోనూ అగ్రభాగాన నిలుస్తోంది. రంగం ఏదైతేనేమీ అన్నింటా తనదైన ముద్ర వేస్తోంది. ప్రస్తుత సమాజంలో రాజకీయాల్లోనూ మహిళలు రాణిస్తు న్నారు. పొలిటికల్‌లో కీలకమైన పదవులను అలంకరిస్తూ శాసిస్తున్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు పోతూ అన్ని రంగాల్లో ఉనికి చాటుతున్నారు. అయితే ఇప్పటికీ మహిళల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది.రోజురోజుకూ మహిళలపై వేధింపులు పెరిగిపోతున్నా మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయడం లేదు. తల్లి దండ్రులతో పాటు సమాజంలో ఆడ పిల్లలపై వివక్ష కొనసాగుతూనే ఉంది. ఈ వివక్షను పారద్రోలిన నాడే నిజమైన మహిళా దినోత్సవంగా గుర్తించాలి.

## మహిళలకు సిఎం రేవంత్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

హైదరాబాద్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనలో మహిళల ప్రాతినిధ్యం, భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందన్నారు. అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి, ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతున్నదని చెప్పారు. మహిళల సాధికారితతో పాటు ఆర్థిక స్వాలంబనకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికీ రూ.500 గ్యాస్ సిలిండర్ గ్యారంటీలను కొత్త ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు, సమాన హక్కులు దక్కాలని సీఎం ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల ద్వారా త్వరలోనే మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపడుతామన్నారు. మహిళలకు అండగా ఉండేలా తమ ప్రభుత్వం మరిన్ని కొత్త పథకాలు అందుబాటులోకి తెస్తుందని అన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తూ ప్రభుత్వంపై విమర్శలా?

## నర్సారెడ్డి భూపతి రెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి అక్రమంగా చిన్న దామెర చెరువు భూమిని కబ్జా చేసి భవనాలు నిర్మిస్తే హై కోర్ట్ ఆదేశాల ప్రకారమే కూల్చివేతలు చేపడితే ప్రభుత్వంపై విమర్శలు చేయడమా అని టీపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తప్పిదాన్ని దాచిపెట్టడానికి అక్రమ నిర్మాణాలు కూల్చివేతను కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఆపాదించడం సబబు కాదని హితవు పలికారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే 1300 ఎకరాల మేర ప్రభుత్వ భూములు కబ్జా చేసి సుమారు 25,000వేల కోట్ల రూపాయలు దోచేసిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులది అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇలాంటివన్నీ గుర్తించి ప్రభుత్వ స్థలాలు,చెరువులు,కుంటలను కాపాడేందుకు ప్రత్యేక వ్యవస్థను తీసుకుని వచ్చి ప్రభుత్వ స్థలాలను కాపాడుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి,మేడ్చల్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్,కూకట్పల్లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేశ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శివునికి ప్రత్యేక పూజలు చేసిన కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం న్యూస్):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి షాపూర్ నగర్ లోని రైతు బజార్ వద్ద గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి విచ్చేసి ఆలయంలో కొలువైన భోళా శంకరుడుకి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆ మహాశివుణ్ణి కోరుకున్నట్లు శ్రీశైలం గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆయన సోదరుడు కూన జై కుమార్ గౌడ్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకల్లో మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం న్యూస్):** మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గోపాల్ రెడ్డి పలు దేవాలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారికి అర్చనలు నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ సాయినాథ్ కాలనీ శివాలయం లో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వ దినం అతి పవిత్ర దినమని,శివుడికి అత్యంత ఇష్టమైన రోజని,శివరాత్రి నాడు వాడ వాడల ఉపవాస దీక్షలతో,జాగారంతో వేడుక చేసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటు మరో మారు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సబిత జలంధర్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు నర్సింహా రెడ్డి,శ్రీనివాస్ నాయుడు,రఘు,పురోషోత్తం,12వ డివిజన్ నాయకులు వెంకటేష్,బట్ట మురళి,గాలి శ్రీనివాస్,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మహాశివరాత్రి సందర్భంగా

## రక్తి కట్టిన పద్య నాటకాలు

### తన్మయత్వంతో పరవశించిన భక్తులు



**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం న్యూస్):** మహా శివరాత్రి సందర్భముగా భండారిలేఔట్ లోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయములో తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ, రామకృష్ణ నాట్య మండలి సేవా సంస్థ సంయుక్త నిర్వహణలో మోహిని భస్మాసుర, సత్య హరిశ్చంద్ర నాటకాలు భక్తి తో కూడిన రసవత్తరంగా సాగాయి.ఈ వేడుకల సందర్భం గా భస్మాసురుడిగా డా" పిల్లుట్ల లక్ష్మీకాంత శర్మ, శివుడిగా జొన్నల గడ్డ జగన్మోహనరావు, సత్య హరిశ్చంద్రునిగా జగన్మోహనరావు, నక్షత్రకునిగా కె.గణేష్ కుమార్,చంద్రమతిగా గంధం రాజేశ్వరి, లోహితాస్యుడిగా చి"అభినవ్, బేతాళునిగా జంగయ్య గౌడ్లు నేత్రానందంగా నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఆలయ కమిటీవారు కళాకారులను ఘనంగా సత్కరించారు. సంగీత సహకారం జె.శ్రవణ్ కుమార్,శ్రీనివాస్, వీంబ్రహ్మం అందించారు.ఆహార్యం వెంకటస్వామి అందించి రక్తి కట్టించారు.

## శివాలయాలకు పోటెత్తిన భక్తులు



**చింతపల్లి ,మార్చి 8 (నినాదం న్యూస్)** మహాశివరాత్రి పర్వదిన%శీ% సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న శివాలయాలకు శుక్రవారం భక్తులు పోటెత్తారు. మండలంలోని కుర్మేడు, నెల్వలపల్లి, తేదేడు, గడియ గౌరారం, మండల కేంద్రంలోని శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. శివరాత్రి పర్వదిన సందర్భంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం వేళలో దీక్షలు విరమించి రాత్రి వేళల్లో జాగారం చేసి స్వామివారి భజనలు కీర్తనలు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గోమాత పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య, ఆలయ పూజారి ఆదిత్యుని భాస్కర్ శర్మ, ఎల్లంకి రవి ,బొడ్డు మహేష్ గౌడ్ ,గోవిందు రవి, కుకుడాల శ్రీనివాస్ ,గోవింద్ ప్రసాద్, సతీష్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు..

## అక్రమంగా ఇసుక లారీ పట్టివేత

**కోదాడ,మార్చి 8(నినాదం న్యూస్):** ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని కోదాడ రూరల్ పోలీసులు తొగర్రాయి గ్రామ శివారులో శుక్రవారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో అక్రమంగా, దొంగతనంగా ఇసుకను ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంచర్ల నుండి కోదాడకు ఇసుకను తరలిస్తున్న లారీ తొగర్రాయి గ్రామా శివారులో సబ్ స్టేషన్ వద్ద పట్టుకున్నట్లుగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా డ్రైవరు మర్రిబొయిన గోపి తండ్రి చందర్లపాడు మండలం రామన్నపేట గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ సత్యనారాయణ, ఓనర్ కునుగుంట్ల సాంబశివ రావు ల పై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు..

# కండ్లకోయ సభను విజయవంతం చేద్దాం..

## కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మార్చు 9 శుక్రవారం మేడ్చల్ కండ్లకోయలో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఐటీ పార్క్ శంకుస్థాపన, భారీ బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి భారీసంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి , కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, మేడ్చల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ సమక్షంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఇప్పటి వరకు 4 గ్యారంటీలు అమలు అయ్యాయని త్వరలోనే గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన వారికి ఇంటి స్థలం, ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వనున్నారని తెలియజేసారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎసయుఐ నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రత్యేక పూజలు





**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని పలు శివాలయాలలో నిర్వహించిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పాల్గొని ఆ నీలకంఠుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నిరాకారుడు, నీలకంఠుడు అయిన ఆ పరమేశ్వరుని కొలవడం ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా కోరిన కోరికలు నెరవేరుతాయన్నారు.

**అంగడిపేటలో.**

132- జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని శివాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఎమ్మెల్యే తో పాటు 132 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, జైపాల్ గౌడ్, అనిల్ గౌడ్, వినీత్, దీక్షితులు పంతులు, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**మాణిక్య నగర్ లో.**

131 - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లోని కాశీ విశ్వేశ్వరాలయంలో నిర్వహించిన శివరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ తో కలిసి స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో 131 డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు కిషోర్ చారి, మహేష్, ఖలీల్, రమేష్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరామ్ నగర్ - "ఏ" కాలనీలో.**

125 - గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్-"ఎ" కాలనీ లోని శ్రీ శివ మార్కండేయ స్వామి దేవస్థానం నందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి పూజా కార్యక్రమాల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పాల్గొని శివ మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానందను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, ఆలయ ధర్మకర్త రాజశేఖర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, సింగార మల్లేష్, మహేష్, సుజాత, లక్ష్మణ్ గౌడ్, సతీష్ గౌడ్, సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, సుభాష్ నగర్ డివిజనల్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**సూరారం కాలనీ ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలో.**

130- సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీలోని ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కుమ్మరి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు యూసుఫ్, గుబ్బల లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, పందిరి యాదగిరి, రాజ్ కుమార్, ప్రభాకర్, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**సూరారం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో.**



130-సుభాష్ నగర్ డివిజన్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన మహా శివరాత్రి ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పాల్గొని నిరాకారుడు, నీలకంఠుడు అయిన ఆ దేవదేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముద్దాపురం మధన్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, గుబ్బల లక్ష్మీనా రాయణ, మహేష్ గౌడ్, కూన రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

**సుభాష్ నగర్ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో.**

130-సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్ నందుగల కాశీ విశ్వేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద పాల్గొని ఆ గంగాధరుడైన మహాశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బిజిలి సాంబయ్య, డిజైనర్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఎం.ఎస్.వాసు, గుబ్బల లక్ష్మీనారాయణ, అదప శేషు, అనోక్, బిజిలి గోపి, బిజిలీ యువరాజ్, నదీమ్ రాయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హక్కుల రక్షణకై నిలబడుదాం

- పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుదాం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని..
- హిందుత్వ భావజాల వ్యతిరేక దినంగా పాటిద్దాం
- రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 08 (నినాదం న్యూస్) :** మహా ముత్తారంలో రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది సమావేశాన్ని ఉద్దేశించి రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రకటించి నేటికీ 114 సంవత్సరాలు అయింది తమపై జరుగుతున్న శ్రమదోపిడికి వ్యతిరేకంగా మెరుగైన కనీస సౌకర్యాల కోసం మహిళలు మీటింగులు పెట్టుకునే హక్కు కోసం పురుషులతో పాటు యూనియన్ లో కూడా భాగస్వామ్యం కల్పించాలని. మాల మహానాడు మహిళా ఓటు హక్కు కావాలని నిలదీస్తూ పోరాటాలు త్యాగాలు చేస్తూ. ఎనిమిది గంటల పని దినాన్ని వేతన ఒప్పందాలను తాత్కాలికమైన సమస్యలను సాధించుకోవడం జరిగింది. అమెరికా .రష్యా. యూరప్ లో వారి వేసిన సాధారణ పోరాటాలకు. సాంకేతికంగానే. మార్చి8ని. అంతర్జాతీ యంగా ప్రతి ఏటా పోరాట స్ఫూర్తితో జరపాలని1910లో డెన్మార్క్ రాజధాని కోపెన్హాగెన్లో నిర్వహించిన రెండవ అంతర్జాతీయ సోషలిస్టు సదస్సులో ఏకగ్రీవంగా అంగీకరించారు అప్పటినుండి మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినంగా హక్కుల సాధన కోసం అనేక దేశాల్లో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. మాల మహానాడు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు బండెల యాదలక్ష్మి మాట్లాడుతూ మనవాద బ్రాహ్మణయ మతోన్మాదం. మహిళల నిర్ణయాధికారాన్ని కాలరాచే పితృస్వామ్యా భావజాలాన్ని బలోపేతం చేసే మోడీ మహిళా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మహిళలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజాతంత్ర భారతావనిలో మహిళలు సంపూర్ణమైన రాజకీయ హార్దిక స్వయం నిర్ణయాధికారాన్ని సాధించ లేక పోయారని అన్నారు. మన దేశంలో మహిళా రైతులు పంటలు పండిస్తున్నారని వారు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు లేక మహిళా రైతులు ఆత్మహ త్యలు చేసుకుంటున్నారన్నారు. స్త్రీశక్తి అధ్యక్షురాలు సుమలత మాట్లాడుతూ నిత్యం మహిళలపై జరుగుతున్న హింస దాడులు అత్యాచారాలు హత్యల వ్యతిరేకంగా మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని. మహిళ హక్కుల రక్షణకై నిలబడాలని పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు మంథని గీత. కందికొండ రమాదేవి. బూడిద సుస్మిత. మంథని సుజాత సమ్మక్క సరిత. వెన్నెల రవళి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మారుమ్రోగిన శివనామ స్మరణ

### కాట్రపల్లి శివాలయం దర్శించుకున్న ఎంపీపీ చంద్రమోహన్ దంపతులు


### ఎంపీపీ వివాహ వార్షికోత్సవము సందర్భంగా ప్రత్యేక పూజలు





**కేసముద్రం,మార్చ్ 8 (నినాదం న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో ఉన్న శివాలయం లో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు శివరాత్రి పర్వదినం,, శుక్రవారం పలు ఆలయాల్లో వేద పండితులు వైదికపరంగా మహా శివుడికి అత్యంత ఇష్టమైన అభిషేకాది పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.కేసముద్రం మండలము కాట్రపల్లి శివాలయం తో పాటు దన్నసరి మల్లికార్జున స్వామి ఆలయంతో పాటుగా, మండలంలోని శివాలయం ల్లు, స్టేషన్ రామ మందిరం,ఆలయంతో పాటుగా పలు ఆలయాలలో హర హర మహాదేవ అనే ఆధ్యాత్మిక ధ్వనులతో మారు మ్రోగిపోయాయి.ఈ సందర్భంగా కాట్రపల్లి శివాలయం లో జరుగుతున్న అభిషేకాది పూజా కార్యక్రమాలలో మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు తో పాటు కాట్రపల్లి శివాలయం మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీపీ చంద్రమోహన్ దంపతులు వారి వివాహ వార్షికోత్సవము సందర్భంగా ప్రత్యేక పూజలోపాల్గొనగా, ఆలయ అర్చకులు తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అన్ని ఆలయాల్లో భక్తులు భారీగా తరలి వెళ్తూ, మహాశివుడికి ఇష్టమైన అభిషేక పూజా కార్యక్రమాలలో వివిధ గ్రామలకు చెందిన ముఖ్య నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆలయాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్







**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నినాదం న్యూస్):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కార్పొరేటర్ ప్రత్యేక పూజలు.**

గాజులరామారం డివిజన్ వివేకానంద నగర్ లో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి శ్రీ సంగమేశ్వర శివాలయం దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబ్, చిన్న గౌడ్, భరత్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

**హనుమాన్ దేవాలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు.**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ ఎన్ ఎల్ బి నగర్ లో శ్రీహనుమాన్ మందిరంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు పరమశివుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్ గౌడ్ గారి దంపతులు అఖిల్ గౌడ్ గారు బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మణుగూరులో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు

**మణుగూరు మార్చి 8 నినాదం న్యూస్** ఈనెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మణుగూరుకు వస్తారని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. సీఎం పర్య టన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు డిసిసి బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య స్థానిక డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు.

సీఎం దిగే ఎలిపాడ్ స్థలాన్ని పరిశీలించారు. సీఎం సభ స్థలాన్ని పరిశీలించి అన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటు న్నారు. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి ప్రజలు పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు ఇప్పటినుండి భారీ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా 6





గ్యారంటీలలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని పథకాన్ని లాంచనంగా ప్రారంభించను న్నట్లు అధికారులు వెల్లడించారు.

సభకు ప్రజలు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో వేసవికాలం కావడంతో సభా స్థలము వద్ద దాహార్తిని తీర్చే తీర్చే మంచినీటి సౌకర్యం కూడా ఏర్పాటు సిద్ధం చేస్తున్నట్లు స్థానిక ఎమ్మార్వో రాఘవరెడ్డి తెలిపారు. సభా స్థలానికి ప్రజలను పెద్దఎత్తున తరలించేందుకు స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వాహనాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీమంత్రి దామోదర్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 08 ( నినాదం న్యూస్)** మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట పట్టణంలోని అన్నపూర్ణ సహిత విశ్వనాథ ఆలయంలో ఆయన కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు వలివీటి వీరభద్ర శర్మ వారిని ఆశీర్వదించి శాలువతో సన్మానించారు.

## చంద లింగయ్యకు ఎంపీ టికెట్ ఇవ్వాలని కరపత్రాలు ఆవిష్కరణ



**ఆళ్లపల్లి మార్చి 8 (నినాదం న్యూస్):** చంద లింగయ్య దొర మాజీ ఎమ్మెల్యే మాజీ జిల్లా పరిస్థితికి చైర్మన్ ఖమ్మం జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జాతీయ అధ్యక్షుడు జాతీయ అఖిలపక్ష సంఘాల జేఏసీ నాయకత్వం వహిస్తూ ఆది వాసుల కోసం ఆదివాసి ప్రాంతాల అభివృద్ధి కోసం జాతీయస్థా యిలో పనిచేస్తున్న చంద లింగయ్య దొర కు కాంగ్రెస్ పార్టీ తరఫున జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాద్ పార్లమెంటు నియోజవర్గ స్థానానికి టికెట్ ఇవ్వాలని తుడుం దెబ్బ ఆదివాసి హక్కుల పోరాట సంఘం అధ్యక్షుడు కొడెం వెం కటేశ్వర్లు అన్నారు మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో ఆదివాసి గిరిజన నాయకులు చందలింగయ్య దొరకు మహబూ బాద్ పార్లమెంటు ఎంపీ టికెట్ ఇవ్వాలని కరపత్రాలు ఆవిష్క రణ చేశారు. కార్యక్రమంలో వజ్జ నరసింహారావు, గోపాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామనర్సయ్య, ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణలతో మార్మోగిన ఆలయాలు....



**పరకాల మార్చి 8 (నినాదం న్యూస్) :** పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తుల తో కిక్కిరిసిపోయింది. శివ శంభో శివ శివ శంభో అంటూ భక్తి శ్రద్ధలతో శివనామస్మరణలతో భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరుగుచున్నది. శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయంలో తెల్లవారుజామున 4 గంటల నుండి స్వామి వారి ఆలయమంతా శుద్ధిచేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తెల్లవారుజామునుండే భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో పూజారులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుచున్నది. వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ఆలయ అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది.... అదేవిధంగా పట్టణంలోని గుడిమిట్ట ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. . పలు ఆలయాలలో భక్తిశ్రద్ధలతో శివనామ స్మరణలతో భక్తులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## మణుగూరులో వైభవంగా శివరాత్రి ఉత్సవాలు..





**మణుగూరు మార్చి 8 నినాదం న్యూస్:** మహాశివరాత్రి సంద ర్భంగా మణుగూరు మండలంలో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు శుక్రవారం అధికారులు రాజకీయ ప్రముఖులు ప్రజలు పెద్ద ఎత్తులో పాల్గొని పరవశించిపోయారు మండలంలో రామానుజవరం పంచాయతీ పరిధిలో ఉన్న పవిత్ర గోదావరి తీరం పరివాహక ప్రాంతంలో నేలకుని ఉన్న ఉమా నీలకంఠేశ్వ రుని ఆల రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు పుణ్య స్థానాలు ఆచరించేందుకు పెద్ద ఎత్తున తరలిరా వడంతో గోదావరి నదిలో ముందు జాగ్రత్త సరిగా స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు గోదావరి నదిలో ఘజితగాలని ఏర్పాటు చేశారు నది లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రమాద హెచ్చరికలతో కూడిన భద్రత కల్పించారు ఉదయం నుంచే పరమశివుడి దర్శించుకునేందుకు వేలాది భక్తులు తరలిరావడంతో మణుగూరు పోలీసులు భారీ భద్రత చర్యలు చేపట్టారు భక్తులు గోదావరి నదిలో పుణ్య స్థానాలు ఆచరించేందుకు పెద్ద ఎత్తులో భక్తులు తరలివచ్చారు అనంతరం భక్తులు నీలకంఠీశ్వరుని ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వ హించారు. అలాగే మండలంలో పాత మణుగూరులోని శివాల యంలో పూజలు నిర్వహించేందుకు కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అక్కడ కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరమశివుని పూజించేందుకు ఏర్పాటు చేయడంతో పూజా కార్యక్రమాలను ప్రశాంతంగా ముగిసాయి.

## గుంటుమల్లన్న గుడిలో మంత్రి తుమ్మల పూజలు





**- వైభవంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు**
**- అభిషేకాల్లో పాల్గొన్న భక్తజన సందోహం**
**- శివాలయాల్లో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ**

**ఖమ్మం, మార్చి 8, ( నినోదం న్యూస్):** మహాశివరాత్రి పర్వదిన వేడుకల్లో శుక్రవారం స్థానిక గుంటు మల్లేశ్వర స్వామి ఆలయం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఈవో చుండూరు రామ కోటేశ్వరరావు, ఆలయ అర్చకులు వీరభద్ర శర్మ, కృష్ణశర్మ, మాడిశెట్టి మదన్మోహన్‌లు మంత్రి తుమ్మలను పూర్ణకుంభంతో స్వాగతం పలకగా..గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 3 నుంచే ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజల్లో పాల్గొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో హాజరైన భక్తులు క్యూ లైన్ లో నిలబడి దైవదర్శనం చేసుకున్నారు. రోజంతా భక్తులు ఉపవాస దీక్షలు ఉండి ఆధ్యాత్మిక చింతనతో గడిపారు. శుక్రవారం రాత్రి జరిగిన శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని తనివితీరా తిలకించి పులకించిపోయారు. ఉప వాసదీక్షలో ఉన్న భక్తులు శివజాగరణలో పాల్గొని అర్ధరాత్రి జరి గిన లింగోద్భవ ఉత్సవాన్ని తిలకించి పునీతులయ్యారు. కార్యక్ర మంలో ఆలయ ఈవో చుండూరు రామకోటేశ్వరరావు, ఆలయ అర్చకులు వీరభద్ర శర్మ, కృష్ణ శర్మ, ఆలయ ఉద్యోగులు తోటకూర వెంకటేశ్వర్లు,మాడిశెట్టి మదన్మో హన్, సాదు రమేష్ రెడ్డి, బాలగంగాధర్ తిలక్, బాణాల లక్ష్మణ్ , గెల్లా కృష్ణవేణి,ఎర్రం లక్ష్మి కుమారి, భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

**వివిధ శివాలయాల్లో ఆధ్యాత్మిక వైభవం**

నగరంలోని అన్ని శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదిన సంబురాలు వేడుకగా జరిగాయి. స్థానిక ఎస్పీ ఆఫీస్ రోడ్‌లోని అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారు జాము నుంచే భక్తులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. భక్త జన సందోహంతో ఆలయ పరిసరాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్థానిక ఖిల్లా రోడ్డులోని పాత శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు సాంప్రదాయ సిద్ధంగా జరిగాయి. స్థానిక శ్రీనివాస్ నగర్ టీచర్స్ కాలనీలోని శైవ క్షేత్రంలో జరిగిన అభిషేకాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నగరంలోని వివిధ శైవ క్షేత్రాలన్నీ భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయాయి.

## శివపార్వతులకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రేవూరి దంపతులు

**పరకాల మార్చి 8 (నినాదం న్యూస్) :** పరకాల పట్టణ కేంద్రం లోని శ్రీ భవాని కుంకుమేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయంలో జరిగే శివరాత్రి వేడుకలకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. శివపార్వతుల కల్యాణోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులకు ఆలయ, పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని వారు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి అభిషేకం చేయించగా అనంతరం శివపార్వతులకు ఎమ్మెల్యే దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ మండపంలో ఎమ్మెల్యే రేవూరి



దంపతులకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించి శ్రీ భవానీ సమేత కుంకుమేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించి స్వామివారి తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి మహిళలకు పవిత్రమైన రోజు అదేవిధంగా ఈరోజే మహిళా దినోత్సవం కావడం చాలా సంతోషకరమని నియోజకవర్గ మహిళలందరికీ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం చాలా సంతోషకరమని ఇది మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ..

## నీలకంఠుడుగా మారిన బోలా శంకరుడు.. జ్యోతిర్మయ రూపంలో పరమశివుడు

**మణుగూరు మార్చి 8 నినాదం న్యూస్):** హిందువులు సాంప్రదాయబద్ధంగా జరుపుకునే పండుగల్లో మహాశివరాత్రి పవిత్రమైంది ఆ రోజున శివుడుని ముక్కోటి దేవతలు కోరిన కోరికలన్నీ తప్పక తీరుస్తాడని భక్తులు ప్రగాఢ విశ్వాసం శివరాత్రి రోజున జ్యోతిర్మయ రూపంలో ఒక మహా లింగ రూపంలో శివుడు ఉద్భవించాడని పురాణాలు బట్టి తెలుస్తుంది శివుడు తన దర్శనం ద్వారా వీటన్నిటిని దివ్య మాసం చేసిన సమయంలో నిద్ర పోకూడదని రాత్రంతా జాగారం చేస్తారు దాని వలన మంచి జరుగుతుందని భక్తులు విశ్వసిస్తారు శివరాత్రి రోజున అన్ని లోకాల్లో ఉండి పుణ్యస్థ తీర్థాలను బిల్వ మూలంలో ఉంటాయి బిల్వపత్రాన్ని శివుడికి సమర్పించి పరవశించి పోతారు ఆ తర్వాత శివ పూజలో పాల్గొంటే సిరి సంపదలు కలుగుతాయని బిల్వమయుడు ఆశీర్వదిస్తాడని నమ్మకం.


**నీలకంఠరుడుగా మారిన శివుడు**

పరమశివుడు భక్తుల కోరికల మేరకు శివుడు తన సాహసాన్ని భక్తులకు ప్రదర్శించాడు పరమశివుడు హాల హాలాన్ని



తీసుకుని దిగమింగి తన కంఠంలో బంధించాడు హాల హాల ప్రభావంతో శివుడు కంఠం కమిలిపో యింది అప్పుడు శివుడి కంఠం నీళ్ల మారింది దీంతో శివుడు నీలకంఠరుడుగా మారిపోయాడు దాని ప్రభావంతో మహాశివుడు కింద పడిపోయాడు పక్కనే ఉన్న పార్వతీదేవి గమనించిన శివుడి తన భర్త తలను ఒడిలోనికి తీసుకొని దుఃఖసాగరంలో మునిగిపోయింది ఆ తర్వాత శివుడు కోలుకోవాలని భక్తులంతా రాత్రంతా జాగారం చేశారు.

## పలు దేవాలయాల్లో మంత్రి ప్రత్యేక పూజలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 08 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ మహానగరంలో మహా శివరా త్రి పండుగను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ వరంగల్ తూర్పు నియో జకవర్గంలోని పలు ఆలయాల్లో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. వరంగల్ డివిజన్ లలో దేశాయిపేట్, కాశిబుగ్గ, ఖిలా వరంగల్ లలోని శివాలయాలు, శివనగర్‌లోని రామాల యాన్ని మంత్రి సురేఖ సందర్శించారు. దేవాలయ అర్చకులు వేదమంత్రాలతో మంత్రికి సాదర స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మంత్రి పూజాకార్యక్రమాలను నిర్వహించారు. ఆలయాలకు వచ్చిన భక్తులు మంత్రి సురేఖకి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు వారితో కలిసి ఫోటోలు, సెల్ఫీలు దిగారు. ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలని, తెలంగాణ ప్రజలు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి భగవంతుని వేడుకున్నారు.

## శారద విద్యాలయంలో మహిళ దినోత్సవ వేడుకలు



**పరకాల మార్చి8 (నినాదం న్యూస్):** పరకాల పట్టణ కేంద్రంలోని ప్రముఖ విద్యా లయం శారద విద్యాల యంలో మహిళా దినోత్సవ వేడుకలు పాఠశాల యజ మాన్యం ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ మాట్లా డుతూ సమాజంలో మహిళల యొక్క పాత్ర వారి గొప్పతనాన్ని గురించి వివరించారు విద్యా బుధులు నేర్పించడంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర అమూ ల్యమైనదని నేటి సమాజానికి ఉత్తమ పౌరులను అందించడంలో వారి పాత్ర ఎనలేనిదని మహిళలను గౌరవించడం మన బాధ్యతని అన్నారు. విద్యార్థులు ఆటపా టలతో ఉపన్యాసాలతో అలరించారు. మహిళా ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ సత్యనా రాయణ శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యా యురాలు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు, స్వతంత్ర సమరయోధులకు పింఛన్ ఇవ్వాలి



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 08 (నినాదం న్యూస్):** ఉద్యమకారులకు, స్వతంత్ర సమరయోధులకు పింఛన్లు ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ఉద్యమ నాయకుడు తెలంగాణ కొమురయ్య కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి పూల బొకే తో స్వాగతం పలికి, ఉద్యమకారుల తొమ్మిది డిమాండు లు తో మెమొరండము ను వినతి పత్రం ను ఇచ్చి నెరవేర్చాలని ముఖ్యమంత్రిని కోరినారు. ఇంతకుముం దు మేడారం సమ్మక్క సారక్క దేవత సాక్షిగా ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు పాదయాత్రలో ఉద్యమ కారులము పాల్గొని ఉద్యమకారులందరిని, ఐక్య చేసి ఉద్యమకారుల డిమాండ్ లను అన్ని జిల్లాలో, అన్ని నియోజకవర్గాలులో అన్ని రాజకీయ పార్టీ లకు, మెమొరండాము డిమాండ్ల వినతి పత్రాలు ఇచ్చినాము, ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినాడు, అందుకు రేవంత్ రెడ్డికి ఉద్యమకారుల తొమ్మిది డిమాం డ్లను నెరవేర్చాలని కోరినాము, తెలంగాణ 60 సంవత్సరాల పోరాటం మా గద్దర్ అన్న పోరాట అమరుల సాక్షిగా ఉద్యమకారులను ఆదుకోవాలని కోరుచున్నాం. ఈ కార్యక్ర మంలో దోనూటి కృష్ణ లత, గొల్లపల్లి నాగరాజు, రంజిత్, గొర్రె కుమార్, రౌతు శ్రీను, మేడిగే సతీష్, యాకేందర్ గౌడ్, సంజీవ్, సోమయ్య, చంద్రన్న, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు పంపిణీ



**డోర్నకల్ మార్చ్ 08(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సి పాలి టీ కేంద్రంలోని శివాల యంలో మహాశివరాత్రి పండగ పర్వదిన సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. మహాశివరాత్రి రోజున ఉపవాసం ఉంటూ శివుని భక్తిశ్రద్ధలతో కోల్చుకుంటే అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గర్రెపల్లి వెంకన్న, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మంజుల దేవి, సెక్రెటరీ వుల్లి విజయ్ కుమార్ సునీతా, ట్రెజరర్ వంగవీటి కిరణ్ జ్యోతి, బోనగిరి సురేష్, ఉల్లి శ్రీనివాస్, వంగవీటి భద్రయ్య, దారం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ మహిళా కార్మికులు పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో రాణించాలి



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 08 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొ రేషన్ పరిధిలోని వరంగల్ మహానగర పారిశుద్ధ మహిళ కార్మికురాళ్ళు తమ విధులను నిర్వహిం చుకుంటూనే పురుషులకు సమాంత రంగా అన్ని రంగాలలో రాణించడానికి ప్రయత్నించాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. 40 వ డివిజన్ లోని కరీమాబాద్ వాటర్ ట్యాంక్ లో ఉన్న వార్డు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి కేకును కట్ చేసినారు. డివిజన్ లో పారిశుద్ధ కార్మికురాలు ఐలమ్మ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నందులకు కార్పొరేటర్ మరుపల్ల రవి శాలువ కప్పి ఘనంగా ఆమెను అభినందించారు. మహిళలందరూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, మహిళలకు ఎటువంటి ఇబ్బంది కరమైన సమస్యలు ఎదురైతే ఆత్మ ధైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలను ఉపయోగించుకోవాల న్నారు. కార్యక్రమంలో జవాన్ సతీష్, ప్రశాంత్, పారిశుద్ధ మహిళ కార్మికులు పాల్గొన్నారు.

## అక్క, చెల్లెలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 08 (నినాదం న్యూస్):** మహిళా సాధికా రత కోసం పోరాడుతున్న సందర్భంలో మహిళలు నాయకత్వ లక్షణాలను పుని కి పుచ్చుకొని సోనియాగాంధీ నాయకత్వంలో 50శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పొంది ప్రజాప్రతినిధులుగా ప్రజాస్వామ్యంలో సేవలు అంది స్తున్న ఇటువంటి సందర్భంలో మరింత మహిళా సాధికారత రావడం అనేక రకాలుగా ఎదిగి ప్రపంచంలో నేను సైతం అనే విధంగా ఎదుగుతున్నటువంటి మహిళలందరికి ఈ మహిళా దినోత్సవం మరింత ప్రేరేపితంగా స్ఫూర్తిదాయకంగా ఉండాలని వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా మహేశ్వరుడు దీవించాలి..

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .
- పానగల్ పచ్చల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



**నల్గొండ బ్యూరో,మార్చి 8(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా మహేశ్వరుడు దీవించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రి నల్గొండ జిల్లా ప్రజలకు,రాష్ట్రప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం అయన నల్గొండ పట్టణంలోని పానగల్ పచ్చల సోమేశ్వరాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.పూజలు నిర్వహించేందుకు వచ్చిన రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆలయ చైర్మన్, ప్రధాన అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు.మంత్రి ఆలయంలో అభిషేకంతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనం అందజేశారు. మంత్రి మాట్లాడుతూ,భారతదేశంలోనే ఆధ్యాత్మికపరంగా, ఆర్కియాలజీ పరంగా ప్రత్యేకమైన దేవాలయాలు నల్గొండలోని పచ్చల సోమేశ్వరాలయం,చాయా సోమేశ్వరాలయాలు విలసిల్లుతున్నాయన్నారు. ఛాయా సోమేశ్వరాలయాన్ని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ఆర్కేయాలజీ నిపుణులు వచ్చి పరిశీలించారన్నారు.

ఇంతటి మహత్యం కలిగిన ఈ ఆలయాలలో పూజలు జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు.వచ్చే సంవత్సరం శివరాత్రి నాటికి ఈ ఆలయాలన్ని మరింత అభివృద్ధి చేస్తామని,శివరాత్రి పర్వదినం రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సైతం రావడం చాలా సంతోషమని తెలిపారు.సమాజంలోని మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి అభివృద్ధి చెందాలని,తమది మహిళల సంక్షేమం కోరే ప్రభుత్వమని, ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించామని, మహిళలు ఉచిత బస్సులో ప్రయాణించి ఆలయాలను సందర్శిం చుకోవడం చాలా సంతోషం కలిగిస్తున్నదని అన్నారు.ఇప్పటికే మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు.త్వరలోనే భద్రాద్రి రామయ్య పాదాల దగ్గర మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబోతున్నామని,ప్రతి మహిళకు ,మహిళా సంఘాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

మంత్రితోపాటు, మున్సిపల్ చైర్మన్ శ్రీ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆలయ చైర్మన్ సూర మహేష్, స్థానిక కౌన్సిలర్ ఆలకుంట్ల రాజేశ్వరి మోహన్ బాబు,పలువురు కౌన్సిలర్లు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## స్వామి వారి సన్నిధిలో
# ప్రముఖుల పూజలు





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 8(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాల జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి సన్నిధానంలో మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా విఐపిల తాకిడి ఎక్కువగానే ఉందని చెప్పవచ్చు శుక్రవారం ఉదయం నుండి భక్తులు రద్దీతో ఆలయం కిటికీలాడింది స్వామివారికి అభిషేకాలు సర్వదర్శనాలు చేసుకునే భక్తులకు ఆలయ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారని చెప్పవచ్చు

**పర్వదినాన విఐపిలా తాకిడి**

శివరాత్రి సందర్భంగా సామాన్య భక్తులతో పాటు వీఐపీల తాకిడి కూడా ఎక్కువగానే ఉందని చెప్పాలి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలతోపాటు చిత్రపటం అందజేశారు.

**గడ్డం బ్రదర్స్ పూజలు**

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారి ఆలయంలో చెన్నూర్ మరియు బెల్లంపల్లి ఎమ్మెల్యేలు అయినటువంటి గడ్డం బ్రదర్స్ వివేక్ వెంకటస్వామి వినోద్ వెంకటస్వామి కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆలయంలో అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు చేశారు.వారివెంట పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న వంశీకృష్ణ ఉన్నారు

**సిరోంచ తాలూకా డి.ఎస్.పి**

పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సిరోంచ తాలూకా డిఎస్పి శుక్రవారం ముక్తీశ్వర స్వామివారి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేక కార్యక్రమాలు నిర్వహిం చారు. అమ్మవారి ఆలయంలో అర్చకులు వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలతోపాటు చిత్రపటం అందజేశారు.

## శివాలయంలో మున్సిపల్ చైర్మన్
# దంపతుల ప్రత్యేక పూజలు



**మిర్యాలగూడ మార్చి 8 (నినాదం న్యూస్)**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని మెయిన్ బజార్ లో గల శివాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ నాగలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

# ఘనంగా శివరాత్రి వేడుకలు..



**కోదాడ,మార్చి 8(నినాదం న్యూస్):** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణా శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప దేవాలయంలో శివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొలువై వున్న శ్రీ వాయులింగేశ్వర స్వామి వారికీ తెల్లవారుజామునుండి భక్తులు స్వయంగా పూజలు అభిషేకలతో ఆలయ ప్రాంగణంలో భక్తి భావం వెల్లి విరిసింది. పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు, దేగకొండయ్య, వెంపటి వెంకటేశ్వర్ రావు, ఈదుల కృష్ణయ్య, ముత్తినేని కోటేశ్వర్ రావు,సంగబోయిన అంతయ్య, కక్కిరేణి ప్రభాకర్, ఈదుల యాదగిరి, గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్, వై.కుమార్, వై. రవి, కే, రామకృష్ణ పాల్గొన్నారు..

# మహాశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు..

**కోదాడ,మార్చి 8(నినాదం న్యూస్):** మహాశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలు కలిగి ఉండాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. శుక్రవారం మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని అనంతగిరి గ్రామంలోని శివాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో.... గ్రామ తాజా మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గింజుపల్లి రమేష్, జర్నలిస్ట్ కొలిచలం శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.



# రైల్వే లైన్ రద్దు చేయించి రైతుల భూములను కాపాడండి

- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని కోరిన రైతులు
- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



**కోదాడ,మార్చి 8 (నినాదం న్యూస్):** పాపటపల్లి - జాన్ పహాడ్ రైల్వే లైను రద్దుచేసి దానికి బదులుగా మోటమర్రి నుండి జాన్ పహాడ్ (విష్ణుపురం (మిర్యాలగూడ) వరకు ఉన్న పాత ట్రాక్ ను వినియోగించుకోవాలని ఆమేరకు చర్యలు తీసుకునేలా రైల్వే శాఖకు తెలియజేయాలని కోరుతూ పలు గ్రామాల రైతులు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కోదాడ మండలం గుడిబండలో కార్యక్రమానికి హాజరైన క్రమంలో రైతులు ఈమేరకు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. రైతులు మాట్లాడుతూ...సర్వే కోసం అనంతగిరి, కోదాడ మండలాలలో మొగలాయికోట, శాంతి నగర్, గోండ్రియాల, తమ్మర, కోదాడవరం, శ్రీరంగాపురం, గుడిబండ, కాపుగల్లు, అడ్డూరు, తాగర్రాయి, యర్రారం, రామలక్ష్మీపురం, భీక్యా తండా గ్రామాల గుండా పోవుచున్న రైల్వే లైను కొరకు రైల్వే డిపార్టుమెంటు వారు సర్వే చేయుచున్నారని, సాయిల్ టెస్టింగ్, బోర్లు డ్రిగ్గింగ్ చేయుచున్నారు. దీని వలన ఎన్నో ఏండ్లుగా మా తాత, ముత్తాతల కాలం నుండి నివాసం ఉంటున్న సన్నకారు రైతులు, పేద ఎస్సి., ఎస్టి., బిసి. మైనార్టీ కులాలకు చెందిన పేద రైతులమైన మాయొక్క పొలాల నుండి రైల్వే లైను పోవుట వలన, వారసత్వంగా వస్తున్న భూములు కోల్పోవాల్సి వస్తుందని, మాకు వ్యవసాయ తప్ప మరే జీవనాధరము లేదని, ఈగ్రామాల్లో వున్న రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కోదాడ మునిసిపాలిటీ పరిధిలో యున్న తమ్మరబండపాలెం, అల్వాల పురం, శ్రీరంగాపురం గ్రామాలకు చెందిన మా విలువైన భూములను కోల్పోతున్నామని ,దీనికి బదులుగా ఖమ్మం జిల్లా బోనకల్లు, మోటమర్రి, జగ్గయ్యపేట, దొండపాడు, మేళ్ళచెర్వు, జాన్పహాడ్ వరకు రైల్వే లైను వున్నది. దీనిపైన గూడ్సు, రైలు రవాణా జరుగుతున్నది. ఇదే ట్రాకును డబుల్ లైన్ (డబ్లింగ్) ఏర్పాటు చేయనున్నట్లుగా కేంద్ర ప్రభుత్వంబడ్జెట్ కేటాయించారు. మోటమర్రి-బోనకల్లు మధ్య పెద్ద జంక్షన్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించి ఉన్నారు.

కావున పాపటపల్లి-జాన్పహాడ్ రైల్వే లైనును రద్దుపరిచే విధంగా తమరు జోక్యం చేసుకొని పై అధికారులతో చర్చించి, దానికి బదులుగా ప్రస్తుతం వున్న బోనకల్ - మోటమర్రి - జాన్పహాడ్ వున్నటువంటి రైల్వే లైను అవకాశం ఉన్నందున దానిని ఉపయోగించుకొనునట్లుగా తమరు చొరవ తీసుకొని, మా యొక్క సన్నకారు, బడుగు, పేద రైతులకు న్యాయం చేయవలసినదిగా కోరారు. ఇదే విషయం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి దృష్టికి సైతం తీసుకువెళ్లాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమస్యను తప్పనిసరిగా ప్రభుత్వం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

# నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ, మార్చి 8(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం సమీపంలో నూతనంగా దేవంశస్మిత హైడ్రో డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.ఈవాటర్ ప్లాంట్‌ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆమె కోరారు. అనంతరం నిర్వాహకులకు విలాస కవి రామరాజు, సందేశీ శ్రీనివాస రాజు-శ్రావణి, సరికొండ కిరణ్ రాజు-హిమబిందు, సరికొండ శ్రీనివాసరాజు, సరికొండ శ్రీనివాసరాజు,విలాసకవి నరసరాజు , విలాస కవి రమేష్ రాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల,వైద్యులు సుబ్బారావు, టిపిసిసి డెలిగేట్ చిత్తకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# కురవి వీరభద్ర స్వామిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు





**డోర్నకల్ మార్చ్ 8(నినాదం న్యూస్ ):** మహబూబాద్ జిల్లా కురవి మండలం,కురవిలో మహాశివరాత్రి సందర్భంగా కురవి వీరభద్ర స్వామి వారిని మానుకోట ఎంపీ మాలోత్ కవిత,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు,మహుబూబాద్ జడ్పీ చైర్పర్సన్ బిందు,కురవి జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి,ప్రజా ప్రతినిధులు దర్శించుకున్నారు. భక్తులతో కురవి వీరభద్ర స్వామి ఆలయం కిటకిటలాడింది. ఆలయ ఈవో సత్యనారాయణ ప్రజా ప్రతిని ధులకు దగ్గరుండి దర్శనం చేపించారు. పురోహితులు ఆశీర్వా దాలు అందజేశారు.మహిళా దినోత్సవ వేడుకలు భాగంగా కురివి వీరభద్ర స్వామి వారి సన్నిధిలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ కేక్‌కట్ చేసి ఎస్ఐ రమాదేవికి కేక్ తినిపిం చారు.మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌కు కేక్ తినిపించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# పారిశుద్ధ కార్మికులకు ఘన సన్మానం చేసిన సోమ

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 8 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 42 వ డివిజన్ రంగసాయి పేటలో మహాశివరాత్రి పర్వదినం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42 వ డివిజన్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు సోమ లక్ష్మి ఆధ్వర్యంలో మహతి ఫౌండేషన్ చైర్మన్ రాసమళ్ళ రమేష్ (మహతి రమేష్ ), ఎగ్జిక్యూటివ్ సభ్యులు సోమ లక్ష్మి వారి సహకారం తో వరంగల్ మహా నగర పాలక సంస్థ పారిశుధ్య మహిళా కార్మికులకు వారు చేసే సేవలకుగాను వారికి ఘనంగా శాలువాలు కప్పి, పండ్లు పంపిణి చేశారు. సోమ లక్ష్మి మాట్లాడుతూ పరిశుధ్య కార్మికులు తమ ప్రాణాలు సైతం లెక్క చెయ్యక విధులు నిర్వహించడం జరుగుతుందని, వాళ్ళసేవలను గుర్తించి వారికి మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానం చేశామని, వారి సేవలు ఎనలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమం లో 42 డివిజన్ చాగంటి నాగార్జున ( రెబెల్ ), అనిత, పారిజాతం, నీలమ్మ, సౌందర్య, స్వరూప, అరుణ, అనూష, రజిత, మసేరత్, అమూల్య, శ్యామల, అనిత, సరస్వతి, నవ్య, రాధ, యాకుబి, అవేరిన్, సోనవ్, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.



# అధైర్య పడొద్దు అండగా నేనుంటా..

## మాజీ ఎమ్మెల్యే చల్లా



**పరకాల మార్చి 8 (నినాదం న్యూస్) :**మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వారిని ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఘన సన్మానం చేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు పరకాల నియోజకవర్గ ప్రజలకు మహిళా సోదరులకు మహా శివరాత్రి మరియు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు..అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బి.ఆర్.యస్.నాయకులను ఇబ్బంది గురిచేస్తూ,పార్టీలు మారాలని ప్రబోలకు గురిచేస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ వారు ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని,కానీ అది పక్కన పెట్టి పార్టీ ఫిరాయింపుల మీద దృష్టి సారించారని,ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ మీద ఇప్పటికే వ్యతిరేకత మొదలైందని అన్నారు. బిఆర్‌యస్.కార్యకర్తలు ఎవరు అధైర్య పడకూడదని ప్రతి కార్యకర్తను ఏ కష్టం కలిగిన అండగా ఉంటామని అన్నారు.బి.ఆర్.యస్. పార్టీ నుండి వెళ్లిన వారితో ఎలాంటి నష్టంలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగంకు ఇంకా రైతుబంధు ఇవ్వని దుస్థితి ఏర్పడిందని, బిఆర్‌యస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా ఉండేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్.పార్టీ పట్టణ అధ్యక్షులు మడికొండ శ్రీను పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా మహిళా దినోత్సవం



**మిర్యాలగూడ మార్చి 8 (నినాదం న్యూస్):** మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో లయన్స్ క్లబ్ మీల్స్ ఆన్ వీల్స్ చైర్మన్, లయన్స్ క్లబ్ డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ మాశెట్టి శ్రీనివాస్( డైమండ్) ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ డైమండ్ వనిత సెక్రటరీ మాశెట్టి గీత జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మిర్యాలగూడ విద్యా కమిటీ చైర్మన్ సామ సంతోషి, వాసవి జస్టిస్ అడ్వకేట్స్ క్లబ్ ప్రెసిడెంట్ పారేపల్లి మాధవి, ఎస్ వి మోడల్ హై స్కూల్ డైరెక్టర్ ఓరుగంటి విశాలాక్షి లను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలను పంపించేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మిర్యాలగూడ సెక్రటరీ ఎనగండ్ల లింగయ్య, లయన్స్ లీడర్స్ బి ఎం నాయుడు, సామ శ్రీనివాస్, గట్టు వెంకటేశ్వర్లు, ఓరుగంటి శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు స్కూటీలు : ఎమ్మెల్సీ పోచంపల్లి



**పరకాల మార్చి 8 (నినాదం న్యూస్) :** నడికుడ మండలం వరికోలు గ్రామం ముద్దుబిడ్డ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి .స్వగ్రామంలో పర్యటించారు. స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శివాజీ విగ్రహానికి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామ అభివృద్ధిపై జరిగిపోయిన ఎన్నికలపై మళ్లీ జరిగే ఎన్నికలపై తోటి సహోదరులతో ముఖ్య నాయకులతో చర్చించారు. అనంతరం గ్రామంలోని దివ్యాంగులకు పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నలుగురికి స్కూటీలు బహుకరణ చేయడం జరిగింది. అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులకు మనోధైర్యాన్ని నింపారు. అండగా మీకు నేనుంటానని ఎవరు అధైర్య పడకూడదని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల మాజీ కార్పొరేషన్ చైర్మన్ వాస్ దేవారెడ్డి నడి కూడ మండల వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి. నాయకులు పోశాల అశోక్, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి: బత్తుల మాధవి



**మిర్యాలగూడ డివిజన్ మార్చి8( నినాదం న్యూస్):** మిర్యాలగూడ పట్టణంలోని జనయేత్రీ ఫౌండేషన్. ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) సతీమణి బత్తుల మాధవి హాజరైనారు.వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలకు సన్మానం చేశారు.ఆమె మాట్లాడుతూ మహిళ లు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.మన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గెలుపులో మహిళల భాగస్వామ్యం కీలకం, మాకు అండగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రతీ ఆడపడుచుకి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మునీర్, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే





**కేసముద్రం మార్చి 8 (నినాదం న్యూస్):** మహా శివరాత్రి సందర్భంగా మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కేసముద్రం మండల కేంద్రంలోని దన్నసరి గ్రామ సమీపంలోని గుట్టపై వెలసిన శ్రీమల్లికార్జున స్వామివారిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి దర్శించుకున్నారు.మానుకోట ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని పూజించారు. అనంతరం కాట్రపల్లిలోని పురాతన కాలంలో వెలిసిన శివలింగం ప్రతిరుపని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు రావుల మురళి, జిల్లా ఉపాధ్యక్షుడు అంబాటి మహేందర్ రెడ్డి బండారి దయాకర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారి వెంకన్న,డిసిసి ప్రెసిడెంట్ దసురు నాయక్ , మాజీ ఎంపీపీ కదిరే రాధిక సురేందర్, మాజీ స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీను, కాంగ్రెస్ యువ నాయకులు తరాల వీరేష్ యాదవ్, చిదరాల వసంతరావు, దన్నసరి మాజీ ఉపసర్పంచ్ చిన్న వెంకన్న,తరాల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు

## కోటేశ్వరాలయంలో మాజీ మార్కెట్
# చైర్మన్ నారాయణరావు పూజలు



**కేసముద్రం మార్చి 8 (నినాదం న్యూస్):**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు శుక్రవారం కేసముద్రం మండలంలోని ప్రతిష్టాత్మకమైన కాకతీయుల కాలంలో నిర్మిం చిన శివ కోటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసముద్రం ప్రాంత ప్రజలు, రైతులు సుఖశాంతులతో జీవించాలని పరమశివున్ని వేడుకున్నట్లు నారాయణరావు తెలిపారు. ఆలయ నిర్వహణ కమిటీ నారాయణరావుకు మేమొంటో అందించి శాలువాతో సత్కరించారు.

## ఇనుములకు మంత్రి అభినందనలు



**మంథని మార్చి 8 (నినాదం న్యూస్):** హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సచివాలయంలో గత నాలుగు రోజుల కింద బహుజన సాహిత్య అకాడమీ వారు ఇచ్చిన జాతీయ సేవారత్న అవార్డు గురువారం రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు లో అడ్వకేట్ ప్రాక్టీస్ కొరకు బార్ కౌన్సిల్ ఎన్ రోల్ ప్రతిజ్ఞ చేసి ఇచ్చిన ధృవీకరణ పత్రం పొందిన సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి మంథని మీడియా కన్వీనర్ ఇనుముల సతీష్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అభినందించారు. ఈ సందర్భంగా సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఇనుములకు శుభాకాంక్షలు తెలిపారు.

## కళాకారుడు బొల్లివంశీ శివరాత్రి ప్రత్యేకత




**మంచిర్యాల ప్రతినిధి మార్చి 8 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం టేకులబస్తీకి చెందిన బొల్లి వంశీ అనే సింగరేణి కార్మికుడు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదియోగి శివుడి విగ్రహ ప్రతిమను తన పెయింటింగ్ ద్వారా చిత్రీకరించి అందర్నీ మంత్ర ముగ్ధులను చేశారు.శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీలో గల బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ముందు భాగంలో హిందు ఉత్సవ సమితి బెల్లంపల్లి శాఖ పక్షాన ఏర్పాటు చేసిన విగ్రహ నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.స్వతహాగా కళాకారుడైన వంశీ ఎన్నో చిత్రాలను చిత్రీకరించినప్పటికీ శివరాత్రి పర్వదినాన ఆ మహాశివుని చిత్రపటాన్ని చిత్రించడం ఆలయానికి వచ్చిన భక్తులను ఎంతో అలరించింది.అతని కుంచెనుండి జాలువారిన చిత్రీకరణ అమోఘం అని,ఆ మహాదేవుడిని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తమ ఎదుటే ఉన్నవిధంగా చూపించినట్లు చిత్రీకరించడం అభినందనీయమని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## భిక్షేశ్వరాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు



**మంథని మార్చి 8 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ బిక్షేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని గురువారం రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మహావాది విజయకుమార్, మహవాది శివ, శ్రీరంభట్ల శ్రీనివాస్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రవేశించిన శ్రీధర్ బాబు మొదట విగ్నేశ్వరున్ని దర్శించుకున్న అనంతరం లింగ రూపంగా ఉన్న దక్షిణామూర్తిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ విక్షేశ్వర స్వామికి వేద పండితులు కాచే లింగన్న, ఆలయ పూజారి పల్లి సంజీవ్ లు స్వామివారికి శ్రీధర్ బాబుతో అభిషేకం చేయించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, ఐలి ప్రసాద్, శ్రీరంభట్ల శ్రీనివాస్, పెంటరి రాజు, పెండ్రి సురేష్ రెడ్డి, పెరవేణి లింగయ్య యాదవ్, శశి భూషణ్ కాచే, చొప్పకట్ల హనుమంతరావు, లైసెట్టి రాజు, మహిళా నాయకురాళ్ళు పెండ్రి రమాదేవి, శ్రీరంభట్ల సంతోషి, మారుపాక నిహారిక, ఆయేషా బేగం తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 08 నినాదం న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మహిళ దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య మహిళ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని డీ.ఎల్.పీ.ఓ అటుకాపురం.శంకర్, ఎంపీటీసీ ధర్మల రాజసంపాత్,తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, భోగే లింగయ్య,సెక్రటరీ ఎం.ఏ.కరీమా బేగం,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ



**మంథని మార్చి 8( నినాదం న్యూస్):** మహాశివరాత్రి పురస్కరించుకొని మంథనిలో గోదావరి స్నానానికి విచ్చేస్తున్నటువంటి భక్తులకు మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శ్రీరామ్ బట్ల సంతోషిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంథని శాసనసభ్యులు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని పరమశివుని ఆశీస్సుల తో యావత్ ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే రోజులలో ఉపాధి కల్పన హక్కులు కల్పించడంలో సాధికారతను ముందంజలో ఉంచడానికి యోచనలో ఉన్నట్టు వారూ తెలిపారు .మంథని పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శివాలయాలను దర్శించుకున్న ప్రముఖులు

### -పోలీసుల పతిష్ట బందోబస్తు!



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి (నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్నగర్ మండలం ఇస్గాం లోని శివాలయం అదేవిధంగా వాంకిడి మండల కేంద్రంలోని శివాలయంలో జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ శుక్రవారంరోజున ఉదయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రధాన ఆలయాల వద్ద పతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆలయాల వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించి సమీక్షించి ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పోలీసుల అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయాల వద్దకు దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ బందోబస్తు పతిష్టంగా ఏర్పాటు చేశామని అన్నారు. శివాలయాల వద్ద జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీని ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య కాగజ్నగర్ సిఐ నాగరాజు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఇస్గం మల్లన్న దర్శించుకున్న ఎమ్మెల్సీ దండే విఠల్ మహా శివరాత్రి సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎం.ఎల్ .సి .దండే విఠల్ ఇస్గామ్ గ్రామంలోని శివాలయం ను శుక్రవారం రోజున దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దండే విఠల్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కాసిపేట గనిపై ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 8 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కాసిపేట గనిపై గుర్తింపు కార్మిక సంఘం,యాజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బన్న లక్ష్మణ్ దాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాసిపేట గని మేనేజర్ అల్లావుద్దీన్,ఏఐటియూసి బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్ లు హాజరై పలువురు మహిళ ఉద్యోగులను శాలువాలతో సన్మానించారు. ముందుగా కేక్ కట్ చేసి దినోత్సవ వేడుకలు ఆనందంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతు మహిళలు ముందు ఉండడం వల్లనే సమాజం నిర్మితమవుతుందని,ఎవరికి తక్కువ కాకుండా అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు.నింగి నేలను కూడా ఏలుతున్నారని అన్నారు.ఇల్లాలు అన్ని విభాగాలలో ముందుకు వెలితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.దాగం మల్లేష్ మాట్లాడుతు మహిళలు తలుచుకుంటే కానిది ఏదిలేదని,ప్రపంచాన్ని శాసించిన వారిలో మహిళల భాగస్వామ్యం ఎక్కువని అన్నారు.మహిళల హక్కుల కోసం హిందు కోడ్ బిల్లు పెడితే బిల్లు ఆమోదం పొందకుండా చేయడంతో బాబాసాహెబ్ అంబేద్కర్ తన పదవిని త్యాగం చేశారని,మహిళల హక్కుల కోసం కృషి చేశారని అన్నారు.రక్షణ అధికారి సునీల్ కుమార్ మాట్లాడుతు మహిళలు ముందుంటే సామాజికంగా,ఆర్థికంగా ముందుంటారని అన్నారు.మీనుగు లక్ష్మి నారాయణ మాట్లాడుతు అన్ని రంగాల్లోను మహిళలు ముందుండి దేశాన్ని బలపర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర కో కన్వీనర్ బన్న లక్ష్మణ్ దాస్,ఇంజనీర్ గుగ్లోత్ బాబు,సంక్షేమ అధికారి జీషాన్,సర్వేయర్ ఖాన్,పిఒఎ జనార్ధన్ రెడ్డి,నాగేశ్వరరావు,ఓవర్ మేన్ మురళి,తన్వీర్,శ్రీదర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు



**వెల్గటూర్,మార్చి08(నినాదం న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శైవ క్షేత్రాలు శివనామస్మరణతో హోరెత్తాయి.ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయానికి వేకువజాము నుండి భక్తులు పోటెత్తారు.పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి కోటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి క్యూలైన్లలో వేచి ఉన్నారు. భక్తుల సౌకర్యార్థం అధికారులు,ఆలయ కమిటీ నిర్వహకులు తగు ఏర్పాటు చేసినప్పటికీ భక్తులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.కోటిలింగాల కోటేశ్వర స్వామిని ధర్మపురి శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించారు.ఆయనకు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి జ్ఞాపికను అందజేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని అధికారులను లక్ష్మణ్ కుమార్ ఆదేశించారు.ఆలయంలో సాయంత్రం భక్తులు ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు.శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా కోటేశ్వర స్వామి ఆలయంను సుమారు 40000 మంది భక్తులు దర్శించుకున్నట్లు అంచనా.

**ట్రాఫిక్ తో భక్తుల ఇబ్బందులు**

భక్తులు అధిక సంఖ్యలో రావడంతో కోటిలింగాల రహదారి ట్రాఫిక్ తో నిండిపోయింది.పార్కింగ్కు నిర్దేశించిన స్థలంలో కాకుండా రోడ్లపైనే భక్తులు తమ వాహనాలు ఇష్టా రీతిగా నిలపడంతో.. వచ్చే,పోయే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.గంటల తరబడి ప్రయాణికులు రోడ్లపైనే వేచి ఉండాల్సి వచ్చింది.ట్రాఫిక్ సమస్య అధికమవడంతో పలువురు భక్తులు పొలాలు,చేన్ల గట్టుల వెంబడి ఆలయానికి వెళ్లే ప్రయత్నం చేశారు.ట్రాఫిక్ సమస్యతో గంటల తరబడి రోడ్లపైనే చిక్కుకుపోవడంతో అధికారుల తీరుపై పలువురు భక్తులు అసహనం వ్యక్తం చేశారు.పోలీస్ సిబ్బంది,పలువురు కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిదులు,యువత శ్రమించి సుమారు రెండు గంటల తర్వాత ట్రాఫిక్ ని పునరుద్ధరించారు.కోటేశ్వర స్వామిని శుక్రవారం మధ్యాహ్నం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీసమేతంగా సందర్శించారు.మండలంలోని అన్ని ఆలయాల్లో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించమని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఇరుకుల్ల గ్రామంలో పథకం ప్రకారం కేటిఆర్ డ్రామా



**కరీంనగర్, మార్చి 8(నినాదం న్యూస్ ):** పథకం ప్రకారం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసి రైతు సెల్ ఫోన్ లో విద్యుత్తు అధికారులు రాత్రి మాత్రమే త్రీ ఫేస్ కరెంట్ ఇస్తామని మెసేజ్ పెట్టిండ్రనీ చెప్పి చూపించలేక పోయిన ఎమ్మెల్యే కేటిఆర్ డ్రామాలు మానుకోవాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.అదే ఇరుకుల్ల గ్రామ రైతులు గత సంవత్సరం అకాల వర్షాలకు పంట నష్ట పోతే పంట నష్ట పరిహారం ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వని వీళ్ళు మొసలి కన్నీరు కార్చడం సిగ్గు చేటని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.రైతులకు కోతలు లేకుండా విద్యుత్తు సరఫరా ఇస్తున్నామని విద్యుత్తు అధికారులు స్పష్టంగా చెబుతున్నారని అన్నారు.నగరంలో ప్రతి సంవత్సరం లాగే వేసవిలో కొంత నీటి ఎద్దడి ఉందని దాన్ని కూడా పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మేయర్ సునీల్ రావు బాధ్యతా రహితంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో నీటి ఎద్దడి వచ్చిందని తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.గతంలో ఎన్నో సార్లు వీరి అసమర్థత పై ధర్నాలు చేస్తే స్పందించని వారు దయ్యాలు వేదాలు మాట్లాడినట్టు ఉందని ఎద్దేవా చేశారు. మానేర్ డ్యాం లోనీటి నిల్వ కొంత తక్కువ ఉన్నప్పటికీ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సయ్యద్ అఖిల్,షేక్ షెహెన్షా, మహమ్మద్ భారీ,కీర్తి కుమార్, మామిడి సత్యనారాయణరెడ్డి, అష్రాఫ్,బషీర్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయము సందర్శించిన ఎంపి



**కరీంనగర్, మార్చి 8(నినాదం న్యూస్ ):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం రోజున కరీంనగర్ బైపాస్ లోని,రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయము సందర్శించిన,కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ అమ్మవారికి మొక్కులు చెల్లించి దేవాలయం పరిసరాలను పరిశీలించి దేవాలయం అభివృద్ధి కొరకు ప్రస్తుతం 10 లక్షలు తదుపరి అభివృద్ధి కార్యక్రమాల కొరకు మరో 30 లక్షలు ఇస్తానని ప్రకటించారు. కరీంనగర్ పట్టణంలో ఉన్న అతి పురాతనమైన దేవాలయం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ఈ దేవాలయంకు పట్టణంతో సహా వివిధ ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు అమ్మవారి ఆశీస్సులతో ఇక్కడికి వస్తుంటారు. అయితే ఈ దేవాలయం అనుకోని ఉన్న డంప్ యార్డ్ లోని వ్యర్థ పదార్థాల వలన విషవాయువులు వెలవడం వల్ల, దుర్గంధమైన దుర్వాసనతో వెలువడు గాలులతో ఇక్కడి పరిసరాలు కలుషితం అవుతూ భక్తులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఇక్కడ అప్పుడప్పుడు వనభోజనాలు జరుగుతుంటాయి. ఆ విష వాయువు గాలుల వలన భక్తులకు అసౌకర్యం కలగడం జరుగుతుందని కాబట్టి రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం పక్కన ఉన్న దంపు యార్డును వెంటనే తొలగించాలని కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటానని, హామీ ఇచ్చారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కి,గౌడ కుల బంధువులందరు సన్మానం చేసి అమ్మ వారి ప్రతిమ ను బహుకరించడం జరిగింది.

## శాలపల్లి ఇందిరా నగర్ లో గంగిరెద్దుల భవనానికి భూమి పూజ

**జమ్మికుంట, మార్చి 8 (నినాదం న్యూస్):** హుజురాబాద్ మండలం శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలో మొట్టమొదటి సంచార జాతి అయిన గంగిరెద్దుల కులస్తుల కొరకు 10 లక్షల రూపాయల నిధులతో కమిటీ హాల్ నిర్మించడం జరుగుతుందని ఇందిరానగర్ మాజీ కోడిగూటి శారద ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 10 లక్షల రూపాయల నిధులతో మొట్టమొదటిసారిగా ఒక సంచార జాతి గంగిరెద్దుల కులానికి కమ్యూనిటీ హాల్ నిర్మించడం తెలంగాణలోనే మొట్టమొదటిగా చెప్పుకోవచ్చని వారు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ శుభకార్యానికి శ్రీకారం చుట్టడం జరిగిందని త్వరలోనే ఈ కమిటీ హాల్ పూర్తవుతుందని శారదా ప్రవీణ్ తెలిపారు. గంగిరెద్దుల కుల బాంధవుల కొరకు నిర్మిస్తున్న ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషిచేసిన మాజీ సర్పంచ్ కోడిగూ టి శారద ప్రవీణ్ దంపతులకు గంగిరెద్దుల కుల బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం

### - రెండు బైకులు డీ,పలువురికి గాయాలు



**వెల్గటూర్,మార్చి09(నినాదం న్యూస్):** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సంతోషంగా ఆలయానికి వెళ్ళి వస్తుండగా రోడ్డు ప్రమాదం ఇరు కుటుంబాల్లో వేదన మిగిల్చింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొనడంతో పలువురికి గాయాలయ్యాయి.ఈ సంఘటనలో పెగడపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కొత్తూరు లచ్చయ్య(56), మండలంలోని పైడిపల్లి గ్రామానికి చెందిన కూన పద్మ(40) లకు తీవ్ర గాయాలయ్యాయి.గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించి,క్షత గాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు.పండుగ పర్వదినాన ప్రమాదం చోటు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.

## సీతారామ ఆంజనేయస్వామి సహిత సాయిబాబా దేవస్థానం కొత్తపల్లి



**కరీంనగర్, మార్చి 8(నినాదం న్యూస్ ):** శుక్రవారం రోజున మహా శివరాత్రి సందర్భంగా ఉదయం 10-00 గం ల నుండి మ 1-00 గం వరకు ఏకాదశ రుద్రాభిషేకం 11 పర్యాయములు నిర్వహించబడు నని, .మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు తెలిపారు శుక్రవారం కార్యక్రమాలు సాయంత్రం 6-00 లకు మట్టి పార్థివ శివలింగములకు అభిషేకములు, శివలింగ దర్శనము, భజన రాత్రి 12-00 గం లకు లింగోద్భవ కాలంలో శివుని దర్శనం.2:35. ఆలయ పూజారి వసాల మర్రి నాగరాజు శేర్మా, సహాయ అర్చకులు వినీత్ శేర్మా, సురేష్ శేర్మా, అధ్వర్యంలో ఇట్టి పూజా కార్యక్రమం నిర్వఇంచబడినవి కొత్తపల్లి మున్సిపల్ ఛైర్మెన్ రుద్ర రాజు చెప్పారు. కౌన్సిలరలు, గున్నలా విజయ రమేష్ దంపతులు శివ లింగమునకు అభిషేకం చేయటం జరిగింది..ఇట్టి మహా శివరాత్రి కార్యక్రమంలో వాసాల రమేష్ , వేముల చంద్ర శేకర్, సెట్టిపెల్లి ప్రభాకర్, ఏర్రం కనుకారెడ్డి, ఆలయ సభ్యులు, కూర జెనార్దన్ రెడ్డి, సామల శ్రీనివాస్, సిరిపురం కృష్ణం రాజు, కేశ అరవింద్, సుద్దాల అనిల్, సుంకె సత్యనారాయణ,పెంటి రాజు, బోగ లక్ష్మినారాయణ , వరాల కార్తిక్, అనసురి నరేష్, కట్ల మారుతి, అవినాష్ భక్తుల కు రోహిత్ రావు బట్టర్ మిల్క్ పంపిణీ చేయడం జరిగింది అభిషేక పూజా కరిక్రమలలో భక్తులు పాల్గొన్నారు.

## అక్రమార్కుల పాలిట యముడిల సిపి

### -అభిషేక్ మహంతి కమీషనర్ అఫ్ పోలీస్ కరీంనగర్

**కరీంనగర్, మార్చి 8(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా ప్రజలు , భూబాధితులు చేసుకున్న పుణ్యమో, ఏ దేవుడు పంపించిన దైవమో కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి ఐపిఎస్ రూపంలో దర్శనమిచ్చి అక్రమార్కుల భరతం పడుతున్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి తన విధులు పట్ల నీఖార్సుగా వ్యవహరిస్తుండంతో అక్రమార్కుల పాలిట యముడిల, కరీంనగర్ ప్రజల గుండెల్లో దేవుడిలా నిలిచిపోతున్నారు అని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు తాజాగా ప్రభుత్వ జీతం తీసుకుంటూ పనికిమాలిన పనులు చేస్తూ అవినీతి, అక్రమ సంపాదన్నే లక్ష్యంగా పనిచేసిన కొత్తపల్లి మాజీ ఎమ్మార్వో చిల్ల శ్రీనివాస్,ఆయన బినామీ లను నేడు కటాల కటాల్లోకి పంపండం అక్రమార్జనకు అలవాటు పడిన పలువురికి హెచ్చరిక లాంటిది మొత్తానికి కరీంనగర్ పోలీస్ బాస్ అభిషేక్ మహంతి ఐపీఎస్ ఆఫీసర్ లాంటి ఆఫీసర్ ను ముందు చూడలేదు భవిష్యత్తులో చూడలేము అన్నట్లుగా తన విధులను నిర్వహిస్తున్నారు. రియల్ హీరో పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి ఐపీఎస్ కి సెల్యూట్ సార్.అంటున్న కమీషనరేట్ ప్రజలు

## బి.ఆర్.పి.ఎస్.వై జిల్లా అధ్యక్షుడిగా పంజాల రేవంత్



**జమ్మికుంట, మార్చి 8 (నినాదం న్యూస్):**
బీసీ రాజకీయ పోరాట సమితి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా పంజాల రేవంత్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బంజారా రేవంత్ మాట్లాడుతూ బీసీలకు రాజకీయ అధికారం కోసం బీసీ నాయకత్వాన్ని పెంపొందించేందుకు నిరంతరం పనిచేస్తానని తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. అంతేకాకుండా బీసీల రాజకీయ వాటా 60 శాతం ఉందని అలాంటి బీసీలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని బీసీలు తలుచుకుంటే రాజ్యాధికారం చేపట్టడం పెద్ద కష్టం ఏం కాదని ఆయన అన్నారు. 60% పైగా ఉన్న బీసీలు రాబోయే రోజుల్లో తమ హక్కులను కాపాడుకోవడానికి ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇలాంటి సమయంలోనే బీసీలందరూ ఐకమత్యంతో ఏకమై మన న్యాయమైన వాటాను మనం దక్కించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్పిఎస్ నాయకులు చిలుకమర్రి శ్రీనివాస్ మహేష్ అజయ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక ఎస్ఐగా తోట తిరుపతి



**జమ్మికుంట,మార్చి 8 (నినాదం న్యూస్):**
వీణవంక ఎస్సైగా తోట తిరుపతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన బి వంశీకృష్ణ కరీంనగర్ సిపి కార్యాలయానికి అటాచ్ కాగా తోట తిరుపతి వీణవంక కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాధితులు ఎవరైనా నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి తమ సమస్యను పరిష్కరించుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన మండల ప్రజలకు సూచించారు. ముఖ్యంగా మండలంలో అక్రమ ఇసుక రవాణా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటానని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడ్డా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మండల పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని అక్రమ ఇసుక రవాణా చేస్తే కూడా తమకు సమాచారం ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎలాంటి పైరవిలకు తావు లేకుండా శాంతి భద్రతలను కాపాడే విషయంలో ప్రజలకు అండగా ఉంటామని బాధితులకు న్యాయం చేస్తామని ఆయన తెలిపారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**-సర్వాయి పాపన్న రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కయ్య వీరస్వామి గౌడ్**



**జమ్మికుంట, మార్చి 8 (నినాదం న్యూస్):**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెకె వీరస్వామి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో గౌడ గీతా కార్మికులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఈనెల 10వ తేదీ ఆదివారం రోజున మధ్యాహ్నం 12 గంటల నుండి కరీంనగర్ పట్టణంలోని వి కన్వెన్షన్ బొమ్మకల్ బైపాస్ రోడ్డు లో నిర్వహించే గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనానికి భారీ సంఖ్యలో గౌడ సోదరులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అభిమానులు అన్ని గౌడ సంఘాల నాయకులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని వీరస్వామిగౌడ్ పిలుపు నిచ్చారు.హుస్నాబాద్ గడ్డపై మాజీ ఎం ఎల్ ఏ దేశిని చిన మల్లయ్య గౌడ్ వారసుడిగా అసెంబ్లీలో అడుగుపెట్టి బలహీన వర్గాలకు ఆదర్శంగా నిలుస్తు తెలంగాణ మంత్రిగా బాద్యలు నిర్వహిస్తున్న ప్రభాకర్ గౌడ్ కి గౌడ సోదరులు బీసీలు అండగా నిలబడితే మరింత ఎత్తుకు ఎదిగి సర్వాయిపాపన్న వారసుడిగా మరింత అత్యున్నత పదవులు వరిస్తాయని వీరస్వామిగౌడ్ అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సోదరులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని వీరస్వామిగౌడ్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో గౌడ సంఘాల నాయకులు తాళ్లపల్లి శంకర్ గౌడ్ జక్కే రాజయ్య గౌడ్ పోశాల శ్రీనివాస్ గౌడ్ జక్కే చంద్రమొగిలి గౌడ్ జక్కే శ్రీనివాస్ గౌడ్ గీతా కార్మికులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి చికిత్సలు విజయవంతం




**జగిత్యాల, మార్చి 08(నినాదం న్యూస్):**
జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ, పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలు 15 మందికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి,ఉచిత మందులు, కళ్ళ అద్దాలను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి చూపును కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, బి అర్ ఎస్ నాయకులు చిట్ల రమణ, జుంబర్తి శంకర్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి క్యూ కడుతున్న ఇతర పార్టీ నాయకులు

- ఈ "గోపి" లతో కాంగ్రెస్ పార్టీకి నష్టమా? లాభమా.?
- కొత్త వారి రాకను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ నేతలు.
- పదేళ్ల కష్టానికి ప్రతిఫలం ఇదేనా అంటున్న కార్యకర్తలు.
- తమ స్వార్థం కొరకే పార్టీ మారుతున్నారు అంటున్నా. స్థానిక ప్రజలు



**జమ్మికుంట, మార్చి 8 (నినాదం న్యూస్):**
తెలంగాణలో 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు సంతోషంతో సంబరాలు చేసుకున్నారు. కానీ వారి సంతోషం ఎన్నో రోజులు నిలవకుండా పోయింది. గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలకు నాయకులకు నేడు పార్టీలో సముచిత స్థానం దక్కడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ స్వార్థం కొరకు ఇన్ని రోజులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో పనిచేసి వారి అవసరాలను తీర్చుకున్న నేతలు ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ మంత్రి మావోడే ఆ నాయకుడు మావోడే అంటూ కాంగ్రెస్ పార్టీ పంచన చేరడానికి తమ సాయి శక్తుల ప్రయత్నాలు కొనసాగించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానిస్తే నాకు ఎంత ఇస్తారు మాకు ఏమిస్తారు అని భేరసారాలు చేసిన నాయకులు నేడు వద్దన్నా కూడా మేము వస్తాము అంటూ తమ అనుకూల వర్గీయులతో మంతనాలు జరుపుతూ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడానికి రంగం సిద్ధం చేసుకోవడం కనపడుతుంది. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలోకి నాయకులు రావడం అనేది సహజమే కానీ హుజరాబాద్ నియోజకవర్గంలో మాత్రం తమ అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి కేసుల బారి నుండి తప్పించుకోవడానికి కొంతమంది నేతలు తమ రాజకీయ భవిష్యత్తు భద్రంగా ఉండడం కొరకు అధికార పార్టీలోకి చేరడానికి నాన తంటాలు పడుతున్నారు. అయితే గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కోసం గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు కష్టపడి పనిచేసిన కార్యకర్తలను నేడు పార్టీ విస్మరిస్తూ కొత్తవారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ చోటు ఇస్తే మా పరిస్థితి ఏంటని కాంగ్రెస్ నాయకుల్లో ఆందోళన మొదలైంది. ఇది ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నుండి వ్యతిరేకత ఎక్కువ అయ్యే అవకాశాలు ఉన్నాయని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ నమ్మకంతో పనిచేసే అవకాశాలు లేవని స్థానిక నేతలు అంటున్నారు. తమ అవసరం కోసం పార్టీ మారే నాయకులకు సముచిత స్థానం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీలో జెండా మూసిన నాయకులు తిరగబడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ అధిష్టానం ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీ అండగా ఉండాలని కొంతమంది నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు. స్వార్థం కోసం వచ్చే రాజకీయ నాయకులకు అవకాశం ఇవ్వకుండా పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు నాయకులకు అవకాశం ఇవ్వాలని వారు కోరుకుంటున్నారు. ఈ విషయంపై జిల్లా మంత్రులు నియోజకవర్గ ఇన్చార్జ్ దృష్టి సారించాలని స్థానిక నేతలు కోరుకుంటున్నారు.

# పరమేశ్వరుడి సేవలో ప్రణవుడు

- మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ఆలయాల అభివృద్ధికి సహకరిస్తా. ఆదికేశవుడి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి
- కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్



**జమ్మికుంట, మార్చి 8 (నినాదం న్యూస్):**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ నియోజకవర్గం లోని పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్న కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున నియోజకవర్గంలోని హుజురాబాద్ కమలాపూర్ వీణవంక జమ్మికుంట ఇల్లందకుంట మండలాలలో గల శైవ క్షేత్రాలలో ప్రత్యేక పూజలు చేసి ఆ పరమేశ్వరుని ఆశీస్సులు తీసుకున్నానని ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ పరమేశ్వరుడిని ప్రార్థించినట్లు ప్రణవ్ తెలిపారు. నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రభుత్వం నుండి కూడా నిధులు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తానని ఆయన పలు ఆలయాల కమిటీలకు హామీ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూరుతుందని అందరినీ ఆదుకొని ముందుకుపోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. ప్రజలందరూ కూడా భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని అనవసరమైన గొడవలకు దూరంగా ఉండి కలిసిమెలిసిగా ప్రతి పండుగను అహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**జమ్మికుంట మార్చి 8(నినాదం న్యూస్):**
మహిళలు అన్ని రంగాలలో రాణించాలని బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారంలో బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నప్పటికీ ఇంకా వివక్షకు గురవుతూనే ఉన్నారని ఈ తరుణంలో మహిళా లోకం మరింత శక్తి వంచన లేకుండా కృషిచేసి దానిని రూపుమాపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు.పాలక ప్రభుత్వాలు కార్మిక చట్టాలను సవరించి పురుషులతోపాటు మహిళలకు సమాన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా సాధికారత కాగితాలకే పరిమితం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందని ఆమె అన్నారు. మహిళలు నిజమైన అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వాలు అనువైన పరిస్థితులు కల్పించాలని ఆమె కోరారు.




ఈ కార్యక్రమంలో బాలవికాస జమ్మికుంట మండల కో ఆర్డినేటర్లు సుమలత, స్వాతి, బాలవికాస సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ పనులతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి

- గామాల్లో అభివృద్ధి కి నిధులు ఇస్తుంది బిజెపి ప్రభుత్వమే
- ఈజీఎస్ పనులను పరిశీలనలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, మార్చి 8 (నినాదం న్యూస్):**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఈజీఎస్) నిధులతో గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఆయా పనులతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని, గ్రామాల్లో అభివృద్ధికి నిధులు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తుంది కేంద్రంలోని మోడీ ప్రభుత్వంమేనని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ఇల్లందకుంట మండలంలో కనగర్తి,లక్ష్మాజీ పల్లి, మల్యాల, వాగొడ్డు రామన్న పల్లి గ్రామాల లో ఈజీఎస్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము గ్రామాలను , మండలాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రోడ్లు ,మురికి కాలువలు, అంతర్గత రహదారులు, చెట్ల పెంపకం, వైకుంఠధామం, రైతు వేదికల నిర్మాణాలన్నీ అధిక శాతం ఈజీఎస్ నిధులతోనే జరిగాయన్నారు. ప్రస్తుతం హుజురాబాద్ నియోజకవర్గం లో ఈజీఎస్ నిధుల కింద పలు అభివృద్ధిల పనుల కోసం ఇల్లందకుంట మండలానికి 50 లక్షలు, వీణవంకకు 55 లక్షలు, హుజురాబాద్ కు 75 లక్షల ఈజిఎస్ నిధులు మంజూరయ్యాన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామాలను అభివృద్ధి చేయాలని చిత్తశుద్ధి లేదని, లోగడ బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలు, సర్పంచుల జీవితాలతో చెలగాటమాడిందన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లో గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధానకార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, మండల ప్రధానకార్యదర్శులు బైరెడ్డి రమణారెడ్డి, ఆరెల్లి శ్రీనివాస్, ఉప్పుల రమేష్, గురుకుంట్ల సాంబయ్య, అంతం ఎల్లారెడ్డి, కంకణాల సురేందర్ రెడ్డి, అబ్బిడి తిరుపతి రెడ్డి, నల్ల లింగారెడ్డి, మడ్డి శ్రీనివాస్, రావుల విజయ్ బాబు, గోపాల్, మట్ట పవన్ రెడ్డి,పుట్ట శ్రీధర్, కమ్మగోని అజయ్, నల్లగొండ వినయ్,నర్రా మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ప్రచార రథాలను ప్రారంభించిన ఎంపీ బండి సంజయ్

**కరీంనగర్, మార్చి 8(నినాదం న్యూస్ ):**
త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రచార రథాలు డిజిటల్ వ్యాన్ లను శుక్రవారం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయ ప్రాంతంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ప్రచార వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో చేసిన అభివృద్ధి, సాధించిన ప్రగతి విజయాలు ప్రతి గ్రామానికి, ప్రజలందరికీ తెలియ జేయాలనే ఉద్దేశంతో డిజిటల్ వ్యాన్లను పార్టీ ఏర్పాటు చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వ పనితీరును , అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడానికి డిజిటల్ వ్యాన్లు తగిన ప్రచారం నిర్వహిస్తాయన్నారు. దేశ ప్రజలంతా మోడీ ప్రభుత్వం పై విశ్వాసంతో ఉన్నారని, ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ పక్క అని , గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం మోడీ ఉండాలని దేశ ప్రజలు బలంగా



కోరుకుంటున్నారన్నారు. ప్రజా హిత యాత్రకు అనూహ్య స్పందన లభిస్తుందని, ప్రజలంతా బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని, కరీంనగర్ పార్లమెంట్ గడ్డపై మరో మారు కాషాయ జెండా ఎగురుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజేపి.జిల్లా అధ్యక్షులుగంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, కార్పొరేటర్ బండ సుమా రమణారెడ్డి, దండు కొమురయ్య, విజయ్ , బల్వీర్ సింగ్, గజే రమేష్, ఎన్నం ప్రకాష్, లడ్డు ముందడ పాల్గొన్నారు.

## దుబ్బ రాజన్న స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దుబ్బ రాజన్న స్వామి దేవాలయంలో జరిగే వేడుకల్లో శుక్రవారం కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అత్యంత వైభవంగా జరిగే దుబ్బరాజన్న ఆలయానికి భక్తులు పోటెత్తారు. అటు జగిత్యాల మండలం పొలాస పొలస్తేశ్వర స్వామి ఆలయంలో కూడా భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేకువ జామునుంచే స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి సమాజాభివృద్ధిలో కీలపాత్ర పోషించాలి

**-కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్**



**కరీంనగర్, మార్చి 8(నినాదం న్యూస్):**
మహిళలు స్వశక్తితో ఎదగాలని సమజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని పారిశ్రామిక రంగాల్లోనూ మహిళలు అద్భుతమైన విజయాలు సాధిస్తున్నారని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.కరీంనగర్ నుంచి సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సమావేశానికి వెళ్తున్న క్రమంలో బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లి వద్ద రోడ్డు పక్కన టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న ముగ్గురు మహిళలను చూసి తన వాహనాన్ని నిలిపి వారి దగ్గరకు వెళ్లి హొటల్ ఎంత కాలంగా నిర్వహిస్తున్నారని, రోజు ఎంత మేరకు ఆదాయం వస్తుందని వాకబు చేసి, తనతో ఉన్న అనుచరులతో అక్కడే అల్పాహారం చేశారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గత మూడేళ్ళ కాలంగా హొటల్ నిర్వహిస్తున్నామని తెలిపారు.తాము హొటల్ నిర్వహించడం ద్వారా ఇతరుల పై ఆధారపడకుండా తమకు తామే కష్టపడి బ్రతుకుతున్నామని పేర్కొన్నారు.తన కూతురును అగ్రహారంలో పాలిటెక్నిక్ చదివించానని, బీటెక్ కూడా చేయించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.స్వశక్తితో హొటల్ నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న మహిళలకు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో త్రీముఖ పోటీ తప్పదా?

- బరిలో ఉండేది ముగ్గురు మేధావులే
- మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల ఖరారు.
- ప్రచారంలో దూసుకెళ్తున్న బండి సంజయ్.వినోద్ కుమార్

**కరీంనగర్, మార్చి 8(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల లో త్రిముక పోటీ అనివార్యం ల అనిపిస్తుంది బరిలో నిలిచే ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు కావడం తో ఎన్నికల వాతావరణం నెలకొన్నది. ఇప్పటికే ప్రస్తుత ఏంపి బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ పరిధిలో రెండు నెలల నుండే పాద యాత్ర తో నియోజకవర్గం మొత్తాన్ని చుట్టేసి కార్యకర్తలలో జోష్ నింపారు. మోదీ ప్రభుత్వం చేపట్టిన పథకాలు సంజయ్ చేసిన అభివృద్ధి ని ప్రజలోకి తీసుకొని వెళ్లడం లో ఒక రకంగా ముందున్నాడు. మరో అభ్యర్థి మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్ కూడ తనదైన శైలిలో ఇంతకు ముందు అయన ఏంపి గా వున్నపుడు తీసుకొని వచ్చిన అభివృద్ధి పనులు, బిఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ చేసిన ప్రాజెక్టు లు తెలంగాణ లో తీసుకొచ్చిన మార్పును ప్రజల కు వివరిస్తూ, దూసుపోతున్నాడు, ఈ రోజు కాంగ్రెస్ అభ్యర్థి కూడ ఖరారు కావడం. అయన కూడ సూపరిచితులు ఉమ్మడి జిల్లాలో ఇంతకుముందు మాజీ ఏంఎల్ఏగా హుస్నాబాద్, గెలిచినాడు హుజురాబాద్ ప్రాతం లో మంచి పరిచయం ఉండడం కాంగ్రెస్ ప్రభుత్వం సిఏం అండతో ఆరు గ్యారంటీ లతో ముందుకు పోయే అవకాశం వుంది దీనితో కరీంనగర్ లో త్రీముఖ పోటీ నెలకొన్నది అని ప్రజల అభిప్రాయం.

# ఎస్బీఐ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



హైదరాబాద్ మార్చి 8(నినాదం న్యూస్) : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కార్యాలయంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవం సందర్భంగా కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచితంగా మెగా వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం ఎస్బీఐ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ముంగనూర్‌లోని పద్మావతి వికలాంగుల సంస్థకు మారుతీ ఈకో వ్యాన్, వీల్‌చైర్‌ను విరాళంగా అందించారు. ఎస్బీఐ సీజీఎం రాజేశ్‌కుమార్, వికలాంగుల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. పి. పద్మావతికి వాహనం కీని అందజేశారు. ఈ వాహనం తమ సంస్థకు ఎంతగానో ఉపయోగపడుతుందని పద్మావతి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్బీఐ లేడీస్‌క్లబ్ తెలంగాణ అధ్యక్షురాలు రష్మీసిన్హా మాట్లాడుతూ.. లింగ వివక్షను వీడాలని మహిళలకు అండగా నిలవాలన్నారు. అనంతరం హౌస్‌కీపింగ్ మహిళా సిబ్బందికి చీరలు బహూకరించారు. ఎస్బీఐ సీజీయం రాజేశ్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్బీఐ సురక్షితమైన పని ప్రదేశం అని, మహిళా శ్రామికశక్తికి, సమాన అవకాశాలను కల్పించడానికి చాలా బలమైన వ్యవస్థను కలిగి ఉందన్నారు. వివిధరంగాల్లో రాణిస్తున్న మహిళా సిబ్బందిని ఆయన అభినందించారు. ఎస్బీఐ ఎన్.డబ్ల్యూ-1 జనరల్ మేనేజర్ మంజు శర్మ మాట్లాడుతూ.. ప్రతీ మహిళ ఆత్మవిశ్వాసంతో పనిచేయాలన్నారు. ఎస్బీఐ ఎన్.డబ్ల్యూ-2 జనరల్ మేనేజర్ దేబాశిష్ మిత్ర మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక ప్రణాళికలో ముందుంటారని స్వయం సహాయక సంఘాలను నిర్వహించడంలో లక్ష్యం దిశగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఎస్బీఐ డీజీఎం, సీడీవో జితేంద్ర శర్మ మాట్లాడుతూ.. మహిళల విషయంలో వ హా ం ్ ు ్ ు ల ం



తీనుకురావడానికి ఎస్‌బీఐ ముందుంటుందన్నారు. పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఫర్ డిసేబుల్ (వికలాంగుల) వ్యవస్థాపకురాలు డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ.. వైద్యవృత్తిలో



తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొన్నానని సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో మూడుసార్లు జాతీయ అవార్డు సాధించినట్లు తెలిపారు. మహిళలకు సానుభూతి అవసరం లేదని, ప్రోత్సాహం, మద్దతు అవసరం అన్నారు. మహిళలకు ప్రాధాన్యమిస్తున్న ఎస్బీఐకి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఎన్ఐ-ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుంచు గ్లోరీ స్వరూప, స్క్వాడ్రన్ లీడర్ పైలట్ పరుల్ భరద్వాజ్, ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్, ఎయిర్ ఫోర్స్ అకాడమీ, దుండిగల్ డాక్టర్ సుధా సిన్హా, ఎం.డి., కేర్ హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్, మెడికల్ ఆంకాలజీ హెచ్.ఓ.డి. డా. పొట్టబత్తిని పద్మావతి (పద్మప్రియ), కళాకారిణి, సామాజిక సేవకురాలు, జాతీయ అవార్డు గ్రహీత మరియు తెలంగాణ ఎస్బీఐ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు రష్మీ సిన్హా తదితరులు పాల్గొన్నారు.

## అవని

### ఓజోన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 3కె చీర వాకథాన్



**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :** మార్చి 8, 2024 - అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మహిళల ఆరోగ్యం మరియు సాధికారత కోసం నిబద్ధతతో, ఓజోన్ హాస్పిటల్స్ మహిళల హక్కులు మరియు ఆరోగ్యం కోసం అంకితభావంతో అనేక కార్యక్రమాల నిర్వహిస్తోంది.

3K చీర వాకథాన్: హాస్పిటల్ ఉమెన్ డాక్టర్లు, నర్సులు, సిబ్బంది మరియు పాఠశాలల బాలికల బృందాన్ని ఒకచోట చేర్చి, మహిళల ఆరోగ్యం మరియు శ్రేయస్సును జాగృతం చేయడానికి పరస్పర సంఘీభావంతో ఉత్సాహపూ రితమైన వాకథాన్‌ను నిర్వహించారు.

ఆరోగ్య కార్యక్రమాలు: స్త్రీలలో గర్భాశయ క్యాన్సర్‌ను ఎదుర్కోవడానికి ప్రతిష్టాత్మకమైన చర్యలలో భాగంగా, ఓజోన్ హాస్పిటల్స్ నామమాత్రపు ఖర్చులతో మహిళల ఆరోగ్య ప్యాకేజీలు మరియు హెచ్పీవీ టీకాలను అందించడానికి నిర్ణయించింది. విద్యను మార్పుకు మూలస్తంభంగా గుర్తిస్తూ, ఏడాది పొడవునా పాఠశాలలు, కళాశాలలు మరియు వివిధ సంఘాలలో వర్క్‌షాప్‌లు మరియు ఆరోగ్య చర్చలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.

**గర్భాశయ క్యాన్సర్ టీకా:** ఈ సంవత్సర కాలంలో వెనుకబడిన మరియు షెడ్యూల్డ్ తరగతులకు చెందిన పది వేల మంది పాఠశాల బాలికలను లక్ష్యంగా చేసుకుని హెచ్పీవీ టీకా కార్యక్రమాన్ని అమలు చేయడంలో కీలకమైన అంశంగా ఎంచుకున్నట్లు తెలిపింది. గర్భాశయ క్యాన్సర్‌ను నిర్మూలించి, భవిష్యత్తు తరాలను రక్షించాలనే లక్ష్యంతో ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల అచంచలమైన నిబద్ధతకుతో ఈ చొరవ తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓజోన్ హాస్పిటల్స్ ఎం.డి. మిస్ దీప్తి, డాక్టర్ విజయ లక్ష్మి, డాక్టర్ పూజిత, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ అరుణ, డాక్టర్ సుమ, డాక్టర్. క్రాంతి రావు సీనియర్ సిబ్బంది సుజాత, అర్చన, రంజిని మరియు రెండు వందల మంది నర్సులు మరియు ఇతరులు, ఎమ్.జె.పి.టి.బి.సి.డబ్ల్యు రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ గర్ల్స్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు, ఓజోన్ హాస్పిటల్స్ సి.ఒ.ఒ. సి.హెచ్. శ్రీనివాస రావు, మధుదుధన రెడ్డి, డైరెక్టర్ గోపీచంద్, పవన్ నాగ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు అసహనంతో ఉన్నారు

- కేటీఆర్‌కు సమస్యలు ఇప్పుడే కనపడుతున్నాయా
- వంగర, ముత్తారం శివాలయం దర్శించుకున్న మంత్రి పొన్నం

**భీమదేవరపల్లి మార్చి 8 (నినాదం న్యూస్)** :మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు శివాలయాలను దర్శించుకున్నారు. భీమదేవరపల్లి మండలంలోని శివాలయాలు అయినా వంగర కైలాస కళ్యాణి క్షేత్రం, కాకతీయుల కాలం నాటి ముత్తారంలోని త్రికటేశ్వరాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ముల్కనూర్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే ఊర్వలేక అసహనంతో ఉన్నారని అన్నారు. ఎండిన పంటలను పరిశీలించేందుకు వెళ్లిన కేటీఆర్ ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు కూడా కాలేదు అన్నారు. గతంలో పరిపాలన చేసిన ముఖ్యమంత్రి కొడుకై ఉండి తెలంగాణను ఇప్పుడే చూసినట్టు నీటి సమస్యల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు. ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కలవడం పట్ల కాంగ్రెస్ బిజెపి అనడం సరికాదన్నారు. ఈ రాష్ట్రానికి ప్రధానమంత్రి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి కలిసి రాష్ట్రానికి కావలసిన అభివృద్ధి పనుల గురించి ప్రస్తావించడం తప్పు కాదని ముందుగా వినతులు సమర్పించి అనంతరం రాష్ట్ర అభివృద్ధి కొరకు పోరాటం చేసిన సరే కాంగ్రెస్ ప్రభుత్వం సాధిస్తుందని అన్నారు.

ముఖ్యమంత్రి ప్రధానమంత్రి అనేవి రెండు రాజ్యాంగబద్ధ హోదాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనను ఇచ్చిన హామీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్ మొదలగు హామీలను అమలు చేస్తుంటే మరో రెండు మూడు రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు పథకం పరమ చేస్తున్నామని ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఉనికి ప్రశ్నార్థకమవుతుందని టిఆర్ఎస్ నాయకులు ఆగమాగం అవుతున్నారని అన్నారు.



## మార్కెట్



## జూన్‌లో బజాజ్ కొత్త బైక్..

బజాజ్ చేతక్ స్కూటర్లు అంటే ఎంతో ఫేమస్.. సరికొత్త టెక్నాలజీతో మోటారు సైకిళు వచ్చిన తర్వాత చేతక్ స్కూటర్లు కనుమరుగైనా ఇతర ద్విచక్ర వాహనాల తయారీ సంస్థలతో పోటీ పడుతూ మోటారు సైకిళ్లు తయారు చేస్తోంది బజాజ్ ఆటో. తాజా ఫ్యూయల్ పొదుపు కోసం ప్రపంచంలోనే తొలి సీఎన్జీ వేరియంట్ మోటారు సైకిల్‌ను పరిచయం చేయనున్నది. ఈ సంగతి బజాజ్ ఆటో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ బజాజ్ ఓ ఆంగ్ల దిన పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (2024-25 ఏప్రిల్-జూన్)లో బజాజ్ సీఎన్జీ మోటారు సైకిల్ మార్కెట్లోకి రానున్నది. సీఎన్జీ వేరియంట్ మోటారు సైకిల్ ప్రయోగాత్మకంగా పరీక్షించినప్పుడు 50 శాతం, కార్బన్ డయాక్స్ (సీఓ2) ఉద్గారాలు, కార్బన్ మోనాక్సైడ్ (సీఓ) ఉద్గారాలు 76 శాతం, మీథేన్ హైడ్రో కార్బన్ ఉద్గారాలు 90 శాతం తగ్గుతాయని తేలిందని రాజీవ్ బజాజ్ చెప్పారు. 40 ఏండ్ల క్రితం వచ్చిన రిహో హోండా 50-65 శాతం ఫ్యుయల్ కాస్ట్ తగ్గించిందన్నారు. అంతేకాదు, వచ్చే ఏడాది ప్రారంభంలో అతిపెద్ద పల్సర్ బైక్ ఆవిష్కరించడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు రాజీవ్ బజాజ్ చెప్పారు. ప్రీమియం పల్సర్ ప్రీమియం వంటి బ్రాండ్లకు బదులు సూపర్ సెగ్మెంట్ మోటారు సైకిళ్లపై ఫోకస్ చేస్తున్నామని తెలిపారు. అలాగే 125సీసీ ప్లస్ సెగ్మెంట్‌పై ఫోకస్ కొనసాగుతుందన్నారు. ఇదిలా ఉంటే, సీఎన్జీ మోటారు సైకిల్ మీద జీఎస్టీని 12 శాతానికి తగ్గించాలని బజాజ్ ఆటో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేశ్ శర్మ చెప్పారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ మాదిరిగా పరిగణిస్తే సీఎన్జీ వాహనాలపై ఐదు శాతం జీఎస్టీ కూడా విధించవద్దని, పెట్రోల్ మోటారు సైకిళ్లతో పోలిస్తే జీఎస్టీ తగ్గించాలని కోరారు. దీనివల్ల కంపెనీలకు, కస్టమర్లకు చేయూతనిచ్చినట్లు అవుతుందన్నారు.

## డీప్‌ఫేక్‌ల నియంత్రణకు కొత్త చట్టం..

### - కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్

లోక్‌సభ ఎన్నికల తర్వాత డీప్ ఫేక్ లను కట్టడి చేయడానికి నిబంధనలు తయారు చేస్తామని, అవసరమైతే కొత్త చట్టం తెస్తామని కేంద్ర ఐటీ, టెలికమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. డీప్ ఫేక్‌లు ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమించాయని, వీటిని అరికట్టేందుకు తగిన పరిష్కారాలు కనుక్కోవాలని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ ప్రతినిధులను కోరారు. భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాల్లో డీప్ ఫేక్‌ల వ్యాప్తి సమాజానికి హాని చేస్తుందని, మన దేశ భవిష్యత్‌పై ప్రభావితం చూపుతుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఎన్నికల తర్వాత ఇందుకు అవసరమైన నిబంధనలను ఖరారు చేస్తామని, అవసరమైతే కొత్త చట్టం కూడా తెస్తామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియాలో సవాళ్లు విసురుతున్నాయి. ఎన్నికల వేళ డీప్ ఫేక్‌లు ఇవి ప్రమాదకర



స్థాయికి దారి తీస్తాయని ఆందోళన వ్యక్తం అవుతున్నది. దీంతో సోషల్ మీడియా సంస్థల ప్రతినిధులతో సమావేశమైన కేంద్ర ప్రభుత్వం.. ఆయా తప్పుడు సమాచారాన్ని ప్లాట్ ఫామ్ నుంచి తొలగించాలని ఆదేశించింది.


## టాప్ ఎస్‌యూవీ సేల్స్‌లో టాటా పంచ్ ఫస్ట్..

### స్కార్పియోను బీట్ చేసిన క్రెటా..!

రోజురోజుకూ దేశంలో పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం పెరుగుతున్నది. అందునా భారతీయులు ఎస్‌యూవీ కార్లపై మోజు పెంచుకుంటున్నారు. ఇటీవలి వరకూ ఎస్‌యూవీ కార్ల సెగ్మెంట్‌లో నువ్వా, నేనా అన్నట్లు మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి మధ్య పోటీ నెలకొంది. కానీ తాజాగా టాటా మోటార్స్ తయారు చేసిన ఎస్‌యూవీ కార్లు బెస్ట్ సెల్లింగ్ మోడల్స్‌గా నిలిచాయి. ఆటోమొబైల్ ఇండస్ట్రీ విశ్లేషకుల అంచనాలను దాటేసి గత నెల టాప్-10 ఎస్‌యూవీ కార్లలో టాటా మోటార్స్ వారి టాటా నెక్సాన్, టాటా పంచ్ నిలిచాయి. టాప్-10లో టాటా పంచ్ చోటు దక్కించుకోవడం వరుసగా ఇది రెండో నెల. గత జనవరిలో ఆవిష్కరించినప్పటి నుంచి టాటా పంచ్ ఎస్‌యూవీ ఫ్యామిలీ టాటా పంచ్.ఈవీ అమ్మకాలు పెరుగుతున్నాయి.

2 నెలలుగా పెరిగిన టాటా పంచ్ సేల్స్


టాటా మోటార్స్ నుంచి మార్కెట్లోకి వచ్చిన బుల్లి ఎస్‌యూవీ టాటా పంచ్ సేల్స్ రెండు నెలలుగా పెరుగుతున్నాయి. బుల్లి ఎస్‌యూవీల్లో వరుసగా రెండోనెలగా బెస్ట్ సెల్లింగ్ ఎస్‌యూవీగా నిలిచింది. పంచ్ ఈవీతోపాటు టాటా పంచ్ 18,438 యూనిట్లు అమ్ముడయ్యాయి. పంచ్.ఈవీతోపాటు గతేడాది ఫిబ్రవరి నుంచి పంచ్ కార్ల సేల్స్ 65 శాతం పెరిగాయి. గత జనవరిలో 17,978 యూనిట్ల పంచ్ కార్లు అమ్ముడయ్యాయి. రెండో స్థానంలో మారుతి బ్రెజా.. ఎస్‌యూవీ కార్ల విక్రయాల్లో మారుతి బ్రెజా ఒకటి. గత నెల ఎస్‌యూవీ



సెగ్మెంట్ కార్ల విక్రయాల్లో మారుతి బ్రెజాకు రెండోస్థానం లభించింది. గతేడాదితో పోలిస్తే గత నెలలో 15,765 యూనిట్లు విక్రయించింది. జనవరిలో 15,303 యూనిట్ల మారుతి బ్రెజా కార్లు అమ్ముడయ్యాయి.

బ్రెజా తర్వాత క్రెటా హ్యుండాయ్ క్రెటా కార్ల విక్రయాలు పెరగడంలో దాని ఫేస్‌లిఫ్ట్ వర్షన్ జత కలిసింది. ఫలితంగా గత నెలలో అమ్మడైన టాప్-10 ఎస్‌యూవీల్లో హ్యుండాయ్ క్రెటా మూడో స్థానాన్ని దక్కించుకున్నది. మారుతి సుజుకి గ్రాండ్ విటారా, కియా సెల్టోస్ కంటే మెరుగ్గా హ్యుండాయ్ క్రెటా కార్లు 15,276 యూనిట్లు అమ్ముడయ్యాయి. గతేడాదితో పోలిస్తే 47 శాతం పెరిగింది. జనవరిలో ఆవిష్కరించిన హ్యుండాయ్ క్రెటా ఫేస్‌లిఫ్ట్ సాయంతో క్రెటా 13,212 యూనిట్లు అమ్ముడయ్యాయి.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :** ఆరోగ్యకరమైన మహిళలతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మించబడుతుందనే ప్రేరణతో నగరం లోని ఆలివ్ హాస్పిటల్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళా సాధికారతకు గుర్తింపుగా మహిళల కోసం వ్యక్తిగతీకరించిన సంరక్షణా కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిసింది. స్త్రీ పూర్తి ఒక వృత్తం అని " ఆలివ్ " నమ్ముతుందని, ఆమెలో జీవితాన్ని సృష్టించే శక్తి , మానవ సంబంధాలను పెంపొందించే శక్తి ఉందని తెలిసింది. స్త్రీ హృదయం ప్రేమ, ఆప్యాయతలకు మూలమనీ, ఆత్మ బలానికి భాండాగారమనీ. స్త్రీ ఆరోగ్యంతో మొత్తం ప్రపంచం యొక్క శ్రేయస్సు ముడిపడి ఉందనడం అతిశయోక్తి కాదనీ " ఆలివ్ " విశ్వసిస్తోందనీ తెలిపింది. తమకు మహిళల కోసం ప్రత్యేక ఆరోగ్య కేంద్రం ఉందనీ, ఈ కేంద్రం మహిళలు మహిళల కోసం, మహిళలచే నిర్వహించబడుతుందనీ చెప్పింది. అక్షరాలా డాక్టర్లు, నర్సులు మరియు పారామెడిక్స్ తో కూడిన పూర్తి మహిళల బృందం సిబ్బందిని ఇది కలిగి ఉందనీ, ఇది ఒక ప్రత్యేకమైన విధానం హామీతో అన్నింటా అగ్రస్థానంలో, సున్నితమైన మరియు సమర్థవంతమైన సంరక్షణను మహిళలకు అందిస్తుందని వివరించింది. ఒక మహిళ యొక్క దృక్పథం ప్రకారం, సంప్రదింపులు మరియు అన్ని ప్రత్యేకతలలో స్క్రీనింగ్‌లుబీ ప్రెగ్నెన్సీ, బర్త్ %ఐ% బేబీ సెంటర్‌బీ బర్తింగ్ సూట్‌లు - వెల్కమ్ కిట్లు సౌకర్యవంతమైన మరియు మెత్తగా ఉండే లేబర్ వస్తువుల సమితి ఆత్రుతగా ఉన్న కొత్త తల్లి కోసం డెలివరీ, రికవరీ మరియు ప్రసవానంతర గదులు ఆరోగ్య తనిఖీలు, పెళ్లికి ముందు అవసరమైన ఆరోగ్య సంరక్షణబీ ఒక మంచి స్త్రీ ప్రసవానికి పూర్వం నుండి సీనియర్ పౌరసత్వం వయసు చేరేవరకు క్యాన్సర్ స్క్రీనింగ్, పోస్ట్-మెనోపాజల్, ఫిజియోథెరపీ, మద్దతు కార్యక్రమాలు, కౌన్సెలింగ్ అందించడమే ఈ కేంద్రం ప్రత్యేకతలని తెలియజేసింది. సీనియర్ ప్రసూతి వైద్యులు, సీనియర్ గైనకాలజిస్ట్లు, కన్సల్టెంట్ నియోనాటాలజిస్టులు, నియోనాటల్ పీడియాట్రిక్ నర్సులు, డైట్ బ్రెస్ట్ ఫీడింగ్ కన్సల్టెంట్స్, ఎన్ఐసియు అండ్ పిఐసియు, పీడియాట్రిక్ సర్జన్లు, డయాగ్నోస్టిక్ సౌకర్యాలు, రెసిడెంట్ ప్రసూతి వైద్యులు, అనస్థీయనిస్టులు, రెసిడెంట్ స్పెషలిస్ట్ వైద్యులు, ప్రసూతి ఫిజియోథెరపిస్టులు, డైట్ న్యూట్రిషన్ కన్సల్టెంట్స్, సోనోగ్రాఫర్‌ల సేవలు ఈ కేంద్రం లో అందుబాటులో ఉన్నాయని తెలిపింది. ఈ సందర్భంగా ప్రత్యేకమైన తక్కువ ధరకు ఆరోగ్య ప్యాకేజీలతో ఆఫర్లను ప్రకటించింది. మార్చి 8 నుండి మార్చి 18 వరకు ఈ ఆఫర్లు అందుబాటులో ఉండనున్నాయని తెల్పింది. ఈ సేవలను మహిళలు అందరూ వినియోగించుకోవాలని ఆలివ్ హాస్పిటల్స్ యాజమాన్యం కోరింది.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



**మంథని మార్చి8 (నినాదం న్యూస్):**
బహుజన సమాజ్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పాలని బిఎస్పి మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ జనగామ రవి కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలను చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తాను చేసిన వ్యాఖ్యలను బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు పులిపాక బొందాలు కాసిపేట రాజకుమార్ రేణిగుంట్ల మల్లేష్ మంథని రాజులు పాల్గొన్నారు.

## వ్యాపార సముదాయ అసోసియేషన్ అధ్యక్షులుగా భీముని గోపాల్ గౌడ్

**మంథని మార్చి 8( నినాదం న్యూస్):**



మంథని పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వ్యాపార సముదాయాల అసోసియేషన్ అధ్యక్షునిగా భీముని గోపాల్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శుక్రవారం వ్యాపార వాణిజ్య సంస్థల యజమానులు సమావేశమై ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా తుమ్మల కిరణ్ రెడ్డి, రావికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎండి సాబీర్ పాషా, సలహాదారుగా జక్కుల చంద్రశేఖర్, కార్యదర్శిగా నీలం రమేష్, సహాయ కార్యదర్శులుగా ముక్క రాజేందర్, నరేంద్రుల చంద్రశేఖర్ కోశాధికారిగా హరిరాం అట్టల్, కార్యవర్గ సభ్యులుగా గంప శ్రీనివాస్, తమ్మిశెట్టి రాజేందర్, చింతపండు రాజు, భీమారం శ్రీకాంత్, పాత సంతోష్, కుక్కడపు వేణు, గంప మహేందర్, మాచిడి జనార్ధన్, బడుగు సమ్మయ్య, ఒల్లాల రాజేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## డిసిసి అధ్యక్షురాలు సురేఖ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 8 (నినాదం న్యూస్):**
మంచిర్యాల,నస్పూర్ మున్సిపాలిటీల పరిధిలోని సీతారాంపల్లి గోదావరి,హాజిపూర్ మండలంలోని ముల్కల్ల,రాపల్లిలో గోదావరి నది పుణ్య స్నానాలకు వచ్చిన భక్తులందరికీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో శుక్రవారం అల్పాహారం పంపిణీ చేశారు.కీర్తి శేషులు కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్టు ద్వారా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో భక్తులందరికీ అల్పాహారం పంపిణీ చేశారు.మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు అల్పాహారం పంపిణీ చేసినందుకు వారికి ఎప్పుడు మంచే జరుగుతుందని భక్తులు ఆకాంక్షించారు.

## కోరిన కోరికలు తీర్చే గట్టుమల్లన్న...

### -చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్



**మంచిర్యాల, నినాదం న్యూస్ :** జైపూర్ మండలం వేలాలో వెలసిన గట్టు మల్లన్న భక్తులు కోరిన కోరికలు తీర్చుతారని ఎంతో నిష్టతో ఈ ప్రాంత ప్రజలు పూజలు నిర్వహిస్తుంటారని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు.చెన్నూరు ఎమ్మెల్యే,ఆయన సతీమణి గడ్డం సరోజ,కుమారుడు కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ లు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కుటుంబ సమేతంగా గట్టు మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ముదుగా ఎమ్మెల్యే నిలువెత్తు తులాభారం వేసి మొక్కులు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రతి సంవత్సరం ఈ జాతరకు 3నుండి 4లక్షల మంది వచ్చి మొక్కులు చెల్లించుకుంటారని,ఈ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి విశాఖ ట్రస్టు సేవలు అందిస్తుందని ఆయన అన్నారు.ఇప్పటికే చాలా చోట్ల భక్తుల సౌకర్యార్థం బోర్లు వేసామని,ఇక్కడి ప్రాంత ప్రజలు ఆలయానికి రోడ్లు వెయాలని అడుగుతున్నారని,సమస్యను రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి రోడ్లు వేసి,మంచినీటి కోసం సకల సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తానని తెలిపారు.తాము భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కాలి నడకన నడుచుకుంటూ వచ్చామని,అందరు కార్లలో కాకుండా ఆలయానికి వీలైనంత వరకు కాలి నడకన వస్తె భక్తులకు ఇబ్బంది ఉండదని ఆయన కోరారు.ఆయన వెంట ఆలయ కమిటీ సభ్యులు,పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఉపేక్షించవద్దు

### -అధికారులకు సూచనలు చేసిన ఎమ్మెల్యే వినోద్

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 8 (నినాదం న్యూస్):**



బెల్లంపల్లి నియోజకవర్గంలో భూకబ్జాలు చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. శుక్రవారం బెల్లంపల్లిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఇటీవల బెల్లంపల్లి పట్టణంలో ప్రభుత్వ భూములు కబ్జా చేయడం అధికమైందని,వాటి పట్ల అధికారులు దృష్టి సారించి ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని ఆయన అన్నారు.బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు తమ దేవుళ్ళు అని,మా ఊపిరి ఉన్నంతవరకు బెల్లంపల్లి ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎవరైనా భూకబ్జాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,చట్టానికి ఎవరు అతీదులు కారని,ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ఆర్డిఓ హరికృష్ణ లకు సూచించారు.ఈ సమావేశంలో నాయకులు మునిమంద రమేష్ పాల్గొన్నారు.

# రైతుల పంటలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం

**-రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి**
**-ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ అమలు చేస్తాం**
**-రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు**



**మంథని మార్చి 8 (నినాదం న్యూస్):**
రైతులు పండించిన పంటలకు చివరి ఆయకట్టు వరకు కచ్చితంగా నీరందిస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలో బిక్షేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు చేసి అభిషేకం నిర్వహించారు . ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నారు. అనంతరం ఆర్టీసీ డిపో దగ్గర యూత్ కాంగ్రెస్ నాయకులు అల్పాహారం మజ్జిగ ప్యాకెట్లను గోదావరికి వచ్చి వెళ్లే భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నిటిని అమలు పరుస్తామని ఆయన తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 రూపాయల గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీ తో పాటు మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తున్నట్లుగా తెలిపారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు రావడం జరిగిందని వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం సలహా సూచనలు మేరకు భవిష్యత్తు కార్యాచరణ తీసుకుంటామని చెప్పడం జరిగింది. బీటలు వారిన కృంగిపోయిన మేడిగడ్డ అన్నారం బ్యారేజ్ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల నిపుణుల మాటలను పరిగణలోకి తీసుకోకుండా లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం బ్యారేజ్ కుంగిపోవడం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని భారీ నీటి పారుదల శాఖ మంత్రి సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా నిర్ణయం తీసుకుంటుందని వారు తెలిపారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని వారు అన్నారు. రాష్ట్రంలో వర్షాలు పడకపోవడం వల్ల ప్రజలు కొంత ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య రాకూడదని ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. మంథని బస్సు డిపోను సందర్శించి కార్మికులతో మాట్లాడి పలు సమస్యలు తెలుసుకున్నారు. అదేవిధంగా శివరాత్రి సందర్భంగా వేలాల జాతరకు మంథని డిపో నుండి భక్తుల కోసం ఆర్టీసీ బస్సును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండవగా శివపార్వతుల కల్యాణోత్సవం





- **పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలు, ఓడి బియ్యం**
- **తలంబ్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**

**సుల్తానాబాద్, మార్చి 08 (నినాదం న్యూస్):**
శుక్రవారంమహాశివరాత్రి వేడుకలను పురస్కరిం చుకొని శివపార్వతుల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ మేరకు సుల్తానా బాద్ మండల కేంద్రంలోని శివాలయాలలో శుక్ర వారం తెల్లవారు జామునుంచే కుటుంబసమే తంగా భక్తులు పోటెత్తారు.ఆలయాలలో పరమ శివుని కొలుస్తూ అభిషేకాలు నిర్వహించి,దర్శ నాలు చేసుకున్నారు.పట్టణంలోని పురాతన శి వాలయంలో ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారా యణ ఆధ్వర్యంలో వేద పండితులు వల్ల కొండ మహేష్,రమేష్ నిర్వహణలో శివపార్వతులక ళ్యాణోత్సవం అంగరంగ వైభవంగానిర్వహించా రు.ఈ కార్యక్ర మానికి మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు తోపాటు సుమారు వా రిద్దం పలు తన కుమారుడు హరీష్ దంపతులు తన నివాసం నుండి పట్టు వస్త్రాలు,పుస్తెమట్టె లు,ఓడి బియ్యం,తలంబ్రాలు తీసుకొని మంగళ వాయిద్యాలతో శివాలయం చేరుకొని,స్వామి వారికి అందజేసి శివపార్వతుల కళ్యాణ మహో త్సవంలో పాల్గొన్నారు.ఈ శివపార్వతుల కల్యా ణోత్సవం పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా ఆ లయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ మున్సి పల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు దంప తులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చే పూరి రవీందర్ స్నేహలత దంపతులు,దూడం లింగన్న దంపతులు,రాజు దంపతులు,శ్రీలత దంపతులు, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ తోపాటు అధిక సంఖ్యలో మ హిళా భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొ ని,మొక్కులు చెల్లించుకున్నారు.

## అంతా శివోహం

- **ఘనంగా శివపార్వతుల కళ్యాణాలు**
- **శివసత్తుల పూనకాలతో మారు మోగిన శైవాలయాలు**
- **అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**పెద్దపల్లి, మార్చి 08 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా శైవాలయాలని భక్తులతో కిక్కిరిసిపోయాయి. శివ నామస్మరణతో అంతా శివోహం అన్నట్లు భక్తులంతా ఆ పరమశివునికి మొక్కులు చెల్లించుకున్నారు. చాలా దేవాలయాల్లో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఆలయాల ధర్మకర్తలు మంగళ వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలతో ఘనంగా నిర్వహించారు. పరమశివుని కళ్యాణ వేడుకను వీక్షించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దపల్లి పట్టణంలోని శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివ నామస్మరణలు మునిగి తేలారు. సుల్తానాబాద్ లోని పురాతన శివాలయంలో ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో నాగలింగేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడెమొక్కుల తో , అభిషేకాలతో పరమేశ్వరుని భక్తులు వేడుకున్నారు. ఆయా కార్యక్రమాలలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జడ్పీ వైస్ చైర్ పర్సన్ మండిగ రేణుక రాజనర్సు, ఎంపీపీలు జడ్పీటీసీలు వివిధ గ్రామాల ప్రజల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక రత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 08 నినాదం న్యూస్:**
హెచ్ఎంఎస్ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, సెంట్రల్ కమిటీ మెంబర్ గోశిక అశోక్ కార్మిక రత్న అంతర్జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం ఆర్జీ 3 డివిజన్ సెంటినరీ కాలనీలోని హెచ్ఎంఎస్ కార్యాలయంలో ఏ ఎల్ పి బ్రాంచ్ సెక్రటరీ బండారి కాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అవార్డు గ్రహీతలకు శాలువతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సింగరేణి మైన్స్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జక్కుల నారాయణ, ఆర్ జి వన్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్, ఆర్జి-3 ) బ్రాంచ్ సెక్రటరీ ఇస్మాయిల్, సెంట్రల్ కమిటీ మెంబర్ మహమ్మద్ ఖాన్, ఎల్ పి ఫిట్ సెక్రెటరీ రంజిత్ కుమార్, శ్రీకాంత్, శ్రీను, అజయ్, విక్రం, మంగీలాల్, రవి, మహేష్, కాంతాల మనోహర్ రెడ్డి, రమేష్ డేవిడ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రగతి దిశగా పల్లెలు

- **సిసి రోడ్లు నిర్మాణంతో గ్రామాలకు కొత్త శోభ**
- **పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**
- **5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే**



**సుల్తానాబాద్, మార్చి 08 (నినాదం న్యూస్):**
సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని రంగాల్లో ప్రగ తి దిశగా పల్లెలు ప్రయాణిస్తున్నాయని, అందు లో భాగంగానే సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుస్పష్టం చేశారు.ఈ మేరకుశుక్రవారం సుల్తా నాబాద్ మండలంలోని కందునూరిపల్లె గ్రామం లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ని ధులు ఐదు లక్షల రూపాయలతో నిర్మాణం చేప ట్టిన సిసి రోడ్డును శంకుస్థాపన చేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మా ణంతో గ్రామాలకు కొత్త శోభ నిస్తుందని అని అ న్నారు. నియోజకవర్గ గ్రామాలను ఆదర్శ గ్రామా లుగా తీర్చిదిద్దరమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప ప్ర కాష్ రావు,కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అ ధ్యక్షుడు,సింగల్ విండో డైరెక్టర్ పన్నాల రాము లు, మాజీ సర్పంచ్ పన్నాల సరూప తిరుపతి, కాంగ్రెస్ శ్రేణులు సాయిరి మహేందర్, అమ్మిరిశె ట్టి రాజలింగు,శేఖర్ ,కాంగ్రెస్ నాయకులు,అధిక సంఖ్యలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అందని ద్రాక్షగా మినీ స్టేడియం

- **గత కాంగ్రెస్ హయాంలో మినీ స్టేడియం నిర్మాణం**
- **ప్రారంభంకి నోచుకోకుండానే శిథిలావస్థకు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మిని స్టేడియం**
- **నిత్యం 55 మంది ఖో ఖో క్రీడాకారులకు ఖేలో ఇండియా ఖో ఖో ట్రైనింగ్ సెంటర్ ద్వారా శిక్షణ పొందుతున్నారు**



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 08 (నినాదం న్యూస్):**
మానవ సమాజానికి చదువు ఎంత ముఖ్యమో మానవ శరీర నిర్మాణానికి క్రీడ కూడా అంతే ము ఖ్యం. మనిషి మానసిక, శారీరక దృఢత్వానికి మేధ సంపత్తి కి మంచి ఉత్తేజాన్ని కలిగించేది ఆ టలు,అలాంటి క్రీడలు నేడు సుల్తానాబాద్ మం డల యువకులకుఅందని ద్రాక్షలమిగిలిపోయిం ది. రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్న గ్రామీణ క్రీడ కారులకు మాత్రం ప్రోత్సాహం కల్పించే నాధుడే కరువయ్యారు.దశాబ్ద కాలం నుండి మినీ స్టేడి యం ప్రారంభోత్సవానికి నోచుకోలేదు,దీంతో రా త్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలకు నిలయం గా మారింది.గత ప్రభుత్వం క్రీడ మైదానం పేరు తో ప్రారంభించి నేటి వరకు అమలు కాలేదు. తె లంగాణ రాష్ట్రంలో ఖో ఖో క్రీడకు కంచుకోట అ యిన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ క్రీడలకు పు ట్టినిల్లుగా పేరుగాంచింది.ఈ మేరకు కేంద్ర ప్రభు త్వం దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకం గా ఖో లో ఇండియా పథకాన్ని అమలు చేసింది. ఈ పథకంలో భాగంగా ఖేలో ఇండియా సెంటర్ ను సుల్తానాబాద్ కు మంజూరు చేయగా ప్రారంభిం చారు. భారత ఖో ఖో జట్టు మాజీ అంతర్జాతీ య క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్ ఆధ్వ ర్యంలో 55 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తు న్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వి నియోగం చేసుకుంటూ చక్క గా ఆడుకు న్న తరుణంలో మినీ స్టేడియంలో సాయంత్రం అయితే చాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డ గా,జల్సాలకు నిలయంగా మందు బాబులకు సౌకర్య వంతంగా తయారయింది. అసాంఘిక కార్యక్రమాలను కట్టడి చేయాలని ఖోఖో జా తీ య క్రీడాకారుడు గెల్లు మదకర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే స్టేడియం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, నైట్ వాచ్ మెన్ ఏర్పాటు చే యాలని కోరారు. ఇప్పటికైనా ప్రస్తుత అధికార పార్టీ నాయకులు చొరవ తీసుకొని క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించే విధంగా మినీ స్టే డియం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టా లని,అన్ని రకాల వసతులు కల్పించాలని క్రీడా కారులు కోరుచున్నారు.

## ఎలిగేడు ఎంపీపీని ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్



**సుల్తానాబాద్, మార్చి 08 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల ఎంపీపీ తాని పర్తి స్రవంతి మోహన్ రావు లను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని,అంతర్జాతీ య మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల మహిళా ప్రతి నిధులను జిల్లా కలెక్టర్,అడిషనల్ కలెక్టర్ ఘనం గా సన్మానించి, మహిళాదినోత్సవ శుభాకాంక్ష లు తెలియజేశారు.

## వైభవోపేతంగా మహాశివరాత్రి పర్వదినం వేడుకలు

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 8 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని బుగ్గ రాజారాజేశ్వరి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం వేడుకలు శుక్రవారం వైభవోపేతంగా నిర్వహించారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ లు ప్రత్యేక అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి,కమిటీ సభ్యులు వెంకటస్వామి,గోపి, సంతోష్ లు తీర్థప్రసాదాలు అందజేసి పూర్ణకుంభంతో వారికి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భక్తుల సౌకర్యార్థం కమిటీ సభ్యులు చేపట్టిన ఏర్పాట్లు అభినందనీయం అని అన్నారు.అదేవిధంగా శుక్రవారం రాత్రి జరగబోయే రాజరాజేశ్వరి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో ఎలాంటి అపశృతులు దొర్లకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు,ఆలయ కమిటీ సభ్యులకు,పోలీసులకు పలు సూచనలు చేశారు.ఆలయ ప్రాంగణం ఆవరణలో స్థానిక మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో శివుని దర్శనానికి క్యూ లైన్ లో వెళ్తున్న భక్తులకు అజయ్ లోయ,ఘన్ శ్యాం లు వారి వద్దకే వెళ్లి బాదం పాలు ఉచితంగా పంపిణీ చేశారు.అదేవిధంగా గౌస్ ఎ అజమ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ



నిర్వాహకులు ముక్తార్ ఆధ్వర్యంలో భక్తులకు రాత్రి వరకు అల్పాహారం అందజేశారు.అంతేకాకుండా నక్షత్ర టెక్స్ టైల్స్,నవం షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయగా,త్రిశూల్ యువసేన నేతృత్వంలో కొత్త పల్లి శ్యాం,అజయ్,శ్యాం లు భక్తులకు మంచినీళ్లు,మజ్జిగ అందజేశారు. ముఖ్యంగా స్థానిక పాత బస్టాండు ఏరియా దుర్గా బ్యాంగిల్స్ స్టోర్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో శివాలయానికి వెళ్లి వచ్చే ప్రతి భక్తునికి ఉచితంగా చల్లని చెరుకు రసం స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ లు దేవయ్య,అఫ్జలొద్దీన్ కుమారస్వామి, ఎస్సైలు పర్యవేక్షించారు.

# పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం

## నల్గొండ పట్టణంలో 326 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు - రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి





**నల్గొండ బ్యూరో,మార్చి 8(నినాదం న్యూస్):** నల్గొండ పట్టణంలో 326 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మహాశివరాత్రి సందర్భంగా నల్గొండ సమీపంలోని ఛాయా సోమేశ్వరాలయం, పచ్చల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నల్గొండ పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు వెనక పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు. నల్గొండ పట్టణంలో 326 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,నల్గొండ చుట్టూ 700 కోట్ల రూపాయల వ్యయంతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి వచ్చే నెలలోనే టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు.ముషంపల్లి డబల్ రోడ్డు కు 100 కోట్ల రూపాయలు ఇప్పటికే కేటాయించామని, యువతకు ఉపాధి కల్పనలో భాగంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 6000 మంది విద్యార్థులతో జాబ్ మేళ నిర్వహించామన్నారు.రాబోయే రెండు నెలల్లో మరొక జాబ్ మేళా నిర్వహిస్తామని,స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఎస్ ఎల్ బి సి కాల్వ లైనింగ్ పనులను చేస్తున్నామని, సొరంగ మార్గం పనులు పూర్తి చేయడాని నిధులను మంజూరు చేయించామని, త్వరలోనే ఆ పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి తెలిపారు.నల్గొండ పట్టణంలోని ప్రతిక్ రెడ్డి జూనియర్ కళాశాల వద్ద జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిరుపేదలకు సబ్సిడీ భోజన పథకం అన్నపూర్ణ క్యాంటీన్లను ప్రారంభించారు.హరే కృష్ణ మూమెంట్ ఫౌండేషన్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిరుపేదల కు సబ్సిడీ భోజన పథకాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### టెలివిజన్ నటి డాలీ సోహి కన్నుమూత

టెలివిజన్ నటి డాలీ సోహి కన్నుమూశారు. కొంతకాలంగా గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతోన్న ఆమె శుక్రవారం ఉదయం మృతి చెందారు. తన సోదరి అమన్‌దీప్ కామెర్లకు చికిత్స తీసుకుంటూ మరణించిన కొన్ని గంటలకే డాలీ కూడా మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. 'డాలీ, అమన్‌దీప్ ఇద్దరూ ముంబైలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. అమన్‌దీప్ గురువారం సాయంత్రం కన్నుమూశారు. డాలీ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. హిందీలో పలు సీరియల్స్‌లో నటించిన డాలీ గతేడాదిలో కీమోథెరపీ చేయించుకున్న ఫొటోలను ఇన్‌స్టాలో పంచుకున్నారు. పోరాడే శక్తి మీలో ఉంటే ఎంత కష్టమైన ప్రయాణమైనా.. సులభం అవుతుంది. క్యాన్సర్ వచ్చిందని బాధపడుతూ ఉండిపోవాలా.. లేదంటే ధై?ర్యంగా దాన్ని ఎదుర్కొని ఆదర్శంగా నిలవాలో మన చేతిలోనే ఉంటుంది' అని అందరిలో ధైర్యాన్ని నింపేలా పోస్ట్ చేశారు. హిందీలో 'రనక్', 'మేరీ ఆషికీ తుమ్సే హి' వంటి సీరియల్స్‌తో డాలీ ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు. తాజాగా ఆమె మరణంతో హిందీ పరిశ్రమలో విషాదం నెలకొంది.

# బెల్లయ్య నాయక్‌కు ఎంపీ టికెట్ కేటాయించాలి

- అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో కీలక పాత్ర
- టికెట్ కేటాయిస్తే లంబాడ జాతికి న్యాయం జరిగినట్లే
- సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చూపాలి
- ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొట్యా నాయక్



**కోదాడ టౌన్, మార్చి8( నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ జాతీయ ఆదివాసి ఉపాధ్యక్షులు, లంబాడ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్య నాయక్ కు కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ టికెట్ కేటాయించాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోట్యా నాయక్ మరియు పలువురు గిరిజన సంఘ నాయకులు కోరుతున్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యం, గిరిజన హక్కులకై నిరంతర పోరాటం, కాంగ్రెస్ పార్టీకి విధేయతను కలిగి ఉండడమే అతని సామర్థ్యానికి నిదర్శనం! 1997లో లంబాడ హక్కుల పోరాట సమితి ఏర్పాటుచేసి విద్య, రాజకీయ, సామాజికంగా లంబాడలను బలోపేతం చేస్తూ, మా తండాలో మా రాజ్యం సాధించే దిశగా నిరంతరం కొట్లాడి గత టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో 500 జనాభా గల ప్రతి తండాను గ్రామపంచాయతీలుగా చేయడంలోనూ.., విద్య, ఉద్యోగాలలో 10% రిజర్వేషన్లు గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించడంలో అతని పాత్ర ఎనలేనిదని, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కాశ్మీర్ టు కన్యాకుమారి భారత్ జూడో యాత్ర లో రాహుల్ గాంధీ వెంట నడిచారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ఉన్న సమయంలో బెల్లయ్యనాయక్ గిరిజన హక్కుల సాధనకై చేస్తున్న పోరాటాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు . పార్టీ అధికారంలో లేనప్పటికీ బంజారా సభలు ఏర్పాటుచేసి గిరిజన ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పట్ల అభిమానం కలిగే విధంగా కృషి చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ, మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చూపి బెల్లయ్య నాయక్ కు న్యాయం చేయాలని పలువురు గిరిజన సంఘాలు కోరుతున్నాయి.

## నల్లగొండ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి ఖరారు



**నల్గొండ బ్యూరో మార్చి 8 (నినాదం న్యూస్)** నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డిని ఏఐసిసి అధిష్టానం శుక్రవారం నాడు ప్రకటించింది. నేడు ప్రకటించిన తెలంగాణలోని నాలుగు పార్లమెంట్ స్థానాల్లో నల్గొండ స్థానం రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డికి కేటాయించారు. కుందూరు రఘువీర్ రెడ్డి వయస్సు :- 44 విద్యార్హత :- డిగ్రీ. వృత్తి :- వ్యాపారం.. భార్య పేరు :- లక్ష్మి, ఇద్దరు పిల్లలు 1)ఈశాన్వి 2) గౌతమ్ రెడ్డిలు.. కుందూరు రఘువీర్ రెడ్డి రాజకీయ ప్రస్థానం 2009లో యూత్ కాంగ్రెస్ స్టేట్ మెంబర్ గా, 2014లో పీసీసీ సభ్యుడు గా,2018 లో పీసీసీ సభ్యుడిగా, 2021 పీసీసీ జనరల్ సెక్రెటరీ గా పార్టీ పదవులలో కొనసాగుతున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో రఘువీర్ రెడ్డి సోదరుడు జైవీర్ రెడ్డిని నాగార్జునసాగర్ శాసనసభ్యుడిగా గెలిచేందుకు తీవ్ర కృషి చేశారు. అదేవిధంగా దేవరకొండ, మిర్యాలగూడ నియోజకవర్గాలలో కూడా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో రఘువీర్ రెడ్డి కీలకపాత్ర పోషించారు.

## పిఏసీఎస్ అవిశ్వాస నోటీసును సస్పెండ్ చేసిన హైకోర్టు

- రద్దయినా సొసైటీ డైరెక్టర్‌ల అవిశ్వాస సమావేశం
- సంచలనంగా మారిన సొసైటీ చైర్మన్ అవిశ్వాసం

**కాటారం మార్చి 08 నినాదం న్యూస్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని గారేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వైస్ చైర్మన్ లపై డైరెక్టర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాసం సంధిగ్ధంలో పడింది. ఈనెల 11వ తేదీన అవిశ్వాసం పై చర్చించేందుకు డైరెక్టర్లతో డీసీఓ సమావేశం ఏర్పాటు చేశారు. డీసీఓ ఇచ్చిన అవిశ్వాసం నోటీసుల పై సింగిల్ విండో చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ఇచ్చిన 11వ తేదీన అవిశ్వాసం పై సమావేశం నిర్వహించేందుకు ఇచ్చిన నోటీసులను హైకోర్టు సస్పెండ్ చేసినట్లు సింగిల్ విండో చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి తెలిపారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో 11 వ తేదీన అవి శ్వాసం పై జరగాల్సిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ల సమావేశం రద్దయింది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సొంత మండలం కాటా రంతో పాటు ధన్వాడ సొంత గ్రామం కావడంతో ఇటు కాంగ్రెస్ అటు సింగిల్ విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అవిశ్వాసంపై ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గారేపల్లి సింగిల్ విండో చైర్మన్ పై అవిశ్వాసం ప్రకటించిన ప్రారంభం నుంచి నారాయణరెడ్డి తేలికగా తీసుకోరని ఏదో ఒకటి చేస్తారని రాజకీయ నాయకులు అంతా భావించినట్టే కొంగొత్త తరహాలో డీసీఓ ఇచ్చిన ఉత్తర్వుల పై హైకోర్టు నుంచి సస్పెన్షన్ఆర్డర్ తీసుకురావడం ఈ ప్రాంతంలో సంచలనంగా మారింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై 20వ తేదీన హియరింగ్ ఉన్నది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో 11వ తేదీన జరగాల్సిన సమావేశం రద్దయినట్లు హైకోర్టు ఇచ్చే తదుపరి ఆదేశాల మేరకు తదుపరి కార్యాచరణ ఉంటుందని జిల్లా సహకార శాఖ అధికారి శైలజ తెలిపారు.

## పాతబస్తీ మెట్రో శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్



**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :** ఫలక్‌నుమా వద్ద సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మరియు టీటీయూసీ కార్మిక విభాగ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి లు మెట్రో నిర్మాణ పనులకు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. దాదాపు 5.5 కిలోమీటర్ల మార్గంలో ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నూమా వరకు ఈ మెట్రో నిర్మాణంనుంది. ఇందుకోసం సుమారు రూ.2 వేల కోట్ల ఖర్చు తో పనులు చేపట్టారు. ఎంఐఎం పార్టీ సలహా సూచన ప్రకారం పాత బస్తీని అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పాతబస్తీకి మెట్రో రైలు అనేది సుదీర్ఘమైన స్వప్నంగా మారిందనీ, ఎన్నో కారణాలతో మెట్రో అక్కడ సాధ్యం కాలేదని అన్నారు. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాతబస్తీ మెట్రో ప్రణాళిక ముందుకు కదిలిందన్నారు. ఈ కార్యక్రమం లో గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు(సీఎం ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి, మరియూ షబ్బీర్ అలీ, %మీాజ% బల్మూర్ వెంకట్, మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు ఎంపి అసదుద్దీన్ ఒవైసీ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి ఐఏఎస్, ప్రధాన కార్యదర్శి దానకిషోర్, హైదరాబాద్ మెట్రో రైలు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి, జిహెచ్ఎంసి కమీషనర్ రోనాల్డ్ రోజ్, పట్నం మహేందర్ రెడ్డి, బొంతు రామ్మోహన్, మరియు ఇతర సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# కామెడీ టైమింగే నన్ను ఆకట్టుకుంది


## భర్త జాకీ భగ్నానీపై రకుల్ ప్రీత్ కామెంట్



వివాహమైన తర్వాత తొలిసారి తన భర్త జాకీ భగ్నానీ గురించి మాట్లాడారు నటి రకుల్ ప్రీత్ సింగ్ . అస్సాం వేదికగా జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జాకీ తనకు సెన్స్ ఆఫ్ హ్యూమర్ చాలా ఎక్కువని చెప్పగా, పక్కనే ఉన్న రకుల్ అది నిజమేనన్నారు. ఆయన్ని పొగడ్తలతో ముంచెత్తారు. 'జాకీ మంచి మనసు, హాస్య చతురత కలిగిన వ్యక్తి. అతడిలోని కామెడీ టైమింగే తొలుత నన్ను ఆకర్షించింది. తను ఎప్పుడూ సరదాగా ఉంటాడు. చుట్టూ ఉన్నవాళు సంతోషంగా ఉండేలా చూస్తాడు' అని ఆమె అన్నారు. కన్నడ చిత్రం 'గిల్లీ'తో తెరంగేట్రం చేసిన రకుల్ హిందీ పరిశ్రమలో ఇటీవల దశాబ్దకాలం పూర్తి చేసుకున్నారు. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో కామన్ ఫ్రెండ్స్ వల్ల బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీతో ఆమెకు పరిచయం ఏర్పడింది. గత మూడేళ్ల నుంచి వీరిద్దరూ ప్రేమలో ఉన్నారు. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో ఫిబ్రవరి 21న వీరి పెళ్లి జరిగింది. గోవాలోని ఓ ప్రముఖ రిసార్ట్స్‌లో జరిగిన వివాహ వేడుకల్లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. వివాహం అనంతరం ఇటీవల అస్సాం టూర్‌కు వెళ్లారు. అక్కడి ప్రముఖ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అస్సాం స్టేట్ ఫిల్మ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్యాంగ్ ఆఫ్ గోదావరి పోస్టర్ విడుదల

టాలీవుడ్ నటుడు విశ్వక్‌సేన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే విశ్వక్ నటించిన గామి చిత్రం ప్రేక్షకుల ముందుకురాగా మరో సినిమాను విడుదలకు సిద్ధం చేస్తున్నాడు. విశ్వక్‌సేన్ నటిస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఈ సినిమాకు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. అంజలి, డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. ఇక మహిళా దినోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మూవీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్‌లో అంజలి కత్తి పట్టుకుని ఊరమాస్ లుక్‌లో కనిపిస్తుంది. ఇక ఈ సినిమాను మొదట మార్చి 8న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. అనుకోని కారణాల వల్ల ఈ సినిమా వాయిదా పడుతూ వస్తుంది. ఇక త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.



# వైవిధ్యంగా గామి మూవీ

## కథాకథనం కోసం దర్శకుడి ఆరాటం



విశ్వక్ సేన్ వైవిధ్యం వున్న పాత్రలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నారు. అలాంటి వైవిధ్యమున్న సినిమా 'గామి' అని విశ్వక్, చిత్ర నిర్వాహకులు చెబుతూ వస్తున్నారు. ఈ చిత్రానికి ప్రచారాలు కూడా విరివిగా చేశారు, ప్రచార చిత్రాలు చాలా ఆసక్తికరంగా కూడా వున్నాయి. ఈ సినిమా పూర్తి చేయడానికి సుమారు ఐదేళ్లు పట్టింది. ఈ సినిమాతో విద్యాధర కాగిత దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమా కోసమని ఎక్కడో హిమాలయాల్లో మంచు బాగా కురిసే ప్రాంతాల్లో షూటింగ్ చేయడం, కొన్నిసార్లు ప్రత్యేకమైన ఋతువులకోసం ఎదురుచూడటం వంటివి చేయడంతో సినిమా పూర్తి చేయడానికి చాలా కాలం పట్టిందని చెబుతున్నారు. ఇందులో విశ్వక్ సేన్ అఘోరా పాత్రలో కనపడనున్నారని ప్రచారాల్లో చెప్పారు. చాందిని చౌదరి కథానాయికగా నటించింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని థియేటర్లలోకి వచ్చింది. శంకర్ (విశ్వక్ సేన్) ఒక అఘోర, అతనికి మానవ స్పర్శ, అంటే ఇంకొక మానవుడిని ఎవర్ని ముట్టుకున్నా అతనికి అదొక రకమైన వ్యాధి వచ్చి చనిపోతాడు. శంకర్‌కి ఉన్న ఈ వ్యాధికి మందు హిమాలయాల్లోని త్రివేణి సంగమం దగ్గర ఉండే ఒక మొక్కలో ఆ ఔషధం ఉంటుందని, ఆ ఔషధం తీసుకుంటే శంకర్ వ్యాధి నయమవుతుందని స్వామిజీ చెప్తాడు. ఈ మొక్క కూడా 35 సంవత్సరాలకు ఒకసారి వస్తుందని.. ఆ సమయంలోనే ఆ మొక్కని తీసుకురావాలని చెప్తాడు. జాహ్నవి (చాందిని చౌదరి) ఒక డాక్టర్, రీసర్చ్ కోసం అదే ఔషధం కోసం ప్రయత్నం చేస్తుంది. శంకర్‌ని ఆ హిమాలయాలకి తీసుకువెళతానంటుంది. మరోవైపు దక్షిణ భారతదేశంలో ఒక గ్రామంలో దుర్గ అనే దేవదాసి తన కుమార్తె ఉమతో ఉంటుంది. ఆమెకు దేవదాసి నుండి తప్పించేస్తారు, కుమార్తెని దేవదాసిగా చేయాలని చూస్తారు. ఇంకోవైపు ఒక లేబరేటరీలో మనుషుల మీద వివిధ రకాలైన భయంకరమైన పరీక్షలు చేస్తూ ఉంటారు, అక్కడి నుండి ఒక అబ్బాయి తప్పించుకొని బయటపడతాడు. ఈ మూడు కథలు ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా జరుగుతూ ఉంటాయి. శంకర్‌కు ఆ ఔషధం తీసుకురావడంలో ఎదురైన పరిస్థితులు ఏంటి? చివరికి సాధించాడా? జాహ్నవి ఏమైంది? దేవదాసి కుమార్తె తప్పించుకొని ఎక్కడికి వెళ్లింది? బయటపడిన కుర్రాడు ఏమయ్యాడు? ఇవన్నీ 'గామి' సినిమాలో తెరకెక్కించారు. తెలుగు సినిమాలో ఒక వైవిధ్యమైన కథ చెప్పాలని, సినిమా అంటే వ్యాపార విలువలే కాకుండా ఒక మంచి కథ కూడా చెప్పాలని ఈ చిత్ర దర్శక నిర్మాతలు ప్రయత్నం చేసారు. ఇక తెరమీద ఒక్కో సన్నివేశం చాలా అద్భుతంగా కనిపిస్తూ ఉంటుంది. అందమైన ఆ మంచు ప్రదేశాలు, ఆ కొండలు, ఆ పర్వతాలు, ఔషధం కోసం శంకర్ పడే పాట్లు, సాహసాలు, సంఘటనలు చాలా ఆసక్తికరంగా ఉంటాయి. దర్శకుడు చాలా తెలివిగా కథనాన్ని అల్లుకున్నాడు. శంకర్‌కి ఎందుకు మానవ స్పర్శ తగలకూడదు.. తగిలితే ఏమవుతుంది అనే విషయాన్ని దర్శకుడు చివరివరకు ఆసక్తిగా కొనసాగించాడు. మరోవైపు గ్రామాల్లో జరిగే దేవదాసి సంప్రదాయం ఎంత కఠినంగా ఉంటుందో చూపించాడు. అలాగే మనుషుల మీద ప్రయోగాలు చేసే శాస్త్రవేత్తలు వాళ్ళ మధ్యలో కొంతమంది మనుషులు ఏ విధంగా నరకయాతన పడుతున్నారనేది చాలా బాగా చూపించాడు. ఈ సినిమాలో మాటలు తక్కువగానే ఉన్నప్పటికీ.. అవే చాలా ఆలోచింపజేసేలా ఉంటాయి.ప్రతి సన్నివేశం ఆసక్తికరంగా ఉందంటే అందుకు చాయాగ్రహణం చాలా ముఖ్యం చాలా బాగా చూపించారు. దానికి తోడు నేపథ్య సంగీతం బాగా తోడై సినిమా ఇంకో లెవెల్‌కి వెళ్లడానికి ఉపయోగ పడింది. వీటన్నింటిని జనరంజకంగా మలిచినందుకు దర్శకుడిని అభినందించాలి. ఇక నటీనటుల విషయానికి వస్తే విశ్వక్సేన్ శంకర్‌గా మంచి నటనను ప్రదర్శించాడీ సినిమాలో. శంకర్ పాత్రలో మమేకం అయిపోయాడు. సినిమాలో మనకి నటులు గుర్తుకురారు పాత్రలే గుర్తుంటాయి. హీరోయిన్ చాందిని చౌదరి చాలా చక్కగా నటించింది. తెలుగమ్మాయిలు మంచి పాత్రలు వస్తే ప్రతిభ చూపిస్తారని చాందిని.. జాహ్నవి పాత్రలో నిరూపించింది. అభినయ దుర్గగా, ఉమగా వేసిన అమ్మాయి చాలా బాగా చేశారు. శంకర్ అనే ఒక అఘోర తనెవరో.. ఎక్కడి నుండి వచ్చాడో తెలుసుకోవాలని చేసే ప్రయాణంలో ఎదురైన భావోద్వేగ సంఘటనల ఆధారంగా మలచిన చిత్రం. ఆ లాబరేటరీ పరీక్షలవి ప్రేక్షకులకి అర్థం కాకపోవచ్చు. వాటిని పక్కన పెడితే.. వైవిధ్యం కోరుకునే తెలుగు ప్రేక్షకులకు ఈ సినిమా ఖచ్చితంగా నచ్చుతుంది.

నినాదం సినిమా

# నాగసాధువులా తమన్నా




ఓటీటీ చిత్రం 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ అయిన 'ఓదెల 2'చిత్రం ఇటీవలే కాశీలో గ్రాండ్‌గా ప్రారంభమైంది. అశోక్ తేజ దర్శకత్వంలో సంపత్ నంది క్రియేటర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి మధు హై బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఈ చిత్రంలో శివశక్తి పాత్రలో నటిస్తున్న తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాత్ర కోసం తమన్నా కంప్లీట్‌గా ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. నాగ సాధువులా వేషం ధరించి.. ఒక దండము, మరో చేతిలో ఢమరుకం, నుదుటిపై పసుపు బొట్టు, దానిపై కుంకుమ బిందువుతో శివశక్తిగా అద్భుతం అనేలా తమన్నా దర్శనమిస్తోంది. కాశీ ఘాట్‌లపై నడుస్తూ, ఆమె కళ్ళు మూసుకుని దేవుడిని ప్రార్థిస్తూ కనిపిస్తున్నారు. తమన్నా విషయంలో ఇది అన్ బిలివబుల్ మేకోవర్ అనే చెప్పుకోవాలి. ఈ ఏజ్ హీరోయిన్లలో ఏ హీరోయిన్ కూడా ఇలా కనిపించింది లేదు. ఈ ఫస్ట్‌లుక్ అందరినీ ఆకట్టుకుంటూ.. శివరాత్రికి ఇది పర్ఫెక్ట్ ట్రీట్ అనేలా ఉంది. ఓదెల 2 గ్రామం చుట్టూ కేంద్రీకృతమై, సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్ట శక్తుల నుండి ఎలా రక్షిస్తాడనే అంశాలతో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా ముఖ్య తారాగణం. ÷ఎఊచీ సినిమాలో టాప్ క్లాస్ ఉండబోతున్నాయని, 'ఓదెల 2' కోసం ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేయబోతున్నారని మేకర్స్ తెలుపుతున్నారు. యూనివర్సల్ అప్పీల్ ఉండే ఈ సినిమా నేషనల్ వైడ్‌గా విడుదల కానుందని మేకర్స్ తెలియజేశారు. కాగా.. సౌందర్ రాజన్ ఎస్ డీవోపీగా పని చేస్తుండగా, కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741